18-10Pg1fB.qxd:18-10Pg1fB.qxd 01/01/01 10:05 AM Page 1

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

గుంటూరు fb.com/vaartha

Published from Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Ongole, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem,Srikakulam

18-10-2024 శుక్రవారం సంపుటి: 30 సంచిక: 260 పేజీలు: 12 వెల: 6.50



2024 ఫెమినా మిస్ ఇండియాగా నిఖిత పోర్వాల్ 2లో



## హర్యానా గద్దెపై మళ్లీ నాయబ్‌సింగ్ సైనీ

### ప్రమాణం చేయించిన గవర్నర్ దత్తాత్రేయ

**చండీఘర్, అక్టోబరు 17:** హర్యానాలో నూతన సర్కారు ఏర్పాటయింది. గురువారం రాష్ట్ర కొత్త ముఖ్యమంత్రిగా నాయబ్‌సింగ్ సైనీ ప్రమాణస్వీకారం చేశారు. గవర్నర్ బండారు దత్తాత్రేయ ఆయనచేత ప్రమాణం చేయించారు. దీనికి ముందు ఆయన వాల్మీకి ఆలయంలో పూజలు నిర్వహించారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఆధ్వర్యంలో హర్యానా రాష్ట్రం శరవేగంగా ముందుకు దూసుకెళ్తుందని ఆయన చెప్పారు. పంచకులలో జరిగిన ఈ కార్యక్రమానికి ఎన్డీయే కూటమి నేతలు హాజరయ్యారు. ప్రధాని నరేంద్రమోడీ, కేంద్రమంత్రులు అమిత్‌షా, రాజ్‌నాథ్‌సింగ్, జెపి నడ్డా, నితిన్ గడ్కరీ, బిజెపి పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొన్నారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో >>2



## సుప్రీం కొత్త చీఫ్‌గా జస్టిస్ సంజీవ్ ఖన్నా!

### సిఫార్సు చేసిన సిజెఐ చంద్రచూడ్

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు తదుపరి సిజెగా సీనియర్ న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్‌ఖన్నా నియమితులయ్యే అవకాశం ఉంది. ఈ మేరకు తన తర్వాత భారత ప్రధాన న్యాయమూర్తిగా జస్టిస్ సంజీవ్‌ఖన్నా పేరును ప్రస్తుత సిజెఐ జస్టిస్ డివైచంద్రచూడ్ కేంద్ర ప్రభుత్వానికి ప్రతిపాదించారు. ఈ సిఫార్సులకు కేంద్రం ఆమోదం తెలిపితే సుప్రీంకోర్టు 51వ సిజెగా జస్టిస్ ఖన్నా నియమితులు కానున్నారు. నిబంధనల ప్రకారం ఈ ప్రతిపాదనను ప్రస్తుత సిజెఐ లేఖ రూపంలో కేంద్ర న్యాయశాఖకు పంపుతారు. ఆ లేఖను కేంద్ర న్యాయ శాఖ, ప్రధానమంత్రి పరిశీలనకోసం పంపనుంది. ఆయన ఆమోదం తర్వాత రాష్ట్రపతికి చేరుకుంటుంది. అంతిమంగా రాష్ట్రపతి అనుమతితో తదుపరి ప్రధాన న్యాయమూర్తి బాధ్యతలు చేపడతారు. సంప్రదాయం ప్రకారం సిజెఐ తన తర్వాత ఆ పద >>2

# భారీ పరిశ్రమల హబ్ ఎపి

### పెట్టుబడులతో రావాలని వివిధ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు సిఎం చంద్రబాబు ఆహ్వానం

### దేశంలోనే అత్యుత్తమ వ్యాపార పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తున్నాం

### హర్యానా సిఎం ప్రమాణ స్వీకారానికి హాజరైన ముఖ్యమంత్రి



గురువారం హర్యానా ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకారానికి హాజరైన ప్రముఖులతో సిఎం చంద్రబాబు

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** ఎపి స్వర్గధామం అని,భవిష్యత్తు భారీపరిశ్రమల హబ్‌గా మారుతుందని రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. పెట్టుబడుల ఆకర్షణ ఎక్కువమందికి ఉపాధి కల్పన ప్రధాన లక్ష్యాలుగా నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వం రూపొందిస్తోందని, ఇండస్ట్రీస్‌పెట్టడానికి ముందుకు వచ్చే వారికి తమ ప్రభుత్వం పూర్తి సహకారం ఇస్తోందన్నారు.పెట్టుబడులకు ముందుకు రావాలని అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు పిలుపును ఇచ్చారు. హరియాణా సిఎం నాయబ్‌సింగ్ సైనీ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఔత్సాహిక పారిశ్రామికవేత్తలకు రెడ్ కార్పెట్ ఆహ్వానమంటూ ఆయన స్వాగతించారు. ఎపి ఇప్పుడు కొత్త అత్యుత్తమ విధానాలతో ఆహ్వానం పలుకుతొందన్నారు.

ఆంధ్రప్రదేశ్ పూర్తిగా వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక అనుకూల రాష్ట్రమని చెప్పారు. కొత్త పాలసీ ఫ్రేమ్ వర్కును పరిశ్రమ అనుభవజ్ఞులతో రూపొందించామన్నారు. వ్యవస్థాపక స్ఫూర్తి, వ్యాపారాలను పెంపొందించడమే లక్ష్యం అన్నారు.దేశంలో అత్యుత్తమ వ్యాపార పర్యావరణ వ్యవస్థను నిర్మిస్తున్నామన్నారు. అభివృద్ధికి ఎపి ప్రభుత్వం పూర్తి బాధ్యతను తీసుకుంటుంది.దేశంలో, ఎపిలో .పెట్టుబడులకు ఇంతకంటే మంచి సమయం లేదు. ఈ ఉత్తేజకరమైన వృద్ధి ప్రయాణంలో మాతో సహకరించండి, వ్యాపార పరిధులు, రాష్ట్ర సామర్థ్యం పరస్పరం విస్తరించుకునే అవకాశమిదన్నారు. ఎపిలో నూతన పెట్టుబడులు కోసం ఎదురు చూస్తున్నామన్నారు. పెట్టుబడుల ఆకర్షణ ఎక్కువమందికి ఉపాధి కల్పన ప్రధాన లక్ష్యాలుగా నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వం రూపొందిస్తోంది. ఐదేళ్లలో ఐదు లక్షల మందికి ఉపాధి లక్ష్యాన్ని నిర్దేశించింది. పెట్టుబడులతో వచ్చే సంస్థలకు మూలధన పెట్టుబడిపై బేస్ ప్రోత్సాహకాలను ఇస్తూనే అవి కల్పించే ఉపాధి లెక్కల ప్రకారం టాపప్ మెకానిజంలో ప్రోత్సాహకాలు అందించే విధానానికి శ్రీకారం చుట్టబోతోంది. గత పాలసీలకు భిన్నంగా మూలధన పెట్టుబడిపై రాయితీ. పరిశ్రమలు కల్పించే ఉపాధి ఆధారంగా ప్రోత్సాహకాలు టాపప్ విధానంలో అదనపు ప్రోత్సాహకాలను ప్రభుత్వం తీసుకురాబోతోంది.

తాము పాలసీ ప్రకటించిన వెంటనే కన్సెంట్ ఆఫ్ ఎస్టాబ్లిష్‌మెంట్ వాణిజ్య ఉత్పత్తిలోకి వచ్చే తేదీని ప్రకటించిన మొదటి 200 కంపెనీలకు అదనపు ప్రోత్సాహకాలు ఇవ్వాలన్న నిర్ణయం తీసుకున్నామన్నారు. దేశంలో ఎక్కడా లేని విధంగా ఎస్క్రో ఖాతా ద్వారా పారిశ్రామికవేత్తలకు ప్రోత్సాహకాలు చెల్లించే విధానాన్ని తీసుకురావాలని ఆలోచిస్తున్నామన్నారు.దీనివల్ల పారిశ్రామికవేత్తలకు జాప్యం లేకుండా ప్రోత్సాహకాలు అందుతాయి. రాష్ట్ర పారిశ్రామికాభివృద్ధిలో ఇది కీలకంగా >>2



## ముందుకు వచ్చి ముంచెత్తిన సముద్రం

### 15 అడుగుల మేర ఎగసిపడిన రాకాసి అలలు

### రాయలసీమ, దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు

### తీరప్రాంత ఇళ్లలో చేరిన సముద్రపునీరు

**న్యూస్‌నెట్‌వర్క్ / అమరావతి**

బంగాళాఖాతంలో ఏర్పడ్డ వాయుగుండం మూడు రోజుల పాటు తీవ్రప్రభావం చూపి ఎట్టకేలకు గురువారం తీరందాటింది. చెన్నయ్ - నెల్లూరు మధ్య తడ సమీపంలో సుమారు 22 కిలోమీటర్ల వేగంతో కూడిన ఈదురుగాలులతో తుఫాను తీరం దాటింది. దీని ప్రభావం వల్ల రాయలసీమ, దక్షిణ కోస్తా ప్రాంతాల్లో జనజీవనం స్థంభించింది. అర్ధరాత్రి నుంచి ఎడతెరిపిలేని వాన తీర ప్రాంతాలను ముంచెత్తింది. సముద్రం అల్లకల్లోలంగా మారింది. నెల్లూరు నుంచి తూర్పుగోదావరి జిల్లా వరకు ఉన్న తీరప్రాంతంలో రాకాసి అలలు ఎగసిపడ్డాయి. కొన్ని ప్రాంతాల్లో సుమారు కిలోమీటరు దూరం వరకు సముద్రం ముందుకు వచ్చింది. దీనితో సునామీ వచ్చిందన్న రీతిలో ప్రజలు భయాం >>2

# తీరం దాటిన తుఫాను

### రాయలసీమ, దక్షిణ కోస్తాలో ఇంకా భారీ వర్షాలకు అవకాశం

### జిల్లా కలెక్టర్లు, అధికారులతో పరిస్థితిని సమీక్షించిన సిఎం చంద్రబాబు

**విజయవాడ,అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో భారీ వర్షాలపై జిల్లా కలెక్టర్లు,ఆయా శాఖల అధికారులతో సీఎం చంద్రబాబు గురువారం ఉదయమే సమీక్షా సమావేశం జరిగింది. ప్రస్తుత వర్షం పరిస్దితిని సీఎం చంద్రబాబుకు ఆయా జిల్లాల కలెక్టర్లు. అధికారులు వివరించారు. ఉమ్మడి నెల్లూరు,చిత్తూరు జిల్లాలో పలు ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు పడినట్లు జిల్లా అధికారులు తెలిపారు.సాగునీటి ప్రాజెక్టుల్లో నీటి ప్రవాహాలు, చెరువులు, వాగులు పరిసితిపై అప్రమత్తంగా ఉండాలని చంద్రబాబు సూచించారు. సాగునీటి ప్రాజెక్టుల్లో ప్రవాహాలు, వీటి నిర్వహణ చర్యలను సిఎం చంద్రబాబు జలవనరుల శాఖ అధికారులు వివరించారు.ఈ రోజు కుడా భారీ వర్షాలు ఉంటాయనే హెచ్చరికలతో పూర్తి అప్రమత్తంగా ఉండాలని సిఎం చంద్రబాబు సూచనలు జారీ చేసారు.బంగాళా ఖాతంలో ఎర్పడిన తుఫాను ఈ రోజు నెల్లూరు జిల్లాలోని తడ వద్ద 22 కిలో మీటర్ల వేగంతో తీరం దాటింది. ఇది అల్పపీడనంగా మారి బలహీనపడుతుందని భారత వాతావరణ శాఖ హెచ్చరికలు చేసింది.ఈ అల్పపీడనం ప్రభావంతో దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాలో రెండు రోజులు పాటు భారీ వర్షాలు పడే అవకాశం ఉందని ఐఎండి వెల్లడించింది. కృష్ణ పట్టణం, మచిలీపట్టణం ఓడరేవుల్లో ఒకటో నెంబరు హెచ్చరికలు వాతావరణ శాఖ అధికారులు తెలిపారు.

ఈ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని భారీ వర్షాల ప్రభావం ఉన్న జిల్లాల్లో అధికారులు అప్రమత్తంగా ఉండాలన్నారు. పంటనష్టం, ఆస్తినష్టం నియంత్రణలో కీలకంగా వ్యవహరించాలన్నారు. భారీ వర్షాల వలన ఇబ్బందులు పడే బాధితులకు అన్ని సహాయక చర్యలు అందించాలన్నారు. రేషన్, నూనె, ఉల్లిపాయలు, బంగాళా దుంపలు,పాలపోడి ఇతరత్రా అందించాలన్నారు. విద్యుత్తు సరఫరా విషయంలోను అప్రమత్తంగా ఉండాలన్నారు. ఎక్కడా ఇబ్బంది కలుగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. మరో పక్క వాయిగుండం ఈ రోజు తెల్లవారు జామున నాలుగు గంటలకు తీరం దాటిందని విపత్తుల నిర్వహణ శాఖ ఎండి రోణంకి కూర్మనాథ్ తెలిపారు.చెన్నయికి దగ్గరగా పుదుచ్చేరి -నెల్లూరు మధ్య తీరం దాటిందన్నారు.ఇది క్రమంగా బలహీనపడునున్నదన్నారు. రాబోయే 12గంటల్లో రాయలసీమ,దక్షిణ కోస్తాలో భారీ వర్షాలు పడతాయని వివరించారు.

## ఎపి సిఎస్‌కు రిపోర్టు చేసిన నలుగురు ఐఎఎస్‌లు 2లో



## హమాస్ చీఫ్ యాహ్యాసిన్వర్ హతం!

### ధృవీకరిస్తున్న ఇజ్రాయెల్ ఐడిఎఫ్

**జెరూసలెం, అక్టోబరు 17:** ఇజ్రాయెల్‌లో గత ఏడాది అక్టోబరు ఏడోతేదీ దాడుల రూపకర్త హమాస్ చీఫ్ యాహ్యా సిన్వర్‌ను అంతం చేసామని ఇజ్రాయెల్ ప్రకటించింది. సిన్వర్ తమకు మోస్ట్‌వాంటెడ్ శతృవు అని ప్రకటించిన ఇజ్రాయెల్ గాజాస్ట్రిప్‌పై జరిగిన దాడుల్లోనే యాహ్యాసిన్వర్ అంతమయ్యాడని ప్రకటించింది. ఈ దశలో ఉగ్రవాదుల ధృవీకరణ చేయడం కష్టమని కూడా ఇజ్రాయెల్ ఆర్మీవెల్లడించింది. ముగ్గురు హమాస్ ఉగ్రవాదులు చనిపోయిన భవనంలో >>2

## 7 జాతీయ రహదారుల పనులకు కేంద్రం అనుమతి

### ముద్దనూరు-బి.కొత్తపల్లి, పెందుర్తి-ఎస్.కోట, కొండమోడు- పేరేచర్ల, సంగమేశ్వర - నల్లకాలువ, వెలిగొండ-నంద్యాల, వేంపల్లి-చాగలమర్రి, ముద్దనూరు - హిందూపురం సెక్షన్‌లో విస్తరణ పనులు

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో కీలక జాతీయరహదారుల ఏర్పాటుకు కేంద్రం అనుమతి తెలిపింది. భారతమాల పరియోజన మొదటి దశ కింద రాష్ట్రానికి మంజూరైన 7 జాతీయ రహదారుల నిర్మాణ పనులు మొదలుపెట్టడానికి కేంద్ర రహదారులు రవాణాశాఖ అనుమతినిచ్చింది, ఎన్‌హెచ్ 716 జిలో ముద్దనూరు నుంచి బి.కొత్తపల్లి సెక్షన్ వరకు 56.5 కిలోమీటర్ల మార్గాన్ని రూ.1019.97 కోట్లతో నాలుగు వరుసలుగా విస్తరిస్తారు. ఎన్‌హెచ్ 516 బిలో పెందుర్తి నుంచి ఎస్.కోట మార్గంలో ఉన్న 40.5 కిలోమీటర్ల రోడ్డును రూ.956.21 కోట్లతో 2,4 వరుసలుగా విస్తరిస్తారు. ఈ ఏడు ప్రాజెక్టుల్లో తొలి రెండు ప్రాజెక్టులకు ఇదివరకే టెండర్లు పిలవగా ఇద్దరు ఎల్-1గా నిలిచారు. దాంతో ఆ రెండు సంస్థలు కోట్ చేసిన మొత్తానికే తాజా ధరలను నిర్ణయించి అంచనాలను సవరించారు. కొండమోడు పేరేచెర్ల రహదారివిస్తరణలో భాగంగా దానికి అనుబంధంగా సత్తెనపల్లి, మేడికొండూరుల వద్ద రెండు బైపాస్ రోడ్లు నిర్మించనున్నట్లు టిడిపి పార్లమెంటరీ పార్టీ నేత లావు శ్రీకృష్ణ దేవరాయలు ఒక ప్రకటనలో తెలిపారు.

ఈ ప్రాజెక్టులు గత ఏడాది మంజూరైనప్పటికీ వాటి టెండరింగ్ ప్రక్రియను ఇదివరకు స్తంభింపజేసిన కేంద్ర ప్రభుత్వం ఇప్పుడు ఏకకాలంలో అన్నింటినీ ప్రారంభించడానికి ఆమోదముద్ర వేసింది. ఈ మేరకు రాష్ట్ర రహదారులు భవనాలశాఖ కార్యదర్శికి తాజాగా లేఖ రాసింది. మొత్తం 384 కిలోమీటర్ల పొడవైన ఈ రహదారుల నిర్మాణానికి తొలుత రూ.6646 కోట్లు ఖర్చవుతుందని అంచనా వేసినప్పటికీ ప్రస్తుతం ఆ వ్యయాన్ని రూ. 6280 కోట్లకు తగ్గించింది.

ఈ ప్రాజెక్టుల్లో కొండమోడు - పేరేచర్ల సెక్షన్ విస్తరణ కూడా ఉంది. జాతీయ రహదారి నం.167 ఏజీలో 49.917 కిలోమీటర్ల మార్గాన్ని రూ.881.61కోట్లతో నాలుగు వరుసలుగా >>2



# ప్రభుత్వం ప్రకటిస్తున్న పాలసీలకు బ్యాంకర్ల సహకారం అవసరం : మంత్రి అచ్చెన్నాయుడు



**విజయవాడ, అక్టోబరు 17, ప్రభాత వార్తప్రతి నిధి:** అమరావతి లోని సచివాలయం 5వ బ్లాక్ లో రాష్ట్రస్థాయి బ్యాంకర్ల కమిటీ సమావేశం జరిగింది. మంత్రి అచ్చెన్నాయుడు అధ్యక్షతన ఈ ఎస్ఎల్బీసీ భేటీ కొనసాగింది ఈ సమావేశానికి రాష్ట్ర స్థాయి బ్యాంకర్లు, నాబార్డు అధికారులతో పాటు వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతులు, డ్వాక్రా సంఘాలకు సహా వివిధ వర్గాలకు బ్యాంకర్లు అందించాల్సిన రుణాలపై సమీక్షించారు. ఇక ప్రభుత్వం ప్రకటిస్తున్న పాలసీలకు బ్యాంకర్ల సహకారం అవసరమని మంత్రి చెప్పుకొచ్చారు. ముద్ర పిఎంజిపి వ్యవసాయం పారిశ్రామిక రుణాలపై ప్రధానంగా చర్చించారు. ఇక కౌలు రైతులకు రుణాల మంజూరులో కృషి చేయాలనే కోణంలో సమీక్ష నిర్వహించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల భాగస్వామ్యంతో రాయితీ రుణాల మంజూరుపై చర్చించారు. కౌలు రైతుల రుణాలపై ప్రత్యేకంగా డిస్కషన్ చేశారు. ఇక తూర్పు గోదావరి జిల్లాలో అత్యధికంగా కౌలు రైతులు ఉన్నారని అధికారులు చెప్పుకొచ్చారు. సిబిల్ స్కోరును ప్రత్యేకంగా చర్చించకుండా రుణాలు మంజూరు చేయాలని కోరారు. వచ్చే 15 రోజుల్లో రుణాల మంజూరుపై ఒక నిర్ణయం తీసుకుంటామని ఎస్ఎల్బిసి లీడ్ బ్యాంక్ గా ఉన్న యూనియన్ బ్యాంక్ జీఎం తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ 228 వ రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశానికి ప్రత్యేకత ఉందన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి అన్ని అవకాశాలు ఉన్నాయి. గత ప్రభుత్వం వ్యవస్థలను చిన్నాభిన్నం చేసి అర్థిక వ్యవస్థని నాశనం చేసిందని ఆరోపించారు. గత ఐదేళ్లలో ఆగిపోయిన సంక్షేమం ఆర్థిక వ్యవస్థని గాడిలో పెట్టడమే మా ప్రధాన లక్ష్యంగా పని చేస్తున్నామని ఆయన వెల్లడించారు. సుదీర్ఘమైన తీర ప్రాంతం కష్టపడి పని చేసే యువత ఏపీకి ఉన్న అదృష్టం ప్రధాని అత్యంత అద్భుతమైన స్కీంలు పెట్టి బ్యాంకులకు టార్గెట్లు ఇస్తున్నారు. బ్యాంకులు టార్గెట్లు పూర్తి చేకుండా ఇలా సమావేశాలు పెట్టుకోవడమే సరిపోతుంది. ఒక కో ఆర్డినేషన్ కమిటీ వేసి కనుక్కుంటున్నా ఇంకా ఏదీ ముందుకు వెళ్ళడం లేదని అచ్చెన్నాయుడు అన్నారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ ప్రత్యేక కార్యదర్శి బి. రాజశేఖర్, ఫైనాన్షియల్ సర్వీసెస్ శాఖా కార్యదర్శి నాగరాజు మద్దిరాల, ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి పియూష్ కుమార్ రాష్ట్ర శ్థాయి బ్యాంకర్ల

కన్వీనర్ సివియన్ భాస్కరరావు నబార్డ్ డిప్యూటీ మేనేజింగ్ డైరెక్టర్ , జి ఎస్ రావత్, సిడ్బి సిఎండి మనోజ్ మిక్తల్, ఎస్ఎల్బిసి కోఆర్డినేటర్ రాజబాబు, చేనేత జౌళిశాఖ ముఖ్యకార్యదర్శి సునీత, పరిశ్రమల వాణిజ్య శాఖ కార్యదర్శి యువరాజ్, ఆర్థిక శాఖా కార్యదర్శి జానకి, అదనపు కార్యదర్శి నివాస్ తదితరులు పాల్గొన్నారు.



## వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలి: ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** హెల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. హైందవ ధర్మాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరై చదివి అర్థం చేసుకోవలసిన ఇతిహాసం రామాయణం, మన ఆదికావ్యంగా నిలిచిన రామాయణాన్ని సంస్కృతంలో రచించి భారతావనికి అందించిన మహనీయుడు వాల్మీకి. త్రేతాయుగంలో శ్రీరామచంద్రుడి జీవితాన్ని పరిపాలనను కళ్ళకు కట్టే రామాయణం ప్రజలకు నైతిక వర్తనను వెల్లడిస్తుంది. ధర్మాన్ని అనుసరించి ఎలా జీవించాలో దిశానిర్దేశం చేస్తుంది. ఆంధ్రప్రదేశ్ వాల్మికి ఋషి జయంతిని రాష్ట్ర పండుగగా నిర్వహిస్తోంది. రామాయణ మహా కావ్యాన్ని మానవాళికి అందించిన వాల్మీకి జీవితాన్ని ప్రతి ఒక్కరై తెలుసుకోవాలి. వేట గాడైన రత్నాకరుడు తారక మంత్రోపతదేశం పొంది వాల్మికిగా మారి రామాయణ కావ్యాన్ని రచించిన క్రమాన్ని తెలుసుకొంటే ఆధ్యాత్మిక జ్ఞానం విలువ తెలుస్తుంది. నేడ వాల్మీకి జయంతి సందర్భంగా దైవ చింతన కలిగే ప్రతి ఒక్కరికీ వాల్మీకిని ఆరాధించేవారందికీ శుభాకాంక్షలు తెలిపిన ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్.

## ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్ పాలసీని ప్రకటించిన ప్రభుత్వం

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్ పాలసీని ప్రకటించింది. ఈ విధానాన్ని అనుసరించి, ఆహార శుద్ధి రంగంలో రూ.30 వేల కోట్ల పెట్టుబడులు ఇస్తున్నట్లు ప్రకటించింది. కొత్తగా మూడు లక్షల ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఫుడ్ ప్రాసెసింగ్ సెక్టార్ పాలసీని ప్రకటించింది. స్థానిక ఆహార ఉత్పత్తులకు విలువ జోడింపు ఉత్పత్తి–మార్కెట్ అనుసంధానంపై దృష్టి సారించే విధంగా సమగ్ర విధానాన్ని విడుదల చేసింది పెట్టుబడి లేని ప్రకృతి వ్యవసాయం ఆర్గానిక్ సర్టిఫికేషన్ వ్యర్థాల ప్రాసెసింగ్ ఉత్పత్తులకు విలువ జోడింపు శీతల గడ్డిం గులు, ల్యాబ్‌లకు ప్రోత్సాహకాలు అందించ నున్నట్లు పేర్కొంది. ఈ దిశగా రూ.250 కోట్ల కార్పస్ నిధిని ప్రభుత్వం ఏర్పాటు చేయనుంది.

# తిరుమల సమాచారం

## హిమగిరులుగా ఏడుకొండలు

### - పొంగమంచులో వెంకన్న ఆలయం

**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** శేషాచలంకొండల్లోని సప్తగిరులపై సహజంగానే భిన్న వాతావరణం కనిపిస్తుంది. వేసవి కాలంలోనూ కొంత చల్లదనంతో ఉంటుంది. అలాంటిది గత మూడురోజులుగా కురిసిన తుఫాన్ భారీ వర్షాలకు తోడు మారిన పూర్తి వాతావరణంలో సప్తగిరులు మంచుతో కప్పేస్తున్నాయి. గురువారం తెల్లవారుజామున 2 గంటల నుండి ఉదయం 7గంటల వరకు తిరుమల ఆలయం, పరిసరాలు, జిఎన్‌సి టోల్‌గేట్,దేవుని ఆలయం పూర్తిగా మంచుతో కప్పేసింది. ఆలయంలోపల మహద్వారం ప్రవేశద్వారం, ధ్వజస్తంభం ఆవరణ పూర్తిగా మంచుతెరలు అలముకున్నాయి.దగ్గరగా వస్తేగానీ కనిపించలేని పరిస్థితి. ెుత్తంమీద ఊటీ, కొడైకెనాల్, హార్సిలీ హిల్స్‌లో చలి కాలంలో మంచుతో కప్పేసినట్లు తిరుమలలో ఉందని భక్తులు ఆనందం వ్యక్తం చేశారు.

## గరుడునిపై మలయప్పఅభయం



**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** నిండుపున్నమివేళ గురువారం రాత్రి ఏడుకొండలవేంకటేశ్వరస్వామి ఉత్సవమూర్తి మలయప్పస్వామి భక్తులకు గరుడునిపై కటాక్షించాడు. పౌర్ణమిఘడియలు సందర్భంగా రాత్రి 7గంటలకు వాహనమండపం వద్దగరుడునిపై కొలువుదీరిన స్వామివారికి ఆలయ అర్చకులు కర్పూరహారతులిచ్చారు. అనంతరం భక్తుల గోవిందనామస్మరణల మధ్య గరుడవాహనం ఆలయ మాఢ వీధుల్లో కదిలింది. ఈనెలలో బ్రహ్మోత్సవాల పురస్కరించుకుని 8వ తేదీ రాత్రి విశేష గరుడసేవ జరగ్గా మళ్ళీ గురువారం పున్నమి వేళ ఈ వాహనంపై దేవదేవుడు భక్తులను అభయమిచ్చాడు. ఈ కార్యక్రమంలో టిటిడి అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి, ఆలయ డిప్యూటీ ఇఒ భాస్కర్, సివిఎస్ఒ శ్రీధర్, తిరుపతి ఎస్పీ సుబ్బరాయుడు, విఎస్ఒలు ఎస్టీ విరామ్ కుమార్, సురేంద్ర, ఆలయ అర్చకులు పాల్గొన్నారు.

# భారీ వర్షాలతో కూలిన గుడిసెలు: పారుతున్న కలుజులు

## శ్రీకాళహస్తిలో డివిజన్‌లో రోడ్లన్ని అస్తవ్యస్తం- పరిశీలించిన కలెక్టర్

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 17 ప్రభాతవార్త** శ్రీకాళహస్తి రెవెన్యూ డివిజన్‌లో మూడు రోజుల పాటు కురిసిన వర్షాలతో ప్రజా జీవనం స్థంభించింది.గురువారం తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వరన్ నియోజకవర్గంలోని శ్రీకాళహస్తి మండలం, ఏర్పేడు మండలంలో విస్తృతంగా పర్యటించి జనజీవనంలో ఏర్పడ్డ అవాంతరాలను వ్యక్తిగతంగా పరిశీలించారు.ప్రభుత్వ ఆదేశాల మేరకు సాగునీటి వనరులపై ప్రత్యేక దృష్టి సారించారు.తొండమనాడు చెరువు కలుజు పారుతుండటంతో పరిస్థితిని పరిశీలించారు.ఏడు గ్రామాలకు ఈ చెరువు ద్వారా సాగునీటి సదుపాయం కల్పిస్తున్నారు. ఈ ప్రాంతంలో అక్టోబర్ నెల సాధారణ సగటు వర్షపాతం 229 మి.మీలు కాగా బుధవారం సాయంత్రం వరకు అందిన సమాచారం మేరకు 238 మి.మీల వర్షపాతం నమోదైంది. ఒక్కరోజులోనే 152 మి.మీల వర్షపాతం నమోదైంది. శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని శ్రీకాళహస్తిలో సాధారణ సగటు వర్షపాతం కన్నా 9 మి.మిలు అధికంగా నయోదైంది.అలాగే ఏర్పేడులో సాధారణ సగటు వర్షపాతం 212.4 మీ.మిలు కాగా 252 మి.మీలు, తొట్టంబేడు మండలంలో సాధారణ సగటు వర్షపాతం 223.9 మి.మీలు కాగా 208 మి.మీలు రేణిగుంట సాధారణ సగటు వర్షపాతం 167.3 మి.మీలు కాగా 183 మి.మీలు నమోదైంది. అంటే అక్టోబర్ సాధరణ సగటు వర్షపాతం కన్నా అధికంగా నమోదైంది. శ్రీకాళహస్తి నియోజక వర్గంలో అల్పపీడనంతో కురిసిన వర్షాల్లో ఒక్క రోజు ఏర్పేడు మండలంలో అత్యధికంగా 98 మి.మీలు వర్షపాతం నమోదైంది. మండలంలోని కందాడు పంచాయతీలోని చిన్నప్పగుంట గిరిజన కాలనీలో పర్యటించారు. ఇక్కడ కూలి గుడిసెలు, నేలకొరిగిన మట్టి ఇళ్ళను గమనించిన కలెక్టర్ వెంకటే శ్వరన్ చలించారు. ఈ గిరిజనులకు ఎందుకు ఇంకా పక్కా ఇళ్ళు నిర్మించలేదని ప్రశ్నించారు. ఈ కాలనీలో జి.గంగమ్మ, చంద్రమ్మ, ఎం.చెంచమ్మ, మట్టి మిద్దెలు కూలిపోవటాన్ని గుర్తించారు. అక్కడ గిరిజనుల పరిస్థితిని పరిశీలించిన కలెక్టర్ పేదలతో ఆప్యాయంగా మాట్లాడుతూ ఇంకెంత కాలం మీరు ఇలా కూలిపోయే గుడిసెల్లో నివాసముంటారు?నేను మీకు ఎన్‌టిఆర్ హౌసింగ్ కింద ఇళ్ళు నిర్మించి ఇస్తాము.బాధితులు అందరూ చక్కగా ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. గిరిజన కాలనీ వాసులు మంచినీటి సమస్యను ఎదుర్కొంటున్నామని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. జేజేఎం పథకంలో రక్షిత మంచినీటి పథకాన్ని ఏర్పాటు చేస్తామన్నారు.ఈ మేరకు ఆర్‌డబ్ల్యు ఎస్ అధికారులు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. అంగన్‌వాడి కేంద్రానికి రన్నింగ్ వాటర్ కావాలని కోరారు.గిరిజనుల కాలనీ వాసులకు ఇచ్చిన హామీని 'దీపావళి' శుభసమయంలో ప్రారంభించాలని కలెక్టర్ హౌసింగ్ అధికారులకు సూచించారు.ఇక్కడ అర్హులైన ప్రతి ఒక్కరికి పక్కాగృహాలు,పట్టాలు అందిస్తామని భరోసా ఇచ్చారు. ఆయనతో పాటు తహశీల్దార్ భార్గవి, ఎంపిడిఓ సౌభాగ్యం పాల్గొన్నారు.



గిరిజన కాలనీ వాసులతో మాట్లాడుతున్న కలెక్టర్ వెంకటేశ్వరన్



## వైఎస్సార్సీ నేతలతో మాజీ సిఎం జగన్ సమావేశం

**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నిరంకుశ రాజ్యాంగం దుష్ట చర్యలను సహించమని మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ స్పష్టం చేసారు. కుట్రలు, కుయుక్తులతో తమను, పార్టీని అణచివేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తే తీవ్ర స్థాయిలో మూల్యం చెల్లించాల్సిందేనన్నారు. తాడేపల్లిలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేడు పార్టీ నేతలతో సమావేశం అయ్యారు.ఆయఆపార్టీ జిల్లాల అధ్యక్షులు అనుబంధ సంఘాల నేతలు హాజరయ్యారు. పార్టీ నేతలు,కార్యకర్తలపై ప్రభుత్వం కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతుందన్నారు. ఎవ్వరు ఇందుకు భయపడవద్దని,తగిన రీతిలో బదులిద్దామన్నారు.మీకు అండగా నేను నిలుస్తానన్నారు. త్వరలోనే ప్రజల మధ్యకు వస్తాను. చంద్రబాబు విష్ప్రచారాన్ని, ప్రభుత్వ దురాగతాలను గట్టిగానే తిప్పి కోడదామన్నారు.. ఈ సమావేశంలో పార్టీ పూర్తి స్థాయి కార్యవర్గాల ఏర్పాటు సహా పలు అంశాలపై చర్చించారు.. బూత్ లెవల్‌లో పార్టీ కేడార్‌ను చైతన్యవంతులను చేసేలా చర్యలు తీసు కోంటున్నట్లు తెలిపారు. త్వరలోనే నియోజక వర్గాల వారీచారు.. ఇక పార్టీ భవిష్యత్ కార్యాచరణపై వైసీపీ అధినేత జగన్ మోహన్‌రెడ్డి తగిన ప్రణాళికను రూపొందిస్తున్నట్లు వివరించారు.. ప్రభుత్వ వ్యతిరేక కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకుపోయేలా చర్యలు తీసుకోవాలన్నారు.

# శాంతించిన వరుణుడు - తిరుమలకు తప్పిన తుఫాన్ ముప్పు

**తిరుమల,అక్టోబర్ 17ప్రభాతవార్తప్రతినిధి:** బంగాళాఖాతంలో అల్పపీడనం ప్రభావం మూడు రోజులు తిరుపతిజిల్లాతోబాటు తిరుమలను వణికించింది. బుధవారం సాయంత్రానికి తిరుపతి, తిరుమల, శ్రీకాళహస్తి, పుత్తూరు, చంద్రగిరి ప్రాంతాల్లో వాయుగుండం ప్రభావం తగ్గుముఖం పట్టింది, గురూవారం ఉదయం తడ సమీపంలో వాయుగుండం తీరం దాటినా శాంతించింది. దీంతో ఊహించినపరిస్థితులకంటే భిన్నంగా వరుణుడు కరుణించాడు. గురువారం ఉదయం 6గంటలకు సూర్యుడు కనిపించడంతో తిరుమల,తిరుపతివాసులు కొంత సంతోషం చెందారు. గత మూడురోజులు అల్పపీడనం ప్రభావంతో వరదలతో అతలాకుతలమైన జనజీవనం గురువారం ఉదయం నుండి కొంత మెల్లగా తేరుకుని పరిస్థితులు చక్కదిద్దుకున్నారు. మరీ తిరుమలను వణికించిన వరదలు గురువారం ఉదయానికి పూర్తిగా చినుకులేకుండా పోయింది. దీంతో తిరుమల ఘాట్‌రోడ్లు కూడా శుభ్రంగా మారాయి. వాహనాలు తిరుమలకు సాఫీగా సాగాయి. ఎక్కడా ఎటువంటి అంతరాయం కలగలేదు. శేషాచలం కొండల్లో దట్టమైన అటవీ ప్రాంతం మధ్యలో ఘాట్ రోడ్లు ఉన్నాయి. మూడు రోజులు బలమైన వర్షాలు కురిస్తే ఘాట్‌లో కొండ చరియలు విరిగిపడే ప్రమా దం ఉంది. ఈ నేపథ్యం లో బుధవారం ఉదయం కూడా రెండోఘాట్‌లో పెద్దపెద్ద బండరాళ్లు జారిపడ్డాయి. వీటిని తొలగించినా భక్తుల్లో భయం తొలగలేదు. గురువారం ఉదయానికి వరదలు పూర్తిగా శాంతించడంతో ప్రస్తుత పరిస్థితుల్లో ఘాట్‌లో భక్తుల భద్రతపై టిటిడి అధికారులు మరింత దృష్టి సారించారు. తిరుమలకు చేరుకునే రెండో ఘాట్‌లో చాలావరకు ప్రమాదకర మలుపులు, పూర్తిగా కొండచరియలు జారిపడే అవకాశం ఉంది. గత మూడురోజులు తిరుమలలో 103మిల్లీమీటర్లు వర్షపాతంనమోదైంది. భారీ వరదలు రావడంతో వరదనీటి ఉధృతికి తిరుమలకొండలపై నుంచి వరదనీరు ప్రవాహానికి మట్టికొట్టుకువచ్చి బండరాళ్ళు పడేసూచనలు ఉన్నాయి. తిరుమలకు తుఫాన్‌ముప్పు తప్పింది.

## ప్రజాదర్బార్‌కు వచ్చే సమస్యలను త్వరితగతిన పరిష్కరించండి :మంత్రి నారా లోకేష్


**మంగళగిరి,అక్టోబర్ 17,ప్రభాతవార్త :** ప్రజాదర్బార్‌కు వచ్చే సమస్యల పరిష్కారానికి



సత్వర చర్యలు తీసుకోవాలని విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్ సిబ్బందిని ఆదేశించారు. ఆయా సమస్యలను సంబంధిత శాఖలకు పంపడంతోపాటు పరిష్కారం అయ్యేంతవరకు నిరంతరం పర్యవేక్షించాలని ఆదేశించారు. ఉండవల్లిలోని నివాసంలో మంత్రి లోకేష్ 43వ రోజు ప్రజాదర్బార్‌కు మంగళగిరితోపాటు రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు తరలివచ్చారు.తమ సమస్యలను ఏకరవు పెట్టారు.ప్రతి ఒక్కరి విజ్ఞప్తిని పరిశీలించిన మంత్రి పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కారు డ్రైవర్‌గా పనిచేస్తున్న తన ఏకైక కుమారుడిని తోటి డ్రైవర్లు కలసి హత్య చేశారని,విచారించి నిందితులను శిక్షించాలని ఉండవల్లికి చెందిన ఏపూరి వెంకట రమణ విజ్ఞప్తి చేశారు. డిగ్రీ చదివిన తన దివ్యాంగ కుమారుడికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించి ఆదుకోవాలని గుంటూరు శ్రీనగర్‌కు చెందిన బొంతల శ్రీనివాసరావు కోరారు. పరిశీలించి తగిన చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచా ్చరు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న తనకు పెన్షన్ మంజూరు చేసి ఆదుకోవాలని గుంటూరు జిల్లా మందడంకు చెందిన పిల్లపాగ రోశమ్మ విజ్ఞప్తి చేశారు. పరిశీలించి తగు చర్యలు తీసుకుంటామని మంత్రి హామీ ఇచ్చారు.

# టిడిపి కార్యాలయంపై దాడి కేసు

## విచారణకు హాజరైన సజ్జల రామకృష్ణారెడ్డి



**విజయవాడ, అక్టోబరు17,ప్రభాతవార్తప్రతినిధి:** వైకాపా నేత సజ్జల రామకృష్ణారెడ్డి మంగళగిరి పోలీస్‌స్టేషన్ విచారణకు హాజరయ్యారు. తెదేపా కేంద్ర కార్యాలయంపై దాడి కేసులో విచారించాలని మంగళగిరి పోలీసులు నోటీసులు జారీ చేయడంతో ఆయన ఇవాళ విచారణకు హాజరయ్యారు. సజ్జల వెంట న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి మాజీ మంత్రి మేరుగ నాగార్జున తదితరులు ఉన్నారు. సజ్జలతో పాటు విచారణాదికారి వద్దకు తనను కూడా అనుమతించాలని పొన్నవోలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. వేలు చూపించి మరీ పోలీసులను బెదిరించారు. అయితే విచారణ సమయంలో న్యాయవాదులను పోలీసులు అనుమతించలేదు. దీనికి కోర్టు అనుమతి తప్పనిసరి అని ప్రస్తుతం విచారణకు సజ్జలను మాత్రమే అనుమతిస్తామని స్పష్టం చేశారు. దీంతో సజ్జల ఒక్కరే పోలీస్ స్టేషన్‌లోకి వెళ్లారు. మంగళగిరి డీఎస్పీ మురళీకృష్ణ గ్రామీణ సీఐ శ్రీనివాసరావు విచారించారు. తమపై రెడ్‌బుక్ రాజకీయం చేయడం సాధ్యం కాదన్నారు. కక్ష సాధింపు చర్యలకు పాల్పడటం సరికాదన్నారు.

---

ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)

భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్షియల్ సర్వీసెస్ శాఖ

**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-I వారి కార్యాలయం**

31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020

**డిమాండ్ నోటీసు**

(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2 ప్రకారం)

**ఆర్‌సి/81/2022** **తేది.10.09.2024**

బ్యాంక్ ఆఫ్ బరోడా (పూర్వపు దేనా బ్యాంక్), గుంటూరు బ్రాంచ్, పట్నం బజారు, గుంటూరు జిల్లా

వర్సస్

మెస్సర్స్ నిహారిక కాటన్ సిండికేట్ & ఇతరులు

టు

(సిడి-1) మెస్సర్స్ నిహారిక కాటన్ సిండికేట్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : **శ్రీ ఎనుగంటి శ్రీనివాసరావు,** కేరాఫ్ : వెంకట నాగేశ్వర మిల్, గంగమ్మ ఎస్టేట్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు జిల్లా - 522003.

(సిడి-2) **శ్రీ ఎనుగంటి శ్రీనివాసరావు,** తండ్రి : యానాది, డి.నెం.20-18-342, 3వ లేన్, డి.ఎస్ నగర్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు జిల్లా - 522003.

(సిడి-3) **శ్రీ పొన్నం ఆంజనేయులు,** తండ్రి : నరసయ్య, ఇ.నెం.25-18-58, సంపత్ నగర్, గుంటూరు జిల్లా - 522003.

1. గౌరవనీయులైన ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు **ఓ.ఎ.నెం.333/2019**లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి **రూ.29,68,511/-** (అక్షరాల ఇరవై తొమ్మిది లక్షల అరవై ఎనిమిది వేల ఐదు వందల పదకొండు రూపాయలు మాత్రమే) + పెండెంటలైట్ & భవిష్య వడ్డీ @ **12.90%** చొప్పున నెలవారీ వడ్డీ మరియు ఖర్చుతో కలిపి **తేది:27-03-2019** నుండి నెలవారీ వడ్డీలు మరియు ఖర్చులు మీరు చెల్లించవలెను. (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/కొంతమేర)
2. నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద వున్న నిబంధనల ప్రకారం ఋణాల రికవరీని రికవరీ చేయాలి.
3. తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు
4. తదుపరి విచారణల కోసం దిగువ సంతకం చేసిన వారి ముందు **తేది: 06-11-2024 ఉదయం 10.30 గం||లకు** హాజరు కావాలని మిమ్మల్ని ఇందుమూలంగా ఆదేశించాము.
5. పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.
   ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;
   బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.
6. దిగువ పునరుత్పత్తి చేయబడిన ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 16పై దృష్టి సారించబడినది.

**16(1)** రూల్ 2 ప్రకారం డిఫాల్టర్‌పై నోటీసు అందజేయబడినప్పుడు, డిఫాల్టర్ లేదా ఆసక్తి ఉన్న అతని ప్రతినిధి రికవరీ అనుమతితో ఆశించే అతనికి సంబంధించిన ఏదైనా ఆస్తిని తనఖా పెట్టడానికి, ఛార్జ్ చేయడానికి, లీజుకు ఇవ్వడానికి లేదా డీల్ చేయడానికి సమర్థుడు కాదు. అధికారి, లేదా ఏదైనా సివిల్ కోర్టు డబ్బు చెల్లింపు కోసం డిక్రీని అమలు చేయడంలో అటువంటి ఆస్తికి వ్యతిరేకంగా ఎటువంటి ప్రక్రియలను జారీ చేయదు.

**16(2)** ఈ షెడ్యూల్ ప్రకారం అటాచ్‌మెంట్ చేయబడినప్పుడు, అటాచ్ చేసిన ఆస్తి యొక్క ఏదైనా ప్రైవేట్ బదిలీ లేదా డెలివరీ లేదా అందులో ఏదైనా వడ్డీ మరియు అటువంటి అటాచ్‌మెంట్‌కు విరుద్ధంగా ఏదైనా రుణం, డివిడెండ్ లేదా ఇతర డబ్బులను డిఫాల్టర్‌కు చెల్లించడం చెల్లదు. అటాచ్‌మెంట్ కింద అమలు చేయగల అన్ని క్లెయిమ్‌లకు వ్యతిరేకంగా.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్, విశాఖపట్నం ముద్రికతో 10వ రోజు సెప్టెంబరు 2024న జారీచేయబడినది).

సం/- (అవసరాల అనిల్)
రికవరీ ఆఫీసర్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

---

ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)

భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ

**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-I వారి కార్యాలయం**

31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020

**డిమాండ్ నోటీసు**

(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2 ప్రకారం)

**ఆర్‌సి/455/2023** **తేది.27.09.2024**

బ్యాంక్ ఆఫ్ బరోడా (పూర్వపు దేనా బ్యాంక్), విజయవాడ బ్రాంచ్, కృష్ణా జిల్లా

వర్సస్

మెస్సర్స్ హుస్సేన్ టొబాకోస్ & ఇతరులు

టు

(సిడి-1) మెస్సర్స్ హుస్సేన్ టొబాకోస్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్ : **శ్రీ షేక్ దరియా హుస్సేన్,** తండ్రి : శ్రీ నూర్ అహమద్, డి.నెం.13-45-65/ఎ, వెంగలరెడ్డి నగర్ కాలనీ, మసీద్ దగ్గర, నరసరావుపేట, గుంటూరు జిల్లా - 522601. **వేరొక చిరునామా:** డి.నెం.13-5-18, ఇస్లాం పేట, నరసరావుపేట, గుంటూరు జిల్లా - 522601.

(సిడి-2) **శ్రీ షేక్ దరియా హుస్సేన్,** తండ్రి : శ్రీ నూర్ అహమద్, డి.నెం.13-45-65/ఎ, వెంగలరెడ్డి నగర్ కాలనీ, మసీద్ దగ్గర, నరసరావుపేట, గుంటూరు జిల్లా - 522601. **వేరొక చిరునామా:** డి.నెం.13-5-18, ఇస్లాం పేట, నరసరావుపేట, గుంటూరు జిల్లా - 522601.

1. గౌరవనీయులైన ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు **ఓ.ఎ.నెం.978/2016**లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి **రూ.49,23,601/-** (అక్షరాల నలభై తొమ్మిది లక్షల ఇరవై మూడు వేల ఆరు వందల ఒక్క రూపాయలు మాత్రమే) మైనస్ **రూ.11,95,000/-** (తేది.05.12.2017న దరఖాస్తుదారు బ్యాంక్ ద్వారా గ్రహించబడినది) + పెండెంటలైట్ & భవిష్య వడ్డీ @ **12.25%** చొప్పున నెలవారీ వడ్డీ మరియు ఖర్చుతో కలిపి **తేది:04-11-2016** నుండి నెలవారీ వడ్డీలు మరియు ఖర్చులు మీరు చెల్లించవలెను. (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/కొంతమేర)
2. నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద వున్న నిబంధనల ప్రకారం ఋణాల రికవరీని రికవరీ చేయాలి.
3. తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు
4. తదుపరి విచారణల కోసం దిగువ సంతకం చేసిన వారి ముందు **తేది: 30-10-2024 ఉదయం 10.30 గం||లకు** హాజరు కావాలని మిమ్మల్ని ఇందుమూలంగా ఆదేశించాము.
5. పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.
   ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;
   బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.
6. దిగువ పునరుత్పత్తి చేయబడిన ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 16పై దృష్టి సారించబడినది.

**16(1)** రూల్ 2 ప్రకారం డిఫాల్టర్‌పై నోటీసు అందజేయబడినప్పుడు, డిఫాల్టర్ లేదా ఆసక్తి ఉన్న అతని ప్రతినిధి రికవరీ అనుమతితో ఆశించే అతనికి సంబంధించిన ఏదైనా ఆస్తిని తనఖా పెట్టడానికి, ఛార్జ్ చేయడానికి, లీజుకు ఇవ్వడానికి లేదా డీల్ చేయడానికి సమర్థుడు కాదు. అధికారి, లేదా ఏదైనా సివిల్ కోర్టు డబ్బు చెల్లింపు కోసం డిక్రీని అమలు చేయడంలో అటువంటి ఆస్తికి వ్యతిరేకంగా ఎటువంటి ప్రక్రియలను జారీ చేయదు.

**16(2)** ఈ షెడ్యూల్ ప్రకారం అటాచ్‌మెంట్ చేయబడినప్పుడు, అటాచ్ చేసిన ఆస్తి యొక్క ఏదైనా ప్రైవేట్ బదిలీ లేదా డెలివరీ లేదా అందులో ఏదైనా వడ్డీ మరియు అటువంటి అటాచ్‌మెంట్‌కు విరుద్ధంగా ఏదైనా రుణం, డివిడెండ్ లేదా ఇతర డబ్బులను డిఫాల్టర్‌కు చెల్లించడం చెల్లదు. అటాచ్‌మెంట్ కింద అమలు చేయగల అన్ని క్లెయిమ్‌లకు వ్యతిరేకంగా.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్, విశాఖపట్నం ముద్రికతో 27వ రోజు సెప్టెంబరు 2024న జారీచేయబడినది).

సం/- (అవసరాల అనిల్)
రికవరీ ఆఫీసర్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

---

ఫారం నెం-14 (రెగ్యులేషన్-33(2) చూడుము)

భారత ప్రభుత్వం - ఆర్థిక మంత్రిత్వ శాఖ - ఫైనాన్సియల్ సర్వీసెస్ శాఖ

**డెట్స్ రికవరీ ట్రిబ్యునల్ రికవరీ ఆఫీసర్-I వారి కార్యాలయం**

31-31-21, నారాయణ భవనము, సాయిబాబా వీధి, దాబాగార్డెన్స్, విశాఖపట్నం-530 020

**డిమాండ్ నోటీసు**

(అప్పులు & దివాలా చట్టం 1993 యొక్క రికవరీ సెక్షన్ 25 నుండి 28 వరకు నోటీసు మరియు ఆదాయపు పన్ను చట్టం 1961లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 2 ప్రకారం)

**ఆర్‌సి/11/2021** **తేది.10.09.2024**

బ్యాంక్ ఆఫ్ బరోడా (పూర్వపు దేనా బ్యాంక్), గుంటూరు బ్రాంచ్, పట్నం బజారు, గుంటూరు జిల్లా

వర్సస్

మెస్సర్స్ వీర రాఘవ కాటన్ కార్పొరేషన్ & ఇతరులు

టు

(సిడి-1) మెస్సర్స్ వీర రాఘవ కాటన్ కార్పొరేషన్, ప్రాతినిధ్యం వహిస్తున్న ప్రొప్రయిటర్: **శ్రీ నెలకుర్తి ముసలయ్య,** డి.నెం.20-148-225, 10వ లైన్, డి.ఎస్. నగర్, గుంటూరు జిల్లా - 522003.

(సిడి-2) **శ్రీ నెలకుర్తి ముసలయ్య,** డి.నెం.20-148-225, 10వ లైన్, డి.ఎస్. నగర్, గుంటూరు జిల్లా - 522003.

(సిడి-3) **శ్రీ పాలడుగు నాగేశ్వరరావు,** తండ్రి : పిచ్చయ్య, ఫ్లాట్ నెం.203, లిల్లీ నార్త్ బ్లాక్, బృందావన్ ఎన్‌క్లేవ్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు జిల్లా - 522003.

(సిడి-4) **శ్రీమతి పాలడుగు నాగరత్నం,** భర్త: శ్రీ పి. నాగేశ్వరరావు, ఫ్లాట్ నెం.203, లిల్లీ నార్త్ బ్లాక్, బృందావన్ ఎన్‌క్లేవ్, ఏటుకూరు రోడ్డు, గుంటూరు జిల్లా - 522003.

1. గౌరవనీయులైన ప్రిసైడింగ్ అధికారి, డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం వారు **ఓ.ఎ.నెం.676/2019**లో ఆమోదించిన ఉత్తర్వుల ప్రకారం జారీ చేసిన రికవరీ సర్టిఫికెట్ ప్రకారం బకాయి **రూ.95,87,840/-** (అక్షరాల తొంభై ఐదు లక్షల ఎనభై ఏడు వేల ఎనిమిది వందల నలభై రూపాయలు మాత్రమే) + పెండెంటలైట్ & భవిష్య వడ్డీ @ **10.70%** చొప్పున నెలవారీ వడ్డీ మరియు ఖర్చుతో కలిపి **తేది:30-07-2019** నుండి నెలవారీ వడ్డీలు మరియు ఖర్చులు మీరు చెల్లించవలెను. (ఉమ్మడిగా మరియు విడిగా/పూర్తిగా/కొంతమేర)
2. నోటీసు అందిన 15 రోజులలోపు పై మొత్తాన్ని చెల్లించవలసిందిగా మీరు ఇందుమూలంగా నిర్దేశించబడ్డారు, లేని పక్షంలో బ్యాంకులు మరియు ఆర్థిక సంస్థల చట్టం 1993 మరియు దాని క్రింద వున్న నిబంధనల ప్రకారం ఋణాల రికవరీని రికవరీ చేయాలి.
3. తదుపరి విచారణ తేదీలో లేదా ముందు మీ ఆస్తుల వివరాలను అఫిడవిట్‌పై ప్రకటించవలసిందిగా మీరు ఇందుమూలంగా ఆదేశించబడ్డారు
4. తదుపరి విచారణల కోసం దిగువ సంతకం చేసిన వారి ముందు **తేది: 06-11-2024 ఉదయం 10.30 గం||లకు** హాజరు కావాలని మిమ్మల్ని ఇందుమూలంగా ఆదేశించాము.
5. పైన పేర్కొన్న మొత్తానికి అదనంగా మీరు చెల్లించవలసి వుంటుంది.
   ఎ) అమలు ప్రక్రియ యొక్క ఈ నోటీసు తర్వాత వెంటనే ప్రారంభమయ్యే కాలానికి చెల్లించాల్సిన వడ్డీ;
   బి) ఈ నోటీసు యొక్క సేవకు సంబంధించి అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులు మరియు సర్టిఫికెట్ మొత్తాన్ని రికవరీ చేయడానికి తీసుకోవలసిన ఇతర ప్రక్రియ.
6. దిగువ పునరుత్పత్తి చేయబడిన ఆదాయపు పన్ను చట్టం, 1961 లోని రెండవ షెడ్యూల్‌లోని రూల్ 16పై దృష్టి సారించబడినది.

**16(1)** రూల్ 2 ప్రకారం డిఫాల్టర్‌పై నోటీసు అందజేయబడినప్పుడు, డిఫాల్టర్ లేదా ఆసక్తి ఉన్న అతని ప్రతినిధి రికవరీ అనుమతితో ఆశించే అతనికి సంబంధించిన ఏదైనా ఆస్తిని తనఖా పెట్టడానికి, ఛార్జ్ చేయడానికి, లీజుకు ఇవ్వడానికి లేదా డీల్ చేయడానికి సమర్థుడు కాదు. అధికారి, లేదా ఏదైనా సివిల్ కోర్టు డబ్బు చెల్లింపు కోసం డిక్రీని అమలు చేయడంలో అటువంటి ఆస్తికి వ్యతిరేకంగా ఎటువంటి ప్రక్రియలను జారీ చేయదు.

**16(2)** ఈ షెడ్యూల్ ప్రకారం అటాచ్‌మెంట్ చేయబడినప్పుడు, అటాచ్ చేసిన ఆస్తి యొక్క ఏదైనా ప్రైవేట్ బదిలీ లేదా డెలివరీ లేదా అందులో ఏదైనా వడ్డీ మరియు అటువంటి అటాచ్‌మెంట్‌కు విరుద్ధంగా ఏదైనా రుణం, డివిడెండ్ లేదా ఇతర డబ్బులను డిఫాల్టర్‌కు చెల్లించడం చెల్లదు. అటాచ్‌మెంట్ కింద అమలు చేయగల అన్ని క్లెయిమ్‌లకు వ్యతిరేకంగా.

(నా స్వహస్తంతో మరియు ట్రిబ్యునల్, విశాఖపట్నం ముద్రికతో 10వ రోజు సెప్టెంబరు 2024న జారీచేయబడినది).

సం/- (అవసరాల అనిల్)
రికవరీ ఆఫీసర్
డెట్స్ రికవరీ ట్రిబ్యునల్, విశాఖపట్నం

దుఃఖం అనేది శిక్షకాదు. సంతోషం అనేది వరమూ కాదు. రెండూ ఫలితాలే. అవి మన చర్యలననుసరించి మాత్రమే.

-ఆర్.జి.ఇంగర్సాల్

# ప్రజలకు దూరమవుతున్న ప్రభుత్వ విద్య!

రానురాను ప్రైవేట్‌రంగంలో విద్యావ్యాపారం అంతకంతకు విస్తరిస్తుంటే ప్రభుత్వ పర్యవేక్షణలో విద్యాప్రమాణాలు అంతకంతకు దిగజారిపోతున్నాయి. విద్యనేకాదు విద్యార్థులతోసహాఏకంగా విద్యాసంస్థలను అమ్ముకొని వ్యాపారంచేసే దురదృష్టపు రోజులు దాపురించాయి. విద్యాశాఖ అసమర్థతకు నిదర్శనంగా విద్యావ్యాపారం తెలుగురాష్ట్రాల్లోనే కాదు ఆమాటకొస్తే దేశవ్యాప్తంగా రోజురోజుకు విస్తరిస్తున్నది. ప్రైవేట్ రంగంలో విద్యావ్యాపారం వెర్రితలలు వేస్తున్నది. లాభసాటిగా ఉన్న ఈవ్యాపారంలో గతంలో ఇతర వ్యాపారాలు చేసేవారు కాంట్రాక్టర్లు వీరందరిని మించి రాజకీయ నాయకులు నేరుగా భాగస్వాములు అవుతున్నారు. విద్యాశాఖలో పటిష్టమైన చట్టాలున్నా అమలు చేయగలిగే సామర్థ్యంగల అధికారులున్నా పరిస్థితిరానురాను అగమ్యగోచరంగా మారుతున్నది. గతంలో ప్రభుత్వ పాఠశాలలే తప్ప ప్రైవేట్ బడులులేవు. ఎక్కడో పట్టణాల్లో, నగరాల్లో నడిచేవి. వాటిల్లో కూడా వ్యాపార ధోరణులు కన్పించేవి కావు. లాభనష్టాలతో సంబంధం లేకుండా కేవలం సేవా దృక్పథంతో విద్యను అందించే సామాజిక బాధ్యతగా భావించి నిర్వాహకులు ఆ బడులు నడిపేవారు. కానీ ఇప్పుడు పరిస్థితులు మారిపోయాయి.పాఠశాల విద్యతోనే చదువులకు స్వస్తి చెప్పున్న విద్యార్థులు లక్షల సంఖ్యలో ఉండొచ్చు. మొన్న కరోనా సమయంలో బడులు నెలల తరబడి మూతపడడంతో బడిబాట వదిలిపెట్టారు. ఇప్పుడు తిరిగి తీసుకువచ్చి పాఠశాలల్లో చేర్పించినా కొనసాగలేకపోతున్నారు. ప్రభుత్వ పాఠశాలలు అంటేనే నాణ్యత అయినచదువు లభ్యంకాదనే నమ్మకం రోజురోజుకు పెరిగిపోతుండడంతో ప్రభుత్వ విద్యకు దూరమైపోతున్నారు. ఈ పరిస్థితులను అధిగమించేందుకు తెలంగాణప్రభుత్వం కొత్తగా యంగ్‌ఇండియా సమీకృత గురుకుల పాఠశాలల భవనాలకు మొన్నఆదివారం శంకుస్థాపన చేశారు. రాష్ట్రంలో ప్రతిపాఠశాలలో 2,500మంది విద్యార్థులకు నాణ్యమైన విద్యాబోధన చేసేవిధంగా తొలిదశలో ఇరవైఎనిమిది నియోజకవర్గాల్లోయంగ్ ఇండియా సమీకృత గురుకుల పాఠశాలలను ఒకేసారి శంకుస్థాపన చేయాలని నిర్ణయించినా కొన్ని అనివార్య కారణాల వల్ల ఇరవై భవనాలకు శంకుస్థాపన చేశారు. పేద, బలహీన వర్గాలకు చెందిన విద్యార్థినీవిద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించేందుకు ఈ పాఠశాలల ద్వారా కృషిచేస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి ఈ సందర్భంగా షాద్‌నగర్ నియోజకవర్గంలోని కొందుర్గు మండలంలో జరిగిన బహిరంగసభలో ప్రకటించారు. దశలవారీగా అన్ని నియోజకవర్గా లకు విస్తరించే ప్రతిపాదనలున్నాయి. ఈ పాఠశాలల్లో నైనా నాణ్యమైన విద్య అందుబాటులోకి వస్తుందా?అనే ప్రశ్నలు ఉదయిస్తున్నాయి. మౌలికవసతులు, అవసరం మేరకు సిబ్బంది చేకూర్చగలుగుతారా? అంతర్జాతీయ స్థాయిలో విద్యా ప్రమాణాలు అందించేవిధంగా బోధకులకు శిక్షణ ఇప్పించగలుగుతారా? లాంటి ప్రశ్నలు ఎన్నో కిందిస్థాయిలోతర్జనభర్జనలు అవుతున్నాయి. వాస్తవంగా చూస్తే పాలకుల అశ్రద్ధ, అరకొర నిధులు, అవినీతి వీటన్నింటిని రాజకీయ జోక్యంతోనే విద్యాప్రమాణాలు నానాటికీ దిగజారిపోతున్నాయి. బీదాబిక్కి జనంకూడా నాణ్యమైన విద్య ప్రైవేట్ పాఠశాలల్లోనే దొరుకుతుందనే నమ్మకంతో ఆ వైపేమొగ్గు చూపుతున్నారు. ఏమాత్రం ఆర్థికవసతి లేనివారు, మరో దారిలేక విధిలేని పరిస్థితుల్లో ప్రభుత్వ పాఠశాలల బాట పడుతున్నారు.గ్రామాలకు కూడా ఈ ప్రైవేట్ విద్యావ్యాపారం విస్తరిస్తున్నది. ఇలాగే కొనసాగితే ప్రభుత్వపాఠశాలల పరిస్థితి ఏమిటనేది ప్రశ్నార్థకంగా కన్పిస్తున్నది. ఇటీవల కాలంలో యేడాది యేడాదికి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థుల సంఖ్య క్రమేపీ తగ్గిపోతుంటే ప్రైవేట్ రంగంలో పెరిగిపోతున్నది. మొన్న శాసనసభ సమావేశాల్లో తెలంగాణ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన విద్యకు సంబంధించి విస్తుపోయేవిషయాలు వెలుగుచూశాయి. 2021-22లో విద్యాసంవత్సరంలో ప్రభుత్వ బడుల్లో విద్యార్థులు ముప్పైలక్షల డెబ్బైఎనిమిది వేల నూటఎనభైతొమ్మిది మందిఉండగా, ప్రైవేట్‌బడుల్లో ఇరవై ఎనిమిది లక్షల అరవైయేడువేల ఐదువందల తొంభైయేడు మంది ఉన్నారు. అయితే 2022-23నాటికిప్రభుత్వ స్కూళ్లలో విద్యార్థుల సంఖ్యతగ్గి, ప్రైవేట్ స్కూళ్లలోపెరిగిపోయింది. సర్కారు బడుల్లోకంటే ప్రైవేట్ స్కూళ్లలో దాదాపు రెండు లక్షల మందికిపైగా విద్యార్థులు అదనంగా అడ్మిషన్ తీసుకున్నారు. 2023-24నాటికి ప్రభుత్వ స్కూళ్లవారీసంఖ్య మరింత దిగజారింది.సర్కారు బడుల్లో ఇరవైఆరులక్షల ముప్పైఆరువేల ఆరువందల ముప్పైకి పరిమితం కాగా, ప్రైవేట్ బడుల్లో ముప్పైనాలుగు లక్షలకు పైగా ప్రవేశాలు చేరుకున్నాయి. అంటే ప్రస్తుతం దాదాపు ప్రభుత్వస్కూళ్ల కంటే ప్రైవేట్ స్కూళ్లలో ఏడులక్షల మందికిపైగా ప్రవేశాలు పొందారు.ఇదేపరిస్థితి కొనసాగితే ప్రభుత్వ పాఠశాలల పరిస్థితి ఎటువైపు దారితీస్తుందో? కారకులెవరు,కారణాలు ఏమిటి అనేది అటు పాలకులకు కానీ, ఇటు ప్రభుత్వానికి కానీ తెలియందేమీకాదు. ప్రభుత్వ పథకాలు, ఆశయాలు కాగితాల వరకుబాగానే ఉంటున్నాయి.ఆచరణకువచ్చేసరికి అసలు సమస్యలు బయటకువస్తున్నాయి. తెలుగు రాష్ట్రాల్లో యేటా విద్యా రంగంపై వేలాది కోట్లు వెచ్చిస్తున్నారు. ఎన్నో పథకాలు ప్రవేశపెట్టారు. కానీ ఆశించిన ఫలితాలు కన్పించడంలేదు.ఇప్పటికైనా పాలకులు కళ్లుతెరవాలి.బాలబాలికలనుభావి భారత పౌరులుగా తీర్చిదిద్దాల్సిన ప్రభుత్వరంగంలోని విద్యావ్యవస్థను ఇంతటి దారుణ పరిస్థితుల్లోకి నెట్టడం సమంజసంకాదు. విద్యను వ్యాపారంగా మార్చేవారిపై ఉక్కుపాదంమోపాలి. అలాగే కొత్తకొత్త పేర్లతో పాఠశాలలను ఏర్పాటు చేయడం కాదు విద్యా ప్రమాణాలు పెంచేందుకు త్రికరణశుద్ధిగా ప్రయత్నించాలి.

ప్రవర్తన అనేది తెల్లకాగితం లాంటిది. ఒక్కసారి దాని మీద మరక పడితే, మళ్లీ తెలుపు కావడం కష్టం.



బెంజిమెన్ ఫ్రాంక్లిన్

నిజమైన బలం అనేది శారీరక శక్తి కాదు. ఆత్మజ్ఞానంలోనూ, మరణభయం నుంచి విముక్తి పొందడంలోనూ ఉంది.



మహాత్మాగాంధీ

## ప్రజావాక్కు



### యుద్ధాలను పట్టించుకోని యుఎన్‌ఓ

భయంకరమైన మొదటి ప్రపంచ యుద్ధం ముగిసాక 1920లో యుద్ధ నివారణ నిమిత్తం నానాజాతి సమితి ఏర్పడింది.1939లో రెండవ ప్రపంచయుద్ధం మొదలైంది. దీన్ని కట్టడి చేయడంలో విఫలమైన కారణంగా కట్టుదిట్టమైన ఏర్పాట్లతో 1945లోపెద్ద దేశాల కలయికతో ఐక్యరాజ్యసమితి నిర్మితమయింది. కానీ యుద్ధోన్మాదులు యుద్ధాలను చేస్తూనేఉన్నారు.అపార ప్రాణ నష్టం, ఆస్తిపాస్తులుధ్వంసం జరుగుతూనేఉంది. కానీ ఐక్యరాజ్యసమితిలోనిసెక్యూరిటీ కౌన్సిల్ యుద్ధాలను నియంత్రించలేక తన చేతకానితనాన్ని నిరూపించుకుంటున్నది. మన దేశం మీద చైనా, పాకిస్థాన్‌లు అడపా దడపా యుద్ధాలను చేస్తూనే ఉన్నాయి. ఏ యుద్ధాలు జరిగినా యుఎన్‌ఓలో చలనం మాత్రం కనబడుట లేదు.

-ఎన్.రామలక్ష్మి, సికింద్రాబాద్

### ఓట్ల రాజకీయాలకు స్వస్తి చెప్పాలి

సనాతన ధర్మం గురించి డిప్యూటీ సిఎంగారు న్యాయసమ్మతంగా పోరాడుతుంటే ఆయన ఏమిచేసినా ఏవో అర్థంపర్థం లేని వీడియోలు పెట్టి, చెత్త ఇంస్టాగ్రామ్‌లు జోడించి కొంత మంది ప్రజ్ఞాపాటవాలు తమకే అన్న భావనతో ఆయనను అదే పనిగా దూషించడం చేస్తున్నఈ పెద్ద మనుషులకు,సెక్యూలరిజంఅంటే వారేస్వయంగా శాసనాలు రాసినట్టు ఫోజుకొట్టు ఈ మహానుభావులు మరీ హిందూదేవతల విగ్రహాల ధ్వంసాలు, వాటికి చేసే అవమానాల గురించి నోరు విప్పరే.తేలుకుట్టిన దొంగల్లగానోరు కుట్టేసుకున్నారేందుకు? కేవలంవిషయాలను రాజకీయంగా మలచి మతాలను మనుషులనువిడదీసి పైశాచిక ఆనందం పొందడం న్యాయమా?.

-గార్లపాటి సీతారామయ్య, హైదరాబాద్

### రెగ్యులర్ వి.సిల నియామకం చేపట్టాలి

రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాలలో రెగ్యులర్ ఉపకులపతి పోస్టులను భర్తీ చేయకుండా ప్రభుత్వం జాప్యం చేస్తోంది. వివిధఐ.ఏ.ఎస్ అధికారులను ఇన్చార్జి వి.సిలుగా నియమించారు.వారు సక్రమంగా యూనివర్సిటీ వైపు రాకపోవడం సమస్యలు తెలుసుకోకపోవడం వల్ల యూనివర్సిటీలలో పాలన గాడి తప్పింది. రేపు, మాపు అంటూ కాలయాపన చేస్తున్నారు.తక్షణమే అన్ని యూనివర్సిటీలకు రెగ్యులర్ విసిలను నియమించాలి.

-కామిడి సతీష్‌రెడ్డి, భూపాలపల్లిజిల్లా

### రాజీనామా చేయండి

రాష్ట్రానికి బదలీ అయిన ఐ.ఎ.ఎస్ అధికారులు, రాష్ట్రంలో పనిచేయడానికి విముఖతతో డిఓపిటి ఆదేశాలపై క్యాట్‌ని ఆశ్రయించారు. అక్కడా చుక్కెదురవడంతో తెలంగాణా హైకోర్టును ఆశ్రయించారు. న్యాయస్థానం కూడా వీరి పిటిషన్‌ను తిరస్కరించినందున వీరు వెంటనే తమఉద్యోగాలకు రాజీనామా చేస్తే గౌరవప్రదంగా ఉంటుంది.ఇష్టంలేని చోట పనిచేసినా, ప్రజలకు ఏమాత్రం సేవ చేయరు! నిజానికి ఇటీవలి కాలంలో ఈ ఐ.ఎ.ఎస్.లు ఏమాత్రం సేవా భావంతో పనిచేయడం లేదు. అధికారంలోఉన్నవారితో లాలూచీ అయిప్రజలను పిండుకు తింటున్నారు. వీరికి భారీవేతనాలు, సకల సదుపాయాలు కల్పించినా పనికిపోతురాజు,తిండికి తిమ్మరాజుల్లాతయారయ్యారు. అసలు కాలం చెల్లిన ఈఐఎఎస్ వ్యవస్థను రద్దు చేయాలి. జమిలి ఎన్నికల కంటే ఇది ముఖ్యమైన అంశం.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### అంతరిక్ష ప్రయోగాల్లో అద్భుతం

అంతరిక్ష ప్రయోగాల్లో అమెరికా అంతరిక్ష రంగ సంస్థ స్పేస్ ఎక్స్ అద్భుతం సాధించింది. ఇందుకు దక్షిణ టెక్సాస్‌లోని స్టార్ బేస్ ప్రయోగ వేదిక సాక్ష్యంగా నిలిచింది. రాకెట్‌ను నింగిలోకి పంపాక బూస్టర్‌ను మళ్లీ వినియోగించేందుకు సాయపడే కొత్త రకం సాంకేతికతను స్పేస్ ఎక్స్ విజయవంతంగా పరీక్షించింది. రాకెట్‌లోని 71 మీటర్ల ఎత్తైన బూస్టర్ స్పేస్ క్రాఫ్ట్‌ను నింగిలోకి పంపిన ఏడు నిమిషాల తర్వాత మళ్లీ లాంఛ్‌ప్యాడ్‌కు వచ్చి చేరింది. భారీ ఫస్ట్ స్టేజీ బూస్టర్ తిరిగి లాంఛ్ ప్యాడ్‌కు తిరిగి రావడం ఇదే తొలిసారి.

-చల్లా చంద్రశేఖర్‌రెడ్డి, కలువాయి, నెల్లూరుజిల్లా

### సుప్రీం మొట్టికాయలు

దేశ రాజధాని ఢిల్లీలో ప్రతీ శీతాకాలం గాలి నాణ్యత దారుణంగా పడిపోతూ ఉంటుంది. దీనికి ప్రధాన కారణం ఢిల్లీకి పొరుగు రాష్ట్రాలైన పంజాబ్, హర్యానాల్లో పంట వ్యర్థాలను దహనం చేయడమే. ఆయా ప్రభుత్వాలు తూతూ మంత్రంగా జరిమానాలతో సరిపెడుతూ పంట వ్యర్థాల నిర్వహణ సరిగ్గా పట్టించుకోవడం లేదు. దీనిపై తాజాగా సుప్రీంకోర్టు ఆయా ప్రభుత్వాలకు మొట్టికాయలు వేసింది. కాలుష్య రక్కసిపై పోరులో విజయం సాధించాలంటే పౌరసమాజం బాధ్యతతో వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

-ఎం. ముత్యం రెడ్డి, అందె గ్రామం, సిద్ధిపేటజిల్లా

**ఎడిట్ పేజీకి..**


ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# యుపిఎస్‌తో లాభనష్టాలు ఇవే!

**పొదుపు మొత్తాలను ప్రభుత్వమే తమ దగ్గర ఉంచుకొని పింఛను చెల్లింపుల విధానాన్ని నిర్వహిస్తుందన్న అనుమానాలు కూడా ఉన్నాయి. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వమే కొనసాగుతున్నందున యుపిఎస్ అమలుకు రాష్ట్రం మొగ్గు చూపక తప్పదు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీ ఆధ్వర్యంలో చర్చలు జరిపి ఆమోదకరమైన సేఫ్ పెన్షన్ స్కీమును ప్రవేశపెట్టాలి. కాంట్రిబ్యూషన్ లేని పింఛను పథకంతో ముందుకు రావాల్సి ఉంటుంది. చివరి మూల వేతనంలో సగం గరిష్ఠ పింఛనుగా, పింఛనుకు పిఆర్సిలు డిఏలు వర్తించేలా, యుపిఎస్‌లో చెప్పిన అన్ని సౌకర్యాలను కొనసాగించేలా చర్యలు చేపట్టి సేఫ్ పెన్షన్ స్కీము (ఎస్‌పి ఎస్)ను అమలు చేస్తే, సమస్య పరిష్కారం అయ్యే అవకా శాలు మెండు. ఓపిఎస్‌కు సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ పునాది రాళ్లు కావాలే కాని,యుపిఎస్‌కు ఓపిఎస్ పునాదిరాయి కాకూడదని ప్రభుత్వాలు గుర్తించాల్సి ఉంది.**

సి.వి.ప్రసాద్

దేశంలో, రాష్ట్రంలో ఓల్డ్ పెన్షన్ స్కీమును అమలు పరచాలంటూ 2004 సెప్టెంబర్ నుండి ఉద్యోగ వర్గాలన్నీ డిమాండ్ చేస్తూనే ఉన్నవి. కాని వస్తూపోతున్న ప్రభుత్వాలు పట్టించుకున్న పాపాన పోలేదు.కాని అసలుసమస్య 2019 నుండి ప్రారంభమైంది. ఓపిఎస్ ఇస్తామన్న వారి ప్రభుత్వం రాష్ట్రంలో ప్రారంభమైంది వారం రోజులే అయినా ఓపిఎస్ అమలుకు నోచుకోలేదు. ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలలో రేకెత్తించిన ఉద్యమ జ్వాలలు ప్రభుత్వంతో చర్చల వైపు అడుగులు వేశాయి. దీంతో అసలు రంగు బయటకు వచ్చేసింది. సిపిఎస్ రద్దు చేసే ప్రసక్తే లేదని తేలిపోయింది. జిపిఎస్ (గ్యారంటీ పెన్షన్ స్కీమ్) విధానం వెలుగులోకి వచ్చింది. జిపిఎస్‌ను గట్టిగా వ్యతిరేకించే ఉద్యమాలు ఏపీలో జరగకపోవటం వల్లే అసెంబ్లీ తీర్మానాలు, యాక్ట్‌లు, ఉత్తర్వులు వెలువడ్డాయి. 21 అక్టోబర్ 2023 నుండి ఉద్యోగులకు వర్తించేలా జీవో 54 విడుదలైంది. ఇంత జరుగుతూ ఉండగానే ప్రభుత్వం మారిపోయింది. సిపిఎస్ రద్దుపై ఆశలు చిగురించే విధంగా అడుగులు వేయాల్సిన కొత్త ప్రభుత్వం జిపిఎస్ అమలు తేదీని నోటిపై చేస్తూ, పాత గెజిట్ విడుదల చేయటం వివాదాస్పదంగా మారింది. దీంతో రాష్ట్ర ముఖ్యమంత్రి స్పందిస్తూ జిపిఎస్ విధానాన్ని తాత్కాలికంగా నిలిపివేస్తున్నట్లు ప్రకటించటంతో ఉద్యోగ సంఘాలు హర్షించాయి. దేశవ్యాప్తంగా కాంట్రిబ్యూటరీ పింఛను పథకంపై వెల్లువెత్తుతున్న నిరసనలను గుర్తించిన ఎన్‌డిఏ-2 ప్రభుత్వం ఎస్‌పిఎస్ సమీక్షించుటకై కేంద్ర ఆర్థిక కార్యదర్శి ఆధ్వర్యంలో గత ఏడాది కమిటీని వేయటం జరిగింది. సిపిఎస్ సమీక్ష కేంద్ర ఆర్థిక కార్యదర్శి టీవీ సోమనాథన్ కమిటీ కేంద్ర ప్రభుత్వానికి యూనిఫైడ్ పెన్షన్ స్కీం (యూపిఎస్)పై పలు సిఫారసులు చేసింది. వీటిని ఆమోదిస్తూ కేంద్ర క్యాబినెట్ 24 ఆగస్టు 2024 నిర్ణయం ప్రకటించింది. యుపిఎస్‌తో 25లక్షల మంది కేంద్రప్రభుత్వ ఉద్యోగులు, రాష్ట్రాల అభీష్టం మేరకు 90లక్షల మంది రాష్ట్ర ఉద్యోగులు లబ్ధి పొందేటట్లు రూపొందించారు. వీటిలో మూడు అంశాలు ముఖ్యమైనవి. 25 ఏళ్ల సర్వీస్‌కు పూర్తి పెన్షన్, ఉద్యోగి (పింఛనుదారుడు) మరణించిన సందర్భంగా 60 శాతం కుటుంబ పింఛన్,పదేళ్ల సర్వీసు నుండి ఉద్యోగులకు కనీస పింఛను 10,000 కల్పిస్తామంటూ, ఇతర పింఛను ఆర్థిక లాభాలపై స్పష్టమైన వైఖరి వెల్లడించలేదు. 28 ఏళ్లకు పూర్తి పింఛను ఓపిఎస్‌లో వస్తే యుపిఎస్‌లో 25 ఏళ్లకే చెల్లిస్తారని పేర్కొన్నారు. ఇది ఓపిఎస్ కంటే యుపిఎస్‌లోనే మేలు కలిగిస్తున్నది.ఓపిఎస్‌లో చివరి మూల వేతనం ఆధారంగా పింఛను లెక్కిస్తారు. కాని యుపిఎస్‌లో 12 నెలల మూల వేతన సగటును పింఛనుగా నిర్ణయిస్తారని తెలపటం వల్ల కొంతమేర పింఛను తగ్గే అవకాశం ఉంది. కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీముగానే యుపిఎస్ కొనసాగుతుందని కేంద్రం స్పష్టం చేయటం జరిగింది.ఇది ఉద్యోగుల సర్వీస్ పెన్షన్ హక్కును పూర్తిగా కాలరాస్తుంది. వేతనంలో మూలవేతనం కరువు భత్యాల మొత్తంలో 10శాతం కొత్త పెన్షన్‌కు మినహాయింపులు కొనసాగిస్తూ దీనికి ప్రభుత్వం జమ చేసే అనుబంధం మొత్తాన్ని 14 నుంచి 18.5




శాతానికి పెంచారు. మొత్తం కాంట్రిబ్యూషన్ ఉద్యోగినచ్చిన పథకాలలో పొదుపు చేసుకునే స్వేచ్ఛ లేకపోవటం, పదవీ విరమణ నాడు దాచుకున్న మొత్తాలు, చెల్లింపులపై స్పష్టత లేకపోవటం యుపిఎస్ లోపం. యుపిఎస్‌లో హామీ ఇవ్వబడిన పెన్షన్,కుటుంబ పెన్షన్,కనీస పెన్షన్‌పై ఆల్‌ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ఆధారంగా కరువు భత్యం చెల్లిస్తామన్నారు. కాని పిఆర్‌సిని అనువర్తింప చేస్తామని తెలపలేదు. దీంతో మూలపింఛను జీవితకాలంలో మార్పు ఉండదు. దీంతో జీవన భద్రతకు ఆటంకం కలగక తప్పదు. సూపర్ యాన్యుయేషన్ పదవీవిరమణ తేదీ నాటికి గ్రాట్యూటీతో పాటు (మూల వేతనం + కరువు భత్యం)లో 1/10 వంతు నెలవారీ పారితోషికం పూర్తి చేసిన ప్రతి ఆరు నెలల సర్వీస్‌కు చెల్లిస్తామని, ఈ చెల్లింపు హామీ ఇవ్వబడిన పెన్షన్ పరిమాణాన్ని తగ్గించదనే యుపిఎస్ నియమం ఓపిఎస్‌లో మూలపింఛను తగ్గించే కమ్యుటేషన్ పెన్షన్ ఆర్థిక లాభాన్ని పోలిఉంది.దీంతో 40 శాతం పెన్షన్ తగ్గే ఓపిఎస్ కమ్యుటేషన్ నిబంధనకు ఉపశమనం కలిగించినట్లయింది. ఇక్కడ యుపిఎస్ నిబంధన ఉద్యోగులకు అనుకూలంగా ఉన్నదని స్పష్టం అవుతున్నది.ఇక్కడ పింఛను ఆర్థిక లాభం తగ్గిందేగాని నెలవారీ పింఛనులో కోత పడలేదు. రిటైర్మెంట్ గ్రాట్యూటీ, డెత్ కంరిటైర్మెంట్ గ్రాట్యూటీ,సర్వీసుగ్రాట్యూటీ లెక్కింపు విధానంపై యుపి ఎస్‌లో స్పష్టత రావాల్సి ఉంది. కుటుంబ పింఛను ఉద్యోగి మరణానంతరం హామీ ఇవ్వబడిన పింఛన్‌లో 60 శాతం చెల్లిస్తామని యుపిఎస్ నిబంధన తెలియజేస్తున్నది. కాని సర్వీసులోఉండి ఉద్యోగి మరణించినప్పుడు చెల్లించే కుటుంబ పింఛనుపై స్పష్టత లేదు. యుపిఎస్‌లో ఓపిఎస్ పెన్షన్ తగ్గింపు లేకుండా చెల్లించే ఎన్‌హాన్స్‌డ్ ఫ్యామిలీ పెన్షన్‌కు తిలోదకాలు ఇవ్వటం జరిగింది. నార్మల్ కుటుంబ పింఛన్ మాత్రమే కొనసాగిస్తున్నట్లు యుపిఎస్‌లో స్పష్ట పరిచారు. దీంతో ఉద్యోగి కుటుంబ సభ్యులకుజీవన భద్రత కొంతమేర తగ్గినట్లుఅయింది.ఏప్రిల్ 2025 నుండి యుపిఎస్ అమలుకు కేంద్రం ఆమోదిస్తూ రాష్ట్రాల్లో కూడా అమలుకు ఐచ్ఛికం చేసింది. ఇప్పటికే మహారాష్ట్ర ప్రభుత్వం యుపిఎస్ అమలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఎటువంటి వేతన మినహాయింపులు లేకుండా ఓపిఎస్ విధానంతో భద్రతగల నెలవారీ పింఛను,గ్రాట్యూటీ కమ్యుటేషన్ మొదలగు పింఛన్ ఆర్థిక లాభాలు లభిస్తాయి. కాని నెలవారీ వేతన కత్తిరింపులతో యుపిఎస్‌లో అరకొర భద్రత లేనిపింఛను, కుటుంబ పింఛను, గ్రాట్యూటీ చెల్లిస్తారు.ఈ తేడాను ప్రభుత్వంవెచ్చించే 15.5శాతం మ్యాచింగ్ కాంట్రిబ్యూషన్ సమన్వయం చేస్తుందన్న ఆశ లేకుండా పోయింది. పొదుపు మొత్తాలను ప్రభుత్వమే తమ దగ్గర ఉంచుకొని పింఛను చెల్లింపుల విధానాన్ని నిర్వహిస్తుందన్న అనుమానాలు కూడా ఉన్నాయి. రాష్ట్రంలో ఎన్డీఏ ప్రభుత్వమే కొనసాగుతున్నందున యుపిఎస్ అమలుకు రాష్ట్రం మొగ్గు చూపక తప్పదు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం క్యాబినెట్ సబ్ కమిటీ ఆధ్వర్యంలో చర్చలు జరిపి ఆమోదకరమైన సేఫ్ పెన్షన్ స్కీమును ప్రవేశపెట్టాలి. కాంట్రిబ్యూషన్ లేని పింఛను పథకంతో ముందుకు రావాల్సి ఉంటుంది. చివరి మూల వేతనంలో సగం గరిష్ఠ పింఛనుగా, పింఛనుకు పిఆర్సిలు డిఏలు వర్తించేలా, యుపిఎస్‌లో చెప్పిన అన్ని సౌకర్యాలను కొనసాగించేలా చర్యలు చేపట్టి సేఫ్ పెన్షన్ స్కీము (ఎస్‌పి ఎస్)ను అమలు చేస్తే, సమస్య పరిష్కారం అయ్యే అవకా శాలు మెండు. ఓపిఎస్‌కు సిపిఎస్, జిపిఎస్, యుపిఎస్ పునాది రాళ్లు కావాలే కాని,యుపిఎస్‌కు ఓపిఎస్ పునాదిరాయి కాకూడదని ప్రభుత్వాలు గుర్తించాల్సి ఉంది. ●

# మేక్ ఇన్ ఇండియా ఉద్యోగ ఉత్పత్తి ఎంత?

డాక్టర్ ఎనుగొండ నాగరాజు నాయుడు

రెండువేల పద్నాలుగు సెప్టెంబరు 25న ప్రారంభించిన మేకిన్ ఇన్ ఇండియా పథకం ద్వారా ఉత్పత్తి రంగంలో పెట్టుబడులను పెంచి తద్వారా దేశంలో పరిశ్రమల సామర్థ్యాన్ని పెంచాలని మౌలిక వసతులను కల్పించాలని ఉద్యోగితను పెంచాలని అందుకోసం 25 ప్రధాన రంగాలను ఎంపిక చేసి వాటిలో పెద్ద సంఖ్యలో పెట్టుబడులను పెట్టేందుకు స్వదేశీ,విదేశీ పెట్టుబడిదారులను ఆహ్వానించి దేశంలో పారిశ్రామికీకరణ స్వదేశీయతతో కూడుకున్నదిగా అభివృద్ధి చేయాలని ప్రధానమంత్రి బాధ్యతలను చేపట్టిన తొలిరోజుల్లోనే నిర్ణయించారు. 2014 నుంచి 2023వరకు ఎఫ్‌డిఐలలో 900 బిలియన్ డాలర్లు వచ్చాయి. ఎఫ్‌డిఐ నిబంధనలను సులభతరం చేయడం వలన వ్యాపారాన్ని సులభంగా కొనసాగించడానికి వీలు కల్పించడం వలన ఈ ఎఫ్‌డిఐలు భారీగా పెరిగాయి.ఆటోమొబైల్ రంగంలో పురోగతి, ఫార్మాస్యూటికల్ రంగం గ్లోబల్ హబ్‌గామారడం, ఎలక్ట్రానిక్ పరిశ్రమ పురోగతి, రక్షణ రంగంలో కూడా స్వాలంబన దిశగా అడుగులు వేయడం జరిగింది. అయినప్పటికీ దేశంలో పారిశ్రామికీకరణకు అవసరమైన మౌలిక వసతులు,విద్యుత్ నీటి సౌకర్యాలు లేవని పెట్టుబడుల ప్రవాహం అక్కడికక్కడ అంతంత మాత్రంగానే జరిగింది. ఆర్థికాభివృద్ధిలో 10 సంవత్సరాల ఫలనాకాలం అంటే పెట్టుబడులు పెట్టేకాలానికిఫలాలు అందుకునే కాలానికి మధ్యగల కాలం చాలా ఎక్కువనే చెప్పాలి. ఈపథకాన్ని ప్రారంభించిన పాలకులు పది సంవత్సరాల కాలం వారే అధికారంలో ఉండటం గమనార్హం. అభివృద్ధి స్థాయిని పెంచలేకపోవడానికి ఈ పథకం పురోగమనానికి అనేకరంగాల అల్పాభివృద్ధికి అవరోధాలున్నాయని అంటున్నారు. ముఖ్యంగా వ్యవసాయరంగంలో అల్పాభివృద్ధి, యువతకు సాంకేతిక రంగంలో పరిజ్ఞానం లేకపోవడం, విద్యుత్ రవాణా రంగాలలో ఆశించిన స్థాయిలో అభివృద్ధిలేకపోవడం మేకిన్ ఇండియా పురోగమనానికి అవరోధాలుగా ఒకవైపు, మరొకవైపు స్వదేశీ విదేశీ పెట్టుబడులే మేక్ ఇన్ ఇండియా ముందుకు తీసుకొనిపోలేక పెట్టుబడిదారులకు ముందుగా దేశంలో కావలసిన అవస్థాపన వసతులు ఉంటే తప్ప పెట్టుబడులు పెట్టలేరు. అటువంటప్పుడువీరిపై ఆధారపడ్డ మేక్ ఇన్ ఇండియా పథకం ఆశించిన స్థాయిలో అభివృద్ధి జరగడం లేదు. 2014లో జిడిపిలో పారిశ్రామిక ఉత్పత్తుల శాతం 15నుండి 25శాతానికి పెంచాలని పారిశ్రామిక రంగంలో అదనంగా 100 మిలియన్ మందికి ఉద్యోగాలు కల్పించాలని 2014లో ఏర్పడిన కొత్తప్రభుత్వం నిర్ణయించింది. 2001-2012 మధ్యకాలంలో పారిశ్రామిక ఉత్పత్తుల వాటా జిడిపిలో 8.1శాతం కాగా 2012-2023 మధ్యకాలం నాటికి 5.5శాతం పడిపోయింది. స్థూల జాతీయోత్పత్తిలో పారిశ్రామిక ఉత్పత్తుల శాతం 2013-14లో 16.7శాతం కాగా 2023-24నాటికి 15.9 శాతానికి తగ్గిపోయింది. మ్యానుఫ్యాక్చరింగ్ రంగంలో ఉద్యోగిత శాతం 2012లో 12.6శాతం కాగా 2023 నాటికి 11.4 శాతానికి తగ్గిపోయిందని ఎన్‌ఎస్‌ఎస్‌ఓ అధికారికంగా తెలియచేసింది. అత్యధికంగా ఉద్యోగితను ఉపాధిని కల్పించే అసంఘటిత రంగంలో 2015-16లో 38.8 మిలియన్ల మంది ఉపాధి పొందుతుండగా 2022-23 నాటికి 30.6 మిలియన్లకు తగ్గిపోయింది. అనగా 8.2 మిలియన్ల మంది అసంఘటిత రంగంలో నిరుద్యోగులైనారు.ఫలితంగా 2018-19లోశ్రామిక జనాభాలో 42.5శాతం వ్యవసాయరంగంలో పనిచేస్తుండగా 2022-23 నాటికి 45.8 శాతానికి పెరిగిపోయింది. ఈ విధంగా మేక్ ఇన్ ఇండియా పథకం ఉద్యోగితను కల్పించే బదులుగా నిరుద్యోగిత పెంపొందించింది. పారిశ్రామికీకరణకు బదులుగా పారిశ్రామిక పతనానికి దారితీసింది. విదేశీ స్వదేశీ పెట్టుబడిదారులను నమ్ముకుని కార్పొరేట్ రంగానికి బలోపేతం చేసి చిన్నతరహా,మధ్యతరహా పరిశ్రమలనునిర్వీర్యం చేయడం వలన ఉద్యోగిత, డిమాండు,పెట్టుబడులలో ఆర్థికవ్యవస్థలో తగ్గిపోయిప్రజల కొనుగోలు శక్తి నిర్వీర్యమైంది.ఫలితంగా 2024 ఆకలి సూచికలో 127దేశాలలో మన దేశం 105వదిగా మిగిలింది.కొనుగోలు శక్తి లేకప్రజలు దేశంలో ఉన్నారని తెలుస్తుంది. 10 సం॥లైనా ఉద్యోగిత కానీ ఆదాయాలు కానీ పెరగక దేశప్రజలకు నిరాశ మిగిలింది. ●

# భారత్‌పై అమెరికా ఎన్నికలు ప్రభావం చూపేనా?

డా: చిట్యాల రవీందర్

అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో ఎవరు గెలుస్తారనే దానిపై ఆధారపడి, భారత్‌తో అమెరికా సంబంధాలు ఎలా మారతాయో అనేది మనకు ముఖ్యం. బైడెన్ ప్రస్తుత అధ్యక్షుడు, కమలా హారిస్ వైస్ ప్రెసిడెంట్‌గా ఇప్పటి పరిస్థితి అలా వుండగా, 2020లో ఈ ఇద్దరు నాయకత్వంలో, అమెరికా-భారత్ సంబంధాలే కొద్దిగా సుస్థిరంగా ఉన్నాయి. ఈ కాంపైన్ గెలిస్తే, పలు మార్పులు, ముఖ్యంగా వలసవాదులు, వాణిజ్యం, సాంకేతిక సహకారం, పౌర హక్కుల పరిరక్షణలో చూపించే సానుకూల ధోరణి కనిపించవచ్చు. భారత వలసవాదులకు ముఖ్యంగా హెచ్-1బి వీసాల కోసం సౌకర్యాలు ఉండే అవకాశాలు ఉన్నాయి. భారతీయ ఐటి వర్కర్లకు ఇది చాలా ఉపయోగకరం. ఆర్థిక సహకారం అంశం పరిశీలిస్తే భారత్, అమెరికా మధ్య వ్యాపార, ఆర్థిక సంబంధాలు మరింత బలోపేతం అవుతాయి. యూఎస్ టెక్నాలజీ కంపెనీలు భారత్‌లో పెట్టుబడులకు ముందుకు రావటానికి బైడెన్-హారిస్ పాలన మరింత ప్రోత్సాహకరంగా వుండవచ్చు. ఈ విషయంలో, భారత్‌కు పర్యావరణ అనుకూల సాంకేతికత, ఎనర్జీ ట్రాన్సిషన్‌కు మద్దతు లభించే అవకాశం ఉంది. ఇక మన దేశానికి ముఖ్యమైన భారతీయ అమెరికన్ వలసవాదుల విషయాన్ని చూస్తే, కమలా హారిస్ భారతీయ మూలాలు కలిగిన నేత కావటంతో, ఆమె వలసవాదుల పట్ల సానుకూల దృక్పథాన్ని కలిగిఉంటారు. ఇక డొనాల్డ్ ట్రంప్ గెలిస్తే ఆయన అధ్యక్షతన 2016 నుండి 2020వరకు ఉండిన విధానాలను కొనసాగించవచ్చు. అయితే, ఆయన విధానాలు పలు అంశాల్లో కఠినంగా ఉంటాయి. ముఖ్యంగా వలస విధానాలు, చైనా పట్ల వ్యతిరేక విధానాలు గతంలో కొన్ని వున్నాయి. ట్రంప్, చైనా పట్ల కఠినంగా ఉన్నారు. ఇది భారత్‌కు లాభసాటిగా ఉంటుంది. చైనా-భారత్ విభేదాల సమయంలో ట్రంప్ భారతీయ సైనిక, వ్యాపార ప్రయోజనాలను కాపాడినట్లు ఉన్నారు. చైనా వ్యతిరేక విధానాలు భారత్‌కు సహాయపడే అవకాశం ఉంది. భారత్-అమెరికా రక్షణ ఒప్పందాలు గమనిస్తే,ట్రంప్ పాలనలో బలంగా పెరిగాయి. ఆయన గెలిస్తే, ఈ సహకారం కొనసాగవచ్చు. భారత్‌కు అమెరికా నుండి మరింత రక్షణ పరికరాలు దిగుమతి చేసుకోవచ్చు. వలస విధానాలు చూస్తే,ట్రంప్ వలసవిధానాలు కఠినంగాఉంటాయి.హెచ్-1బి వీసాలపై ఆయన నిర్దిష్ట చర్యలు తీసుకోవటం వల్ల భారతీయ ఐటి వర్కర్లకు ఇబ్బందులు రావచ్చు. అంతర్జాతీయ సహకారం పరంగా చూస్తే, ట్రంప్ "అమెరికా ఫస్ట్" విధానానికి కట్టుబడి ఉంటారు. ఈ విధానం వల్ల భారత్, అమెరికా మధ్య వ్యాపార ఒప్పందాలు కష్టసాధ్యమవొచ్చు. కాని,అంతర్జాతీయ వేదికలపై భారత్‌కు మద్దతు ఉండే అవకాశం ఉంది.ఇందువల్ల, భారత్ కోసం సరైన నాయకత్వం ఎవరిదన్నది, ఆ దేశం తన ప్రాధాన్యాలను బట్టినిర్ణయించుకోవటం మంచిది.భారతదేశ విదేశాంగ విధానం పట్లహారిస్, ట్రంప్ విధానాలను పరిశీలిస్తే, ఒక్కో నేత ఒక్కో విధానాన్ని అవలంబిస్తారు. భారత్‌తో సంబంధాలు ఇలా ఉంటాయన్న దానిపై వారిదృక్పథం,గత అనుభవాలు, తాజా రాజకీయ పరిస్థితులను ఆధారంగా తీసుకోవాలి. కమలా హారిస్ బైడెన్ ప్రభుత్వంలో భాగంగా ఉన్నందున, ఆమె విదేశాంగ విధా



నం బైడెన్ విధానాలనే కొనసాగించవచ్చు. 2020 నుండి బైడెన్ పాలనలో భారత్-అమెరికా సంబంధాలు సుస్థిరంగా ఉండటం గమనార్హం.పారదర్శకత, మౌలికత అంశం ముఖ్యమైనదే. హారిస్, మౌలిక హక్కుల పరిరక్షణ, ప్రజాస్వామ్య విలువలు వంటి అంశాలపై దృష్టి సారించవచ్చు. భారతదేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థ, పౌరహక్కుల పరిరక్షణకు మద్దతు ఇవ్వవచ్చు.ఇది భారత్‌కు ఒక విధంగా అనుకూలంగా ఉంటే, మరోవైపు జాతీయ భద్రతా వ్యవహారాల్లో అంతరాయం కలిగించే అంశాలు బయటపడొచ్చు. పర్యావరణ విధానం పరిశీలిస్తే, హారిస్, బైడెన్ పర్యావరణ పరిరక్షణపై గట్టి నిర్ణయాలు తీసుకుంటారు. ఇది భారతదేశంలో పర్యావరణ సమస్యలపై మరింత సాంకేతిక, ఆర్థిక సహాయం లభించవచ్చు.చైనా వ్యతిరేకత అనేది ఇంకోఅంశం. బైడెన్-హారిస్ ప్రభుత్వానికి చైనా పట్ల మితవాదమైన ధోరణి ఉంటుంది. కాని పూర్తిగా సానుకూలంగా అనిపించదు. భారత్-చైనా సరిహద్దు సమస్యల్లో పరోక్ష మద్దతు ఇవ్వవచ్చు. కాని ట్రంప్ కంటే కఠినమైన చైనా వ్యతిరేక విధానం కనిపించకపోవచ్చు. ట్రంప్ విదేశాంగ విధానం ప్రత్యేకం. ట్రంప్ విదేశాంగ విధానం తన "అమెరికా ఫస్ట్" సిద్ధాంతానికి కట్టుబడి ఉంటుంది. ఆయన భారత్‌తో తన క్షేత్రస్థాయి రాజకీయాలను బలపరిచే ప్రయత్నం చేశారు. భారతదేశం పట్ల సహానుభూతితో వ్యవహరించారు. దీనివల్ల, భారత్‌కు రక్షణ సామగ్రి, సైనిక సహకారం పెరిగింది.ఆయన తిరిగి గెలిస్తే, భారత్‌కు మరిన్ని రక్షణ పరికరాలు, సైనిక సహకారం అందించవచ్చు. ఆర్థిక సంబంధాలు చూస్తే, ట్రంప్ వ్యాపార విధానాలు, ముఖ్యంగా టారిఫ్‌ల అమలు,వాణిజ్య సంబంధాలపై కఠినంగా ఉంటాయి. భారతదేశం ఆర్థికాభివృద్ధి, ఎగుమతులు, దిగుమతుల పరంగా ఎవరి గెలుపు మెరుగ్గా ఉంటుంది అనేప్రశ్న, అమెరికా-భారత్ ద్వైపాక్షిక సంబంధాలను ఎంతగా ప్రోత్సహిస్తారనే దానిపై ఆధారపడి ఉంటుంది. బైడెన్-హారిస్ గెలిస్తే, వాణిజ్య సంబంధాలు ఆలోచిస్తే, బైడెన్-హారిస్ పాలన అంతర్జాతీయ వాణిజ్య సంబంధాలపై మరింత స్వేచ్ఛను చూపించే అవకాశాలు ఉన్నాయి. ఇది భారత్ ఎగుమతులు, అమెరికా మార్కెట్లోకి దిగుమతులు పెరగటానికి అనుకూలంగా ఉంటుంది. సాంకేతిక సహకారం విషయం ఆలోచిస్తే, బైడెన-హారిస్ పాలన భారతదేశంలోని సాంకేతిక రంగంలో పెట్టుబడులకు ప్రోత్సాహకరంగా ఉండవచ్చు. మళ్లీ ఈ విధానం భారతీయ కంపెనీలు అమెరికా టెక్నాలజీ మార్కెట్లో మరింత భాగస్వామ్యం పెంచుకోవటానికి, భారతదేశంలో మరింత సాంకేతిక వృద్ధికి దోహదపడుతుంది. వలస విధానం, హెచ్-1బి వీసాలపై సానుకూల విధానం భారత ఐటి రంగానికి ఉపయోగకరంగా ఉంటుంది. ఇలాంటివి భారతదేశానికి విదేశీ కరెన్సీ ప్రవాహాన్ని పెంచు తాయి.తద్వారా ఆర్థిక వృద్ధికి మద్దతు ఇస్తాయి. పర్యావరణ ఆధారిత వ్యాపారాలు అనేవి, పర్యావరణ అనుకూల వ్యాపా రాలు, శుద్ధమైన ఎనర్జీకి ప్రాధాన్యం ఇవ్వటం ద్వారా బైడెన్- హారిస్ పాలన ఆర్థిక విస్తరణకు మరింత అవకాశాలు ఇవ్వ వచ్చు.ముఖ్యంగా శుద్ధమైన ఇంధనరంగాల్లో డొనాల్డ్ ట్రంప్ గెలిస్తే,టారిఫ్‌లు,వాణిజ్య అనుమతులు స్థితి చూస్తే, ట్రంప్ "అమెరికా ఫస్ట్" విధానం కింద, ఇతర దేశాలతో వాణిజ్య ఒప్పందాల్లో కఠినంగా వ్యవహరించే అవకాశం ఉంది. ఇది భారతదేశం నుండి అమెరికాకు ఎగుమతులపై నెగెటివ్ ప్రభావం చూపవచ్చు. అయితే, ట్రంప్ చైనా పట్ల వ్యతిరేక విధానం కొనసాగితే, భారతదేశానికి ప్రత్యామ్నాయసరఫరాదారు అయ్యే అవకాశాలు పెరుగుతాయి. ముఖ్యంగా అమెరికా మార్కెట్లో చైనాతో పోటీ చేసే ఉత్పత్తుల్లో. రక్షణ రంగంలో భారతదేశం అమెరికా నుండి పరికరాలు కొనుగోలు చేయటంవలన ద్వైపాక్షిక సంబంధాలు బలపడతాయి. ఇది భారతీయ వ్యాపారులకు, ఉత్పత్తులకు అమెరికాలో మరింత అవకాశాలను తెరిచి పెట్టవచ్చు. ●

MN 5 PAGE-GNT:MN 5 PAGE-GNT 01/01/01 10:21 AM Page 1



గుంటూరు వార్త



## బోరుగడ్డ అనిల్‌కు 14రోజుల రిమాండ్



**గుంటూరు క్రైమ్,అక్టోబర్ 17,ప్రభాతవార్త :** వైసీపీ నేత బోరుగడ్డ అనిల్‌ను బుధవారం రాత్రి గుంటూరు నల్లపాడు పోలీసులు తమ అదుపులోనికి తీసుకున్నారు.గురువారం ఉదయం గుంటూరు ప్రభుత్వ ఆసుపత్రి వైద్య పరీక్షలు నిర్వహించారు.పరీక్షల అనంతరం గుంటూరు జిల్లా కోర్టులోని 5వ అదనపు జడ్జి ముందు హాజరు పరిచారు.ఈ క్రమంలో ఆయనకు జడ్జి అక్టోబర్ 24వరకు 14రోజులు రిమాండ్‌ను విధించారు.బోరుగడ్డ అనిల్‌ను గుంటూరు పోలీసులు రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు.బోరుగడ్డ అనిల్‌కుమార్ కు గుంటూరు,అనంతపురం,విశాఖ జిల్లాలో ఇప్పటికే 20కేసుల్లో నమోదైనట్లు సమాచారం.

## ఫలించిన ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కృషి



**సత్తెనపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కృషి ఫలించింది. ఎట్టకేలకు సత్తెనపల్లి పట్టణంలోని ఆర్‌ఓబి నిర్మాణానికి నిధులు మంజూరయ్యాయి. పట్టణంలో వేలాది కుటుంబాలు నివాసం ఉంటున్నాయి. అదే విధంగా సత్తెనపల్లి, క్రోసూరు, అచ్చంపేట, పెదకూరపాడు మండలాల్లోని సుమారు 30 గ్రామాల ప్రజలు రైల్వేగేటు సమస్యలను ఎదుర్కొంటున్నారు. అచ్చంపేటరోడ్డులో రైల్వేగేటు వద్ద ఈ సమస్య పరిష్కారానికి ఆర్‌ఓబి నిర్మాణానికి సంబంధించి కేంద్రం రూ.57 కోట్లు మంజూరు చేసింది. ఎం.పి. లావు శ్రీకృష్ణదేవరాయలు సహకారంతో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ కేంద్రం దృష్టికి ఈ సమస్యను తీసుకెళ్ళి పరిష్కరించారు.

# విచారణకు హాజరైన సజ్జల రామకృష్ణారెడ్డి



**మంగళగిరి,అక్టోబర్ 17,ప్రభాతవార్త :** వైసీపీ నేత సజ్జల రామకృష్ణారెడ్డి మంగళగిరి పోలీస్‌స్టేషన్ లో విచారణకు హాజరయ్యారు.తెదేపా కేంద్ర కార్యాలయం పై దాడి కేసులో విచారించాలని మంగళగిరి పోలీసులు నోటీసులు జారీ చేయడంతో ఆయను గురువారం మంగళగిరి పోలీస్‌స్టేషన్‌లో విచారణకు హాజరయ్యారు.సజ్జల వెంట న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి, మాజీమంత్రి మెరుగు నాగార్జున,దేవినేని అవినాష్, లేళ్ళ అప్పిరెడ్డి, మంగళగిరి వైకాపా సమన్వయకర్త దొంతిరెడ్డి వేమారెడ్డి తదితరులు ఉన్నారు.సజ్జల రామకృష్ణారెడ్డితోపాటు తనను కూడా అనుమతించా లంటూ న్యాయవాది పొన్నవోలు సుధాకర్‌రెడ్డి పోలీసులతో వాగ్వాదానికి దిగారు చివరికి సజ్జల ను మాత్రమే పోలీస్టేషన్‌లోకి వెళ్ళారు.మంగళగిరి డిఎస్పీ మురళీకృష్ణ,శ్రీనివావసరావులు సజ్జల ను విచారించారు.సజ్జల రామకృష్ణారెడ్డికి న్యాయస్థానం ఈనెల 24వరకు మధ్యంతర ఉత్తర్వులు ఇస్తే...10న లుక్‌ఔట్ నోటీసులు ఎలా జారీ చేస్తారని పొన్నవోలు సుధాకర్‌రెడ్డి మీడియా సమావేశంలో ప్రశ్నించారు.మంగళగిరి గ్రామీణ పోలీస్టేషన్‌లో వైసీపీ నేత సజ్జల విచారణ రెండుగంటలకుపైగా కొనసాగింది.కేసులు సంబందించి 38ప్రశ్నలను సజ్జల ను అడిగినట్లు పోలీసులు తెలిపారు.పోలీసులు ఏం అడిగినా గుర్తులేదని రామకృష్ణారెడ్డి అంటున్నారని పోలీసులు తెలిపారు. సజ్జల ఏమాత్రం సహక రించలేదని సిఐ తెలిపారు.సజ్జల పాత్ర ఉందని తమ వద్ద బలమైన ఆధారాలున్నాయని పోలీసులు తెలిపారు.కేసు దర్యాప్తు పూర్తికా వచ్చిందని కొందరు నిందితులు కోర్టుల ద్వారా రక్షణ పొందుతు న్నారని దీనివల్ల కేసు విచారణ వేగంగా సాగడం లేదని సిఐ తెలిపారు.ఈ కేసును ప్రభుత్వం సిఐడికి అప్పగించడం జరిగిందని, ప్రభుత్వ ఉత్తర్వులు రాగానే, దర్యాప్తుకు సంబంధించిన వివరాలను సిఐడి కి అందిస్తామని సీఐ తెలిపారు.ప్రభుత్వం కావాలనే కక్షగట్టి తమను ఇబ్బందులకు గురిచేస్తుందని సజ్జల మీడియాకు తెలిపారు. తప్పుడు కేసులు బనాయించినంత మాత్రాన భయపడే ప్రసక్తే లేదని,అధికారం ఎప్పుడు ఒకరిచేతిలో ఉండదన్నారు.

## చిరువ్యాపారుల పట్ల మానవతా దృక్పథంతో నడుచుకోవాలి : పశ్చిమ ఎమ్మెల్యే గల్లా మాధవి

**గుంటూరు క్రైమ్,అక్టోబర్ 17,ప్రభాతవార్త :** గుంటూరు పశ్చిమ నియోజకవర్గంలో రోడ్ల పక్కన ఉండే చిరువ్యాపారుల పట్ల మున్సిపల్ అధికారులు,మానవతా దృక్ఫథంతో నడుచు కోవాలని గుంటూరు పశ్చిమ ఎమ్మెల్యే తోపుడుబండ్లు ను తొలగించమని వచ్చారని, తమను ఆదుకోవాలని చిరు వ్యాపారులు కోరగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ...అధికారులకు చరవాణి ద్వారా మాట్లాడుతూ పేదలు తమ పొట్టకూటి కోసం చిన్న వ్యాపారాలు చేసుకుంటూ



గల్లా మాధవి తెలిపారు.గురువారం ఎమ్మెల్యే తన క్యాంపు కార్యాలయంలో ప్రజల నుండి సమస్యలు,వినతులుస్వీకరించి వాటిని పరిష్కరించాలని అధికారులకు చరవాణి ద్వారా సూచించారు. ప్రధానంగా నగరంపాలెం ప్రాంతంలో రోడ్డు పక్కన చిన్న వ్యాపారాలు చేసుకునే తమని మున్సిపల్ అధికారులు వచ్చి వేంటనే మీ జీవనం సాగిస్తున్నారని వారి పట్ల మానవతా దృక్ఫదంతో నడుచుకోవాలని,చిరు వ్యాపారులు కూడా రహదారికి అడ్డుగా లేకుండా ఎవరికి ఇబ్బంది లేకుండా చూసుకోవాలని వారికి సూచించగా, అధికారులు సానుకూలంగా స్పందిం చారు.వెంటనే స్పందించిన ఎమ్మెల్యే గల్లా మాధవికి వ్యాపారులు ధన్యవాదాలు తెలుపుకున్నారు.

# ఘనంగా మహర్షి వాల్మీకి జయంతి వేడుకలు

**గుంటూరు కలెక్టరేట్,అక్టోబర్ 17,ప్రభాతవార్త :** మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని గురువారం కలెక్టరేట్‌లోని విసి సమావేశ మందిరంలో ఆయన చిత్రపటానికి ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు,డిఆర్ఓ పెద్ది రోజా,బిసి వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్



మయూరి,బిసి వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు పూలమాలలు వేసి పుష్పాంజలి ఘటించారు.ఈ సందర్భంగా డిఆర్ఓ పెద్ది రోజా మాట్లాడుతూ రామాయణ మహాకావ్యాన్ని రాసిన మహర్షి వాల్మీకి పూజ్యనీయులన్నారు.మానవ సంబంధాలు, నైతికవిలువలు, కుటుంబ బాంధవ్యాలు,ఆదర్శ ప్రజాపాలన మొదలైన అనేక విషయాలను వాల్మీకి 'రామాయణ' మహాకావ్యం ద్వారా సమాజానికి అందించిన గొప్ప మహర్షి అన్నారు.ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు మాట్లాడుతూ దేశంలో మహర్షి వాల్మీకి గురించి తెలియని వారుండరూ అనడంలో అతిశయోక్తి లేదన్నారు.రామాయణ మహా కావ్యానికి ఆయన అద్యుడు అన్నారు.ఆయన జయంతిని గుర్తుచేస్తూ ఈ రోజు కార్యక్రమాన్ని నిర్వహించుకోవడం ఎంతో సంతోషదాయకమన్నారు. జ్యోతిభా పూలే స్టడీ సర్కిల్ ను మరింత బలోపేతం చేయాల్సి ఉందన్నారు. కార్యక్రమంలో డిఆర్‌డిఏ పిడి టి.వి.విజయలక్ష్మి, గ్రౌండ్‌వాటర్ డిప్యూటీ డైరెక్టర్ వందనం,వాల్మీక సంఘ నాయకు రాలు బి.నాగమణి,సహాయ బిసి సంక్షేమ అధికారి భవాని,వి .భిక్షాలు,



శారదారాణి,వసతి గృహ సంక్షేమ అధికారి సాగర్,కలెక్టరేట్ ఏఓ పూర చంద్రరావు,కలెక్టరేట్ హెచ్ సెక్షన్ పర్య వేక్షకులు ఇస్మాయిల్,బిసి సంక్షేమ నాయకులు,కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఒలింపిక్స్ జిమ్నాస్టిక్స్‌లో భారత్ స్వర్ణం సాధించాలి :తూర్పు ఎమ్మెల్యే నసీర్

**గుంటూరు క్రైమ్,అక్టోబర్ 17,ప్రభాతవార్త :** రాబోయే ఒలింపిక్స్‌లో భారత్ జిమ్నాస్టిక్స్‌లో స్వర్ణం సాధించే దిశగా అడుగులు వేయాలని అందుకు ఆంధ్రప్రదేశ్ క్రీడాకారులే ముందుండాలని తూర్పు నియోజకవర్గ శాసనసభ్యులు నసీర్ అన్నారు.స్థానిక బిఆర్ స్టేడియంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రస్థాయి



జిమ్నాస్టిక్స్ పోటీలను ఎమ్మెల్యే నసీర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్‌లో అంతర్జాతీయ స్థాయి జిమ్నాస్టిక్స్ క్రీడాకారులున్నారని వారంతా కష్టపడి రాణించి రాబోయే ఒలింపిక్స్‌లో మెరుగైన ఫలితాలు వచ్చేలా కృషిచేయాలన్నారు.వివిధ జిల్లాలనుండి వచ్చిన క్రీడాకారులను పరిచయం చేసుకొని పోటీలు ప్రారంభించారు.కార్యక్రమంలో డిఎస్‌డిఓ నరసింహారెడ్డి,తెనాలి డబుల్‌హార్స్ చైర్మన్ శ్యాంప్రసాద్,డాక్టర్ మేఘన,డాక్టర్ రవి,కార్పొరేటర్లు అశోక్,మీరావలి,తదితరులు పాల్గొన్నారు.

## మాస్టర్‌మైండ్స్ విద్యార్థినినీ అభినందించిన సిఎం

**గుంటూరు విద్య,అక్టోబర్ 17,ప్రభాతవార్త :** రాష్ట్ర సచివాలయంలోని ముఖ్యమంత్రి కార్యాలయంలో మాస్టర్‌మైండ్ విద్యార్థిని కొత్తపేట తేజశ్వనీని సీఎంఏ ఫైనల్ ఫలితాల్లో ఆలిండియా ఫస్ట్ ర్యాంక్ సాధించినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు విద్యార్థినిని ఘనంగా సత్కరించారు.విద్యార్థులను తీర్చిదిద్ది,రాష్ట్రఖ్యాతిని దేశస్థాయిలో వ్యాపింపచేసిన మాస్టర్‌మైండ్స్



విద్యాసంస్థల యాజమాన్యానికి,సిబ్బందికి ముఖ్యమంత్రి ప్రత్యేక అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా మాస్టర్‌మైండ్స్ విద్యాసంస్థల అడ్మిన్ అడ్వైజర్ సీఏ మట్టుపల్లి మోహన్ ముఖ్యమంత్రి సహాయ నిధికి రూ.7లక్షల డిమాండ్ డ్రాఫ్టును విజయవాడ వరద బాధితుల సహాయార్థం ముఖ్యమంత్రికి అందజేశారు.

## రామాయణం ప్రతి ఒక్కరూ చదవాల్సిన మహా గ్రంథం

### - నగరపాలక సంస్థ మేయర్ కావటి శివనాగ మనోహర్‌నాయుడు

**గుంటూరు సిటీ, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** రామాయణం ప్రతి ఒక్కరూ చదవాల్సిన మహా గ్రంథమని, అటువంటి గ్రంధాన్ని రచించిన అది కవి వాల్మీకి జయంతి వేడుకలు రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం శుభపరిణామం అని గుంటూరు నగరపాలక సంస్థ మేయర్ కావటి



శివనాగ మనోహర్‌నాయుడు అన్నారు. గురువారం నగర కమిషనర్ పులి శ్రీనివాసులుతో కలిసి నగర పాలక సంస్థ ప్రధాన కార్యాలయంలో వాల్మీకి చి త్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వాల్మీకి జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం శుభ పరిణామమని, తొలుత చెడు అలవాట్లతో జీవించిన వాల్మీకి నారద మహర్షి సూచనల మేరకు మహా భక్తునిగా మారి రామాయణం వంటి మహా గ్రంధాన్ని రచించారన్నారు. ఆయన రచించిన రామాయణంలో న్యాయం, ధర్మం, పాపం, పుణ్యం వంటి వాటిని సూచిస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ కుల మతాలకు అతీతంగా రామాయణం, మహాభారతం వంటి వాటిని చదవటం వలన సమాజంలో ఏ విధంగా జీవించాలో తెలుస్తుందన్నారు. చెడు అలవాట్లతో జీవితాన్ని ఆరంభించి మహర్షిగా మారిన వాల్మీకిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని తెలిపారు. కమిషనర్ మాట్లాడుతూ మనలోని చెడు తత్వాన్ని తొలగించుకొని సమాజ ఉన్నతికి దోహదపడడానికి ఆదికవి వాల్మీకి జీవితం అనుసరణీయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిఎంసిలో వాల్మీకి జయంతి వేడుకలు నిర్వహిస్తున్నా మన్నారు. ప్రతి ఒక్కరూ సమాజం కోసం కృషి చేయడమే వాల్మీకికి ఇచ్చే నిజమైన నివాళి అని అన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ వనమా బాలవజ్రబాబు, అదనపు కమిషనర్ చల్లా ఓబులేసు, డిప్యూటీ కమిషనర్లు డి.శ్రీనివాసరావు, సి.హెచ్.శ్రీనివాస్, ఎస్.ఈ. నాగ మల్లేశ్వరరావు, ఎంహెచ్ఓ డాక్టర్ రవిబాబు, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## భాజపా క్రియాశీలక సభ్యత్వ నమోదు

**గుంటూరు విద్య,అక్టోబర్ 17,ప్రభాతవార్త :** బిజేపి జిల్లా కార్యాలయంలో పార్టీ క్రియాశీలక సభ్యత్వ కార్యశాల కార్యక్రమం జరిగింది. బిజేపిసీనియర్ నాయకులు కొత్తూరు వెంకట సుబ్బారావు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ బిజేపి మెంబర్‌షిప్ 40రోజుల ఇన్‌చార్జీ మకుటం శివ మాట్లాడుతూ బిజేపి యాక్టివ్ మెంబర్‌షిప్ గురించి వివరించారు. ముఖ్యఅతిధిగా విచ్చేసిన బిజేపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బిట్రా శివన్నారాయణ మాట్లాడుతూ వచ్చే నెల 5వ తారీకు లోపు యాక్టివ్ మెంబర్‌షిప్ పూర్తిచేసుకొని రాష్ట్రానికి



కార్యక్రమం దేశం మొత్తం మీదా బిజేపికి పండగ లాంటిది.బిజేపి 400మంది కార్య కర్తలు ఈ జిల్లాలో ఇంటింటికి వెళ్ళి బిజేపి ఈ పది ఏండ్లలో మోడీ ప్రవేశపెట్టిన పథకాలు వివరిస్తూ మెంబర్‌షిప్ జరిగిందన్నారు.బిజేపి రాష్ట్ర అధికార ప్రతినిధి కోస్తాంధ్ర జోన్ సభ్యత్వ ఇన్‌చార్జీ వల్లూరు జయప్రకాష్ నారాయణ, మాట్లాడుతూ దేశంలో అత్యద్భుతమైన పరిపాలన అందిస్తున్న పార్టీ బిజేపి అంటూ,సబ్‌కా సాత్, సబ్‌కా వికాస్ ఈ స్లోగన్లతో అట్టడుగున ప్రజానీకం వరకు భారతీయ జనతాపార్టీ ఈ 40రోజులు ప్రజల వద్దకు వెళ్ళి వాళ్ళ సమస్యలుతెలుపుకుందని పేర్కొన్నారు.బిజేపి రాష్ట్ర కార్యాలయ పుస్తకాలు అందజేయాల్సిందిగా కోరారు. కార్యక్రమంలో బిజేపి మెంబర్‌షిప్ జిల్లా ఇన్‌చార్జీ పాలపాటి రవికుమార్,బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు,క్రియాశీల సభ్యత్వ ఇన్‌చార్జీ యడ్లపాటి స్వరూపరాణి,క్రియాశీల సభ్యత్వ ఇన్‌చార్జీ జగ్గారపు శ్రీనివాస్, మాజీమంత్రి శనక్కాయల అరుణ,రాష్ట్రకార్యవర్గ సభ్యు లు ఈదర శ్రీనివాసరెడ్డి,నరసరావుపేట నెల్లూరు జిల్లాల ఇన్‌చార్జీలు కొక్కెర శ్రీనివాస్,గాజుల వెంకయ్య నాయుడు,పార్లమెంట్ సంయోజక్ భీమినేని చంద్రశేఖర్,బిజేపి అన్ని మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు,మెంబర్‌షిప్ ఇన్‌చార్జీ,యాక్టివ్ మెంబర్‌షిప్ ఇన్‌చార్జీలు 200మంది పాల్గొన్నారు.

## పంట రుణాలపై రెండేళ్ళ రీ-షెడ్యూల్ అవకాశం

**గుంటూరు కలెక్టరేట్,అక్టోబర్ 17,ప్రభాతవార్త :** ఇటీవల కురిసిన భారీవర్షాలు,వరదలతో పంటలు దెబ్బతిన్న నేపథ్యంలో రైతులు తీసుకున్న పంట రుణాలను 2సంవత్సరాలకు రీ-షెడ్యూల్ చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించినట్లు జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి తెలిపారు.ప్రస్తుత ఆర్థిక సంవత్సర పంటరుణాలకు తాత్కాలిక నిషేదంతో కలుపుకొని 2సంవత్సరాలకు అదనంగా ఎటువంటి జరిమానా,వడ్డీ లేకుండా పొడిగించుకునే వెసులుబాటు ఉందని తెలిపారు.రైతులకు ఇబ్బంది కలగకుండా బ్యాంకర్లకు ఇప్పటికే ఆదేశాలు ఇచ్చినట్లు తెలిపారు.అలాగే వరదల వల్ల దెబ్బతిన్న సూక్ష్మ,చిన్న,మధ్యతరహా పరిశ్రమలకు కూడా రుణ చెల్లింపు కాలపరిమితిలో వెసులుబాటు కోసం బ్యాంకర్లను సంప్రదించి అవకాశం ఉపయోగించుకోవాలని తెలియజేశారు.వర్షాలవల్ల దెబ్బతిన్న ఇంటి మరమత్తులకోసం, చేనేత మగ్గాల మరమ్మత్తులు,ఇంటి పరిసరాల కొనుగోలుకు కూడా రూ.25వేల వరకు రుణాలకు అవకాశం కల్పించడం జరిగిం దని తెలిపారు.

## బుడమేరు కాలవలో గుర్రపు డెక్కను తొలగించండి

### -విజయవాడ కమీషనర్ ధ్యానచంద్ర

**విజయవాడ కార్పొరేషన్,అక్టోబరు 17,ప్రభాతవార్త:** బుడమేరు కెనాల్ బండ్‌ను శుభ్రపర్చి బుడమేరు కాలువలో ఉన్న గుర్రపు డెక్కలను తొలగింరమని, ఎటువంటి వ్యాధుల బారిన పడకుండా ఉండేందుకు డ్రోన్ ద్వారా ఎంఎల్ ఆయిల్ స్ప్రే చేసేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. గురువారం ఉదయం ఆయన తన పర్యటనలో భాగంగా అజిత్‌సింగ్‌నగర్,బుడమేరు వంతెన,ఇందిరానాయక్‌నగర్ పరిసర ప్రాంతాలను పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడు తూ సింగ్‌నగర్ ఫ్లైఓవర్‌లో ఉన్న మరమ్మత్తు పనులను త్వరగా పూర్తి చేసి ఫ్లై ఓవర్ పైన ఎటువంటి మరమ్మత్తులు లేకుండా చూసుకోవాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఇందిరానాయక్ పరిసర ప్రాంతాలను పర్యటించి,



పారిశుధ్య నిర్వహణ సరిగ్గా లేకపోవడం గమనించి, అధికారులపై ఆగ్రహించారు. ఆ ప్రాంతంలో ఖాళీ స్థలాలు ఎక్కువగా ఉండటం గమనించి, ఖాళీ స్థలాల్లో వర్షపు నీరు నిలువ ఉంటే,ఆ నీటిని మిషన్లతో తీయించి,వ్యర్థాలను తొలగించి, వర్షపు నీరు నిల్వ ఉండకుండా తగు చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రతి సచివాలయం పరిధిలో ఉన్న పారిశుధ్య నిర్వహణ సరిగ్గా జరగాలంటే ఇంజనీరింగ్,టౌన్ ప్లానింగ్,శానిటరీ శాఖల సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని అలా ప్రతి డివిజన్‌లో సమన్వయంతో పనిచేస్తే నగర పారిశుధ్య నిర్వహణ మెరుగుపడవచ్చన్నారు. ఈ పర్యటనలో ఛీఫ్ ఇంజనీర్ శ్రీనాథ్‌రెడ్డి,యస్ఇ(వర్క్స్) పి.సుబ్రహ్మణ్యం,ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ చంద్రశేఖర్,అసిస్టెంట్ మెడికల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ రామకోటేశ్వరరావు,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ కార్డుదారులకు సబ్సిడిపై వంట నూనె

**గుంటూరు కలెక్టరేట్,అక్టోబర్ 17,ప్రభాతవార్త :** వంటనూనెల దిగుమతిపై కేంద్రప్రభుత్వం దిగుమతి సుంకం పెంచిన కారణంగా నూనెల ధరల కేజికి రూ.12నుంచి 16లు పెరిగింది.బహిరంగ మార్కెట్‌లో పామాయిల్‌ధర రూ.135లు సన్ ఫ్లవర్ ఆయిల్ ధర రూ.150లు అమ్మకం జరుగుతుంది.ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం పౌరసరఫరాల శాఖ మంత్రి ఆధ్వర్యంలో అయిల్ మిల్లర్స్ అసోసియేషన్ తో చర్చలుజరిపి ఒక్కొక్క రేషన్‌కార్డుకు పామాయిల్ లీటర్ రూ.110/- చొప్పున 3ప్యాకెట్లు,సన్‌ఫ్లవర్ అయిల్ లీటర్ రూ.124/-చొప్పున ఒక ప్యాకెట్ విక్రయించేందుకు ఒప్పందం జరిగింది.దీనికై స్థానిక ఆర్టిసీ బస్టాండ్ దగ్గరలోని రైతు బజార్,చుట్టుగుంట రైతు బజార్,పట్నంబజార్‌లోని 11 హోల్‌సేల్ వంటనూనెల దుకాణాల్లోనూ,తెనాలి రెండు రైతుబజార్లలో మరియు 22 హోల్‌సేల్ దుకాణాల్లో,పొన్నూరు రైతు బజార్‌లోనూ 6హోల్‌సేల్ షాపుల్లోనూ,మంగళగిరి టౌన్‌లోని 4హోల్‌సేల్ షాపుల్లోనూ,చేబ్రోలులోని ఒక హోల్‌సేల్ షాపులో,ప్రత్తిపాడు,కాకుమాను,పెదనందిపాడుల్లో ఒక్కొక్క హోల్‌సేల్ దుకాణాల్లో పై విధంగా తగ్గింపు ధరలకు పామాయిల్,సన్ ఫ్లవర్ ఆయిల్ విక్రయించబడుతున్నాయని కావున జిల్లా వ్యాప్తంగా వినియోగదారులు తమవెంట రేషన్‌కార్డుని తప్పనిసరిగా తీసుకొని వెళ్ళి ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవలసిందిగా కోరారు.

## ఈనెల 21 వరకు యువసంగం దరఖాస్తులు స్వీకరణ

**విజయవాడ, అక్టోబర్ 17, ప్రభాత'వార్త' :** అక్టోబర్ 21 వరకు యువసంగం లో పాల్గొనడానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ సీనియర్ అధికారి తెలిపారు. ఏక్‌భారత్ శ్రేష్ఠ భారత్ (ఈబిఎస్‌బి) నిర్వహిస్తున్న కేంద్ర విద్యామంత్రిత్వ శాఖ నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల నుండి వేలాది యువత ప్రాతినిథ్యం వహించవచ్చునన్నారు. 5వదశ యువసంఘం కోసం 18 నుండి 30 వయస్సు మధ్య కల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలన్నారు. ప్రధానంగా విద్యార్థులు, ఎన్ఎస్ఎస్, ఎన్‌వైకెఎస్ వాలంటీర్లు, ఉపాధి/స్వయం ఉపాధి పొందిన వ్యక్తులు తదితరులు గడువుకంటే ముందుగా యువసంగం పోర్టల్ ద్వారా నమోచు చేసుకోవచ్చునన్నారు. దేశంలోని అన్నిరాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల గురించిన సమగ్ర సమాచారం, ఇటీవల సాధించిన విజయాలు, పర్యాటకం, సంప్రదాయాలు, అభివృద్ధి, ప్రజల నడుమ అనుసంధానం, టెక్నాలజి తదితర అంశాలపై అభ్యాసానికి తోడ్పతుందన్నారు.

NATIONAL SEEDS CORPORATION LIMITED
(A Government of India Undertaking)
"An ISO 9001:2015 & ISO 14001:2015 Company"
REGIONAL OFFICE, 17-11,Tukaram Gate, Lalaguda,
Secunderabad-500017.(TG) PH: 040 -27731152, 27730635,
Mail ID- rm.secunderabad@indiaseeds.com

NOTICE INVITING E-TENDER

National Seeds Corporation Limited, Regional office, Secunderabad invite tenders through e-tendering for purchase of Green Gram IPM 2-14 and Paddy BPT 5204 & RNR 15048 Certified or Truthfully Labelled (TL) seeds from reputed seed producers / suppliers. Tender Document can be downloaded from **website https://indiaseeds.enivida.com from 18.10.2024, 13.00 hrs.** The Tender fee is Rs.1180 and for further details visits our website www.indiaseeds.com. Tenders without Tender Fee and EMD will be rejected. Last Date for submission of online tender is 01.11.2024 till 14.00 hrs. and the date of opening technical bid is 01.11.2024 at 14.30 hrs. If opening date happens to be holiday, the tender will be opened on next working day. If any changes will be placed only on NSC web-site.

No. 1(23)/Mktg/NSC-HYD/2024-25/
Date: 17.10.2024

Regional Manager
National Seeds Corporation
Secunderabad

MN 6 PAGE-GNT:MN 6 PAGE-GNT 01/01/01 10:18 AM Page 1



# వాల్మీకి మహర్షి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలి : బాపట్ల జిల్లా ఎస్పీ తుషార్ డూడి

**బాపట్ల, అక్టోబర్17, ప్రభాతవార్త:** వాల్మీకి మహర్షి జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకుని ప్రతి ఒక్కరు జీవితంలో ముందుకు సాగాలని జిల్లా ఎస్పీ తుషార్ డూడి అన్నారు. గురువారం స్థానిక జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ ప్రసిద్ధి పొందిన రామాయణ మహాకావ్యాన్ని సంకలనం చేసిన మహనీయులు వాల్మీకి మహర్షి. ఉన్నతమైన ఆదర్శ భావాలను బోధించే రామాయణ మధుర కావ్యాన్ని యుగాలు మారినా కూడా ఆదర్శంగా నిలిచే విధంగా సమాజానికి అందించారన్నారు. మొదటి సారిగా సంస్కృతంలో శ్లోకాలను రచించినందున వాల్మీకి మహర్షికి ఆది కవిగా, రామాయణానికి ఆది కావ్యంగా పేరు వచ్చిందన్నారు. రామాయణ మహాగ్రంథం ద్వారా



మానవ కుటుంబ సంబంధాలను సమాజానికి తెలియజేశారని పేర్కొన్నారు. మనిషిలో మార్పు వస్తే మహర్షి కాగలరని నిరూపించి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిన వాల్మీకి మహర్షి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని జీవితంలో ముందుకు సాగాలని రామాయణం స్ఫూర్తితో కుటుంబ మానవతా విలువలను పెంపొందించుకుని ధర్మబద్ధంగా జీవించాలని సూచించారు. ఈకార్యక్రమంలో ఏ.ఓ శ్రీనివాసరావు, ఎస్బి సిఐ నారాయణ, అడ్మిన్ ఆర్.ఐ మౌలుద్దీన్, వెల్ఫేర్ ఆర్ఐ శ్రీనివాస రెడ్డి, ఇతర పోలీస్ అధికారులు. సిబ్బంది పాల్గొన్నారు.

# గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**నూజెండ్ల, అక్టోబర్17, ప్రభాతవార్త:** మండలంలోని జంగాలపల్లి, త్రిపురాపురం, మారెళ్లవారిపాలెం, అప్పాపురం గ్రామాల్లో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఉపాధి పథకం ద్వారా పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన కార్యక్రమం గురువారం నిర్వ హించారు. ఎంపిడివో ఉమా దేవి, ఆయా గ్రామాలకు చెందిన సర్పంచ్‌లు చిన్న వెంకటేశ్వర్లు, బ్రహ్మారెడ్డి, రవీ ంద్ర, ఇంఛార్జి ఈవోపిఆర్డి ప్రభాకర్‌రావు, ఏపీవో ఆంజనేయులు, పంచాయితీ ఏఈ అల్లాభక్షు, కార్యదర్శులు వెంకటేశ్వర్లు, సందీప్ శాండిల్, చెన్నారావు, మల్లికార్జునరావు, జానీబాష, పంచాయితీ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# కవిగా వాల్మీకి మహర్షి చరిత్రలో చిరస్థాయిగా నిలిచిన వ్యక్తి

**బాపట్ల, అక్టోబర్17, ప్రభాతవార్త:** భారత దేశంలోనే సంస్కృతంలో పద్యాలు రాసిన తొలి కవిగా వాల్మీకి చరిత్రలో చిరస్థాయిగా నిలిచారని జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్ తెలిపారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లో వాల్మీకి మహర్షి జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రామాయణంతో దేశానికి గొప్ప కావ్యాన్ని రచించిన ఆ ఘనత మహా ఋషి వాల్మీకికే దక్కుతుందన్నారు. వేటగాడైన వాల్మీకి మహా ఋషిగా మారిన తదుపరి భక్తిభావంలో మునిగిపోయారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవో ఫి గ్లోరియా, బీసీ సంక్షేమ శాఖ అధికారిని శివలీల, సిపిఓ శ్రీనివాసులు, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# చెత్త సంపద కేంద్రాలు ఏర్పాటుతో కాలుష్యాన్ని నియంత్రించగలం : బాపట్ల జిల్లా కలెక్టర్

**బాపట్ల, అక్టోబర్17, ప్రభాతవార్త:** చెత్త సంపద కేంద్రాలు ఏర్పాటుతో కాలుష్యాన్ని నియంత్రించగలమని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి అన్నారు. గురువారం స్థానిక కలెక్టరేట్‌లో అధికారుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బాపట్ల జిల్లాలోని నాలుగు పట్టణాలలో 9ప్లాంటు ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. బాపట్ల, చీరాల మున్సిపాలిటీలలో ఒక్కొక్క ప్లాంట్ ఏర్పాటుకు ప్రభుత్వ భూమి అందుబాటులో ఉందన్నారు.. మిగిలిన ఏడు కేంద్రాలకు 14.82 ఎకరాల భూమి అవసరమన్నారు. బాపట్ల పట్టణంలో రెండు ప్లాంట్లకు 3.50 ఎకరాల భూమిని సేకరించాలన్నారు. చీరాల పట్టణంలో ఒక ప్లాంట్ ఏర్పాటు కొరకు రెండు ఎకరాలు, రెపల్లెలో రెండు ప్లాంట్ల కొరకు 4.89ఎకరాల భూమి సేకరించాలన్నారు. చెత్త సంపద కేంద్రాల ఏర్పాటుతో పర్యావరణాన్ని పరిశుభ్రంగా ఉంచవచ్చన్నారు. ఇందుకు అవసరమైన భూమిని సేకరించాలని అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు. ఈ సమావేశంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఆర్డీవో పి గ్లోరియా, మున్సిపల్ కమీషనర్, భూ సేకరణ విభాగం పర్యవేక్షకులు పాల్గొన్నారు.



# రైతులు ముందస్తు ప్రణాళికతో రైతు యాజమాన్య పద్ధతులు పాటించాలి

**బాపట్ల, అక్టోబర్17, ప్రభాతవార్త:** రైతులు ముందస్తు ప్రణాళికతో రైతు యాజమాన్య పద్ధతులు పాటించాలని ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం విస్తరణ సంచాలకులు డా జి శివన్నారాయణ అన్నారు. గురువారం ఆచార్య ఎన్‌జి రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం బాపట్ల ఏరువాక కేంద్రం కార్యాలయాన్ని సందర్శించిన ఆయన వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూల మాలలతో ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన ఈ సంవత్సరం కార్యాలయ కార్యాచరణ గురించి తగు సూచనలు చేశారు. అనంతరం ఆయన జమ్ములపాలెంలో వరి పోలాలని సందర్శించి రైతులకు తగు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రైతులు ముందసునత ప్రణాళికతో రైతు యాజమాన్య పద్ధతులు పాటించటం ద్వారా దిగుబడులు పెంచవచ్చని అన్నారు. కార్యక్రమంలో ఏరువాక కేంద్ర కో ఆర్డినేటర్ డా బాల మురళీధర్ నాయక్, ఏరువాక కేంద్ర విస్తరణ విభాగ సైంటిస్ట్ డా ఎం ఉష, రాజేష్, రైతులు, తదితరులు పాల్గొన్నారు.



# నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా చేస్తాం: ఎమ్మెల్యే జీవీ

**వినుకొండ, అక్టోబర్17, ప్రభాతవార్త:** వినుకొండ నియోజకవర్గాన్ని అన్ని విధాలుగా అభివృద్ధి చేసి అగ్రగామిగా చేస్తామని ఎమ్మెల్యే జీ.వీ ఆంజనేయులు అన్నారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మండలంలోని ఏనుగుపాలెం, పిట్టంబండ గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావుతో కలిసి గురువారం శంకుస్థాపనలు చేశారు. ఏనుగుపాలెంలో రూ. 14లక్షలతో సీసీ రోడ్లు, డ్రైన్లు నిర్మాణాలు చేసేందుకు పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జీ.వీ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం వచ్చిన నాలుగు నెలల్లోనే రూ. 4,500 కోట్లుతో అభివృద్ధి పనులు చేపట్టామని పేర్కొన్నారు. వ్యవసాయ, పారిశ్రామిక రంగాలతో పాటు ప్రతి రంగాన్ని అభివృద్ధి చేసేందుకు, యువతకు పెద్ద ఎత్తున ఉపాధి, ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్‌లు నిరంతరం పని చేస్తున్నారన్నారు. జగన్‌రెడ్డి అరాచక పాలనలో గ్రామాల్లో ఒక్క రోడ్డు అయినా వేశారా అని ప్రశ్నించారు. కూటమి పాలన పట్ల ప్రజలు సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని దీన్ని ఓర్వలేని మాజీ సీఎం జగన్ తప్పుడు ఆరోపణలు, విమర్శలు చేస్తున్నారని పద్ధతి మార్చుకోవాలని హితవు పలికారు. కార్యక్రమంలో జనసేన నాయకులు నిశ్శంకరావు శ్రీనివాసరావు, తెదేపా మండల అధ్యక్షులు మాదినేని ఆంజనేయులు, నాయకులు మక్కెన కొండలు, రామబ్రహ్మం, కృష్ణారెడ్డి, వీరగంధం ఆనంద్, మాదల చిరంజీవి, అంజిరెడ్డి, కానాల వెంకటేశ్వరరెడ్డి, గోవిందరాజులు తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా వాల్మీకి మహర్షి జయంతి

**ఈపూరు, అక్టోబర్17, ప్రభాతవార్త:** మండలకేంద్రమైన ఈపూరు గ్రంథాలయం శాఖ నందు వాల్మీకి మహర్షి జయంతి గురువారం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారి వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూలమాలలు వేశారు. రామాయణం గొప్పతనం, మహర్షి వాల్మీకి గొప్పతనం గురించి తెలియజేశారు.




# రోగికి రక్తదానం చేసిన యువకుడు

**వినుకొండ, అక్టోబర్17, ప్రభాతవార్త:** పట్టణంలోని ఓ ప్రవేటు వైద్యశాల నందు కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న మహిళకు అత్యవసరంగా రక్తం అవసరం అవడంతో మానవ సేవాసమితి సభ్యులు, విద్యార్థి నాయకుడు చందు రక్తదానం చేశారు. సేవాసమితి అధ్యక్షులు పి.వి సురేష్‌బాబు స్ఫూర్తితో ఇటువంటి రక్తదాన కార్యక్రమంలో పాల్గొనడం జరిగిందని చందు తెలిపారు. ఆపదలో ఉన్న వారికి రక్తదానం చేయడం ద్వారా ప్రాణాలు కాపాడిన వారు అవుతామని పి.వి సురేష్‌బాబు పేర్కొన్నారు.




# గోపాళంవారిపాలెంలో ఆర్అండ్‌బి రహదారి నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ప్రత్తిపాటి

**చిలకలూరిపేటరూరల్, అక్టోబర్17, ప్రభాతవార్త:** ఎన్నికల్లో 151నుంచి 11 సీట్లకు పడేసినా చేసిన తప్పులు తెలుసుకోని జగన్, వైకాపా నాయకులు అధికారులపై బ్లాక్‌మెయిల్ రాజకీయాలను దిగుతున్నారని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు ధ్వజమెత్తారు. త్వరలో ఎన్నికలంటూ కలలలో విహరిస్తూ అదే బూచితో దొంగ దారుల్లో అధికారులను లొంగదీసుకోవాలని చూస్తున్నారని మండిపడ్డారు. పల్లెపండుగ కార్యక్రమంలో బాగంగా మండలంలోని గోపాళంవారిపాలెం గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు గురువారం ప్రత్తిపాటి శంకుస్థాపన చేశారు. కోటి రూపాయిలతో 4కిలోమీటర్ల మేర ఆర్అండ్‌బి రహదారి నిర్మాణానికి భూమి పూజ చేశారు. రూ15లక్షలతో నిర్మించే సిసి రహదారులు, డ్రైన్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి శిలాఫలకాలను ఆవిష్కరించారు. జగన్‌రెడ్డి కొద్ది రోజులుగా కూటమి ప్రభుత్వంపై చేస్తున్న విమర్శలు, త్వరలో ఎన్నికలు, మళ్లీ గెలుస్తామంటూ చేస్తున్న వ్యాఖ్యలపై ప్రత్తిపాటి తీవ్రంగా స్పందించారు. ఎన్నికలు ఎప్పుడు వచ్చినా మళ్లీ గెలిచేది కూటమి ప్రభుత్వం మాత్రమే అని ప్రత్తిపాటి తెలిపారు. ముఖ్యమంత్రిగా ఐదేళ్లలో జగన్ రాష్ట్రానికి చేసిన నష్టం, గాయలు, వాటిని సరిదిద్దటానికి ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న ప్రయత్నాలను ప్రజలందరూ గమనిస్తున్నారని ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షలు దేవినేని శంకరరావు, మండల టిడిపి అధ్యక్షులు జవ్వాజి మదన్‌మోహన్, గోపాళంవారి పాలెం గ్రామ పార్టీ నాయకులు చిన్నం రవికుమార్, గోపాళం సాగర్, గోరంట్ల హనుమయ్య, గ్రామ సర్పంచ్ జె జతిన్‌దేవ్ తదితరులు పాల్గొన్నారు.



# దేవాలయ భూమిలో కార్యాలయాల నిర్మాణాలపై విచారణ

**రెంటచింతల, అక్టోబరు 17 ప్రభాతవార్త:** మండలంలోని మంచికల్లు గ్రామంలో సీతారామాంజనేయస్వామి ఆలయ భూముల్లో వివిధ ప్రభుత్వ కార్యాలయాలను నిర్మించి ఆలయానికి ఎటువంటి నష్టపరిహారం చెల్లించలేదని గ్రామానికి చెందిన ఢీకొండ అచ్చయ్య దేవాదాయ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో సత్తెనపల్లి దేవాదాయ ఇన్‌స్పెక్టర్ వి.లీలావతి గురువారం గ్రామాన్ని సందర్శించి భూములను, నిర్మాణాలను పరిశీలించారు. సర్వే నెంబరు 203లో 1.74 సెంట్లుండగా అందులో 3 సెంట్లలో ఆర్బీకే, 4 సెంట్లలో విలేజ్ హెల్త్ క్లినిక్, 7.50 సెంట్లలో సహకార సంఘానికి సంబంధించి గోడౌన్‌ను నిర్మించారు. లక్షల విలువైన స్థలంలో ప్రభుత్వ భవనాలు నిర్మించినప్పటికీ నష్టపరిహారం చెల్లించకుండా ఆలయ బాగోగులను చూడటం లేదని రాతపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఈ క్రమంలో అధికారులు రంగప్రవేశం చేసి వివరాలను సేకరించామని సమగ్ర నివేదికను ఉన్నతాధికారులకు సమర్పిస్తామని ఇన్‌స్పెక్టర్ లీలావతి చెప్పారు. ఆమె వెంట ఈవో గాదె రామిరెడ్డి తదితరులు ఉన్నారు.




**హుండీల ఆదాయం రూ.42613:** రెంటచింతలలోని శివాలయం హుండీ ఆదాయం రూ.4894, కృష్ణానది ఒడ్డున గల సత్రశాల శ్రీగంగా భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి వార్ల హుండీ ఆదాయం రూ.42,613 వచ్చినట్లు ఈఓ రామిరెడ్డి చెప్పారు. గురువారం లెక్కింపు జరిపినట్లు పేర్కొన్నారు.

# సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ

**దుర్గి, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా గురువారం రూ.20లక్షలతో సిసి రోడ్ల నిర్మాణానికి భూమిపూజ చేశారు. రూ.5లక్షలతో నెహ్రునగర్‌తండా, రూ.10లక్షలతో కంచరకుంట, రూ.5లక్షలతో మంగాపురం తండాలలో జాతీయ గ్రామీణ ఉపాధిహామి పథకం నిధులతో సిసి రోడ్లు, సిసి డ్రైన్లను ఏరా ్పటు చేయనున్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ దుగ్గెంపూడి జానకిరామయ్య, జెడ్పిటిసి సభ్యులు శెట్టిపల్లి యలమంద, జనసేన మండల కన్వీనర్ తోటకూర శ్రీనివాసరావు, రుద్రాలరవి, ఎవో శివ ప్రసాద్, ఎపివో గంగనబోయిన చిన్నవెంకటేశ్వర్లు, ఎఈ హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



# నేడు మాచర్లలో జిల్లా అర్చక సేవా సంఘ నూతన కార్యవర్గం ఎన్నిక

**రెంటచింతల, అక్టోబరు 17 ప్రభాతవార్త:** పల్నాడు జిల్లా అర్చక సేవా సంఘం సమావేశం నేడు మాచర్లలోని కోదండ రామాలయంలో నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షులు చిట్యాల మల్లికార్జునశర్మ చెప్పారు. గురువారం రెంటచింతల శ్రీవేణుగోపాలస్వామి ఆలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సమావేశంలో జిల్లా నూతన కార్యవర్గం ఎన్నిక ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర అధ్యక్షులు నారాయణం వేణుగోపాల్, జంధ్యాల వెంకట రామలింగశాస్త్రి హాజరవుతారన్నారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర అర్చక సేవా సంఘం నేతలు గొట్టిపాళ్ల కృష్ణమాచార్యులు, వడ్డమాను రమణాచార్యులు తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసం గ్రామసభలు

**దుర్గి, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** రీ సర్వే సమయంలో ఉత్పన్నమైన భూ సమస్యల పరిష్కారం కోసం 18వ తేదీ శుక్రవారం, 19వ తేదీ శనివారం గ్రామసభలు నిర్వహిస్తున్నట్లు తహశీల్దారు ఫణీంద్రకుమార్ తెలిపారు. శనివారం రీసర్వే జరిగిన ధర్మవరంలో ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు గ్రామ సచివాలయంలో శనివారం రీసర్వే జరిగిన దారివేములలో శనివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు శ్యాంరాజుపురం పంచాయితీ కార్యాలయంలో గ్రామసభలు జరుగుతాయన్నారు. భూ సమస్యలున్నవారు ధరఖాస్తు చేసుకొని సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. గ్రామసభలలో దాఖలు పరుచుకున్న అర్జీలు నిరీ ్ణత కాలపరిమితిలో పరిష్కరించబడతాయన్నారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తహశీల్దారు కోరారు.

# ఔట్‌సోర్సింగ్ కార్మికులకు సాధరణ సేలవలు అమలు చేయాలి

**గుంటూరు విద్య, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** నగరపాలక సంస్థలో నూతనంగా బాధ్యతలు చేపట్టిన సూపరింటెండెంట్ ఇంజనీర్ కొడాలి నాగమల్లేశ్వరరావు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమున్సిపల్ ఇంజనీరింగ్-టౌన్ ప్లానింగ్ అండ్ శానిటేషన వర్కర్స్ ట్రేడ్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు ఈదులమూడి మధుబాబు ఆధ్వర్యంలో ఆ యూనియన్ నగర కమిటీ సభ్యులు కలవడం జరిగింది. ఈ సందర్భంగా మధుబాబు మాట్లాడుతూ నగరపాలక సంస్థలో పారిశుద్య విభాగంలో విధులు నిర్వహిస్తున్న ఔట్‌సోర్సింగ్ కార్మికులకు గత కొంతకాలంగా సంవత్సరానికి 15రోజుల క్యాజువల్ లీవ్ అమలు చేస్తున్నారని, జివోఆర్‌టి నెంబర్ 39ప్రకారం మహిళా కార్మికులకు ఈ 15రోజుల క్యాజువల్‌లీవులు కాకుండా అదనంగా 5రోజులు క్యాజువల్ లీవ్‌లు అమలు చేస్తున్నారని కానీ ఇంజనీరింగ్ విభాగంలో పనిచేస్తున్న 1060 మంది ఔట్‌సోర్సింగ్ కార్మికులకు ఈ క్యాజువల్ లీవులు అమలు చేయకపోవడం దురదృష్టకరమని ఎస్‌ఈ దృష్టికి తీసుకొచ్చారు. సమస్యను పరిష్కరించి ఇంజనీరింగ్ విభాగంలోని ఔట్‌సోర్సింగ్ కార్మికులందరికీ ఈ లీవులు అమలయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. మహిళా కార్మికులకు 15రోజులతోపాటు అదనంగా 5రోజులు సెలవులు ఇచ్చే విధంగా తగు ఆదేశాలు జారీ చేయాలని కోరారు. కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రటరీ రాయపూడి కోటిబాబు, ట్రెజరర్ నాకిపోగు సుమన్, జాయింట్ సెక్రటరీ వేపూరి రవిశంకర్, వర్కింగ్ ప్రెసిడెంట్ గాలి యేసుబాబు, కమిటీ సభ్యులు నాగేశ్వరరావు, నరేష్ తదితరులు పాల్గొన్నారు.



# మందకృష్ణ మాదిగపై అనుచిత వ్యాఖ్యలు తగదు

## -స్వర్ణాంధ్ర ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు

**గుంటూరు విద్య, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** ఎమ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ పై అనుచిత వ్యాఖ్యలు తగదని స్వర్ణాంధ్ర ఎ మ్మార్పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు. ఇటీవల కాకినాడ లో జరిగిన ఒక సమావేశంలో మహాసేన నాయకులు రాజేష్ మందకృష్ణమాదిగ పై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణపై పెద్దఎత్తున ఎమ్మార్పి ్పఎస్ నుంచి నిరసనలు వ్యక్తం అవుతున్నాయని, ఈ తరహా అనుచిత వ్యాఖ్యల పోకడలు మంచిదికాదని, మహాసేన రాజేష్‌కు యేసు బాబు మాదిగ హితవు పలికారు. ఒక సామాజిక వర్గంపై మరోక సామాజికవర్గం నాయకులు అనుచితమైన వ్యాఖ్యలు చేయడం వలన ఘర్షణ వాతావరణం ఏర ్పడతాయని తద్వారా శాంతి భద్రతలకు విఘాతం కలిగే అవకాశాలు ఉంటాయని, నాయకులు ఇవి గమనించుకొని శాంతి, సౌభ్రాతృత్వ వాతావరణాల మధ్య విమర్శలు సముచితమైన రీతిలో చేసుకుంటే ఎవరికి ఎలాంటి ఇబ్బందులు ఉండవని ఏసుబాబు మాదిగ పేర్కొన్నారు. మహాసేన రాజేష్ మంద కృష్ణ మాదిగ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే మాదిగ సోదరులం ఊరుకోమని, రాజేష్ ఇది గమనించాలని ఏసుబాబు మాదిగ సూచించారు. ఈ కార్యక్రమంలో స్వర్ణాంధ్ర ఎమ్మార్పి ్పఎస్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జీ మక్కెన ప్రభాకర్, సిటీ అధ్యక్షుడు సుబ్బయ్య తదితరులు పాల్గొన్నారు.

# జీవాలకు నట్టల నివారణ మందుల పంపిణీ

**దుర్గి, అక్టోబర్ 17, ప్రభాతవార్త :** ముటుకూరు పశువైద్యశాల ఆధ్వర్యంలో జీవాలకు నట్టల నివారణ మందులను గురువారం పంపిణీ చేశారు. మండల పరిషత్ అధ్యక్షులు ఏచూరి సునీతాసాయిశంకర్, గ్రామ సర్పంచ్ దొండపాటి చెన్నయ్య చేతులమీదుగా గొర్రెలు, మేకలకు నట్టల నివారణ మందులను పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పశువైదా ్యధికారి డాక్టర్ వై.నాగవల్లి నట్టల నివారణ మందులు క్రమం తప్పకుండా జీవాలకు వేయిస్తే కలిగే ఉపయోగాలను వివరించారు.



# ఇంజనీరింగ్ విద్యార్థికి రూ5వేలు ఆర్థిక సహాయం

చిలకలూరిపేట, అక్టోబర్17, ప్రభాతవార్త: చిలకలూరిపేట ఇన్నర్‌వీల్ క్లబ్ ఆధ్వర్యంలో ఇంజనీరింగ్ విద్యార్థి సాయిగణేష్‌కు గురువారం క్లబ్ అధ్యక్షురాలు గట్టు సరోజని రూ5వేలు ఆర్థిక సహాయాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ డైరక్టర్లు తియ్యగూర రమాదేవి, దయామయి తదితరులు పాల్గొన్నారు.



# 31వ వార్డులో పలు సమస్యలపై కమీషనర్‌కు వినతిపత్రం అందజేత

**చిలకలూరిపేట, అక్టోబర్17, ప్రభాతవార్త:** పట్టణంలోని పురుషోత్తమపట్నం 31వ వార్డులోని పలు సమస్యలపై మున్సిపల్ కమీషనర్‌ను గురువారం నియోజకవర్గ జనసేన సమన్వయకర్త తోట రాజారమేష్ కలసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బైపాస్ రోడ్డులోగల స్మశాన వాటికలో జంగిల్ క్లియరెన్స్ చేయించవలసిదిగా, పిండ ప్రధాన కార్యక్రమాలు చేసుకోనుటకు షెడ్, బోరింగ్‌ను ఏర్పాటు చేయించవలసిదిగా, స్మశాన వాటికకు వెళ్లేదారిని సిసి రోడ్డు నిర్మించవలసినదిగా కోరారు. ఈ కార్యక్రమంలో వార్డు ప్రజలు, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు



# ఈ నెల 19వ తేదిన ప్రత్తిపాటి గార్డెన్స్‌లో మెగా జాబ్‌మేళా

**చిలకలూరిపేట, అక్టోబర్17, ప్రభాతవార్త:** నియోజకవర్గ పరిధిలోని చిలకలూరిపేట పట్టణం, నాదెండ్ల, యడ్లపాడు, చిలకలూరిపేట మండలాలలోని విద్యార్థులు, యువతకోసం ఈనెల 19వ తేది, శనివారం పట్టణంలోని ప్రత్తిపాటి గార్డెన్స్‌లో మెగా జాబ్‌మేళాను నిర్వహించనున్నట్లు స్థానిక శాసనసభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు గురువారం తెలిపారు. ఈ జాబ్‌మేళాలో 30కి పైగా కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు చేసి 1000 మందికిపైగా యువతకు ఉద్యోగాలు ఇవ్వనున్నారు. 2016-24 మధ్య 10వతరగతి, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, బి టెక్, యంటెక్, అన్ని డిగ్రి, పిజి, ఫార్మా కోర్సులు చేసినవారంతా అర్హులేనని తెలిపారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గంలో ఉన్న నిరుద్యోగ యవత వినియోగించు కోవలసినదిగా ఆయన కోరారు.

# శారదా మునిసిపల్ పాఠశాల గంథాలయానికి, బీరువా, విద్యార్థినికి రూ30వేలు ఆర్థిక సహాయం అందజేత

**చిలకలూరిపేట, అక్టోబర్17, ప్రభాతవార్త:** పట్టణంలోని శారదా మున్సిపల్ ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు చెందిన లైబ్రరీకి రూ20వేలు విలువచేసే బీరువాను, పారా మెడికల్ కోర్సు చదువుతున్న విద్యార్థిని పి బిందు అనితకు రూ30వేలు ఆర్థిక సహాయాన్ని చిలకలూరిపేట రోటరిక్లబ్ మాజీ అధ్యక్షులు, రోటరి డైరక్టర్ కాపు వెంకట్రావు గురువారం అందచేశారు. గురువారం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నార్నె విజయశ్రీ, ఉపాధ్యాయులకు ఈ బీరువాను వెంకట్రావు అందచేశారు. అదే విధంగా వివేకానంద సేవాసమితి అధ్వర్యంలో అధ్యక్షులు వివి సత్యనారాయణ పాఠశాలలో చదువుతున్న విద్యారిని, విద్యార్థులకు నోట్ పుస్తకాలు అందచేశారు. ఈ కార్యక్రమంలో చిలకలూరిపేట రోటరిక్లబ్ డైరక్టర్లు దండా గోపి, తోటకూర వెంకటనారాయణ, ఆలేటి ప్రసాదరావు, గల్లా సాంబశివరావు, కె సాంబయ్య, వివేకానంద సేవాసమితి సభ్యులు, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



MN 7 PAGE-GNTv:MN 7 PAGE-GNTv 01/01/01 10:14 AM Page 1



# సర్వసభ్య సమావేశంలో సమస్యల వెల్లువ

**వెల్దుర్తి, అక్టోబరు 17 ప్రభాతవార్త:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో గురువారం జరిగిన సర్వసభ్య సమావేశంలో సమస్యలు వెల్లువెత్తాయి. ఈ సమావేశానికి పలు శాఖల అధికారులు



గైర్హాజరయ్యారు. మండల పరిధిలోని పలు పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరకు తీవ్ర ఇబ్బందులు విద్యార్థులు ఎదుర్కొంటున్నారని, క్షేత్రస్థాయిలో అధికారులు, నాయకులు పరిస్థితులు చక్కదిద్దడానికి ప్రయత్నం చేయాలని విద్యాశాఖ అధికారి పూర్ణ కోరారు. అలాగే మధ్యాహ్న భోజన పథకం బియ్యం కూడా సక్రమంగా రవాణా కావడం లేదని, దీనివల్ల మధ్యాహ్న భోజన పథకాన్ని అమలు చేయడం కష్టంగా ఉందన్నారు. సమావేశానికి హాజరైన పలువురు పంచాయతీ సర్పంచులు ఎంపీటీసీలు తమ సమస్యలను అధికారుల ముందు ఉంచారు. ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బాబునాయక్ మాట్లాడుతూ త్వరలోనే మండలానికి జలశక్తి మిషన్ ద్వారా ఇంటింటికి కుళాయి ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు చర్యలు తీసుకుంటున్నట్లు అన్ని గ్రామాల నుంచి వాటర్ శాంపిల్స్ సేకరించి ముందు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నామన్నారు. అంగన్‌వాడీ కేంద్రాలకు వచ్చే పౌష్టికాహారం గుడ్లు పక్కదారి పడుతున్నాయని విలేకరులు అడిగిన ప్రశ్నకు సంబంధిత అధికారి దుర్గ సమస్య ఎక్కడైనా ఉంటే దానిని పరిష్కరించి బాధ్యులైన వారిని శిక్షిస్తామన్నారు. ఉపాధిహామీ పథకంలో సుమారు 5.50 లక్షల పనిదినాలకు కేవలం 1.60 లక్షల పనిదినాలు మాత్రమే పూర్తయినట్లు తెలుస్తోంది. మిగిలిన నాలుగు లక్షల పైచిలుకు రోజులు కేవలం అయిదు నెలల్లోనే పూర్తి చేయాల్సిన అవసరం ఉంది. మరి దీనిపై ఉపాధిహామీ అధికారులు ఎలా ముందుకు వెళ్తారో వారికే తెలియాలి. పారిశుధ్య పనులపై, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తీసుకునే చర్యలపై సమావేశంలో చర్చ జరిగింది. హౌసింగ్, పంచాయ తీరాజ్, తదితర శాఖల అధికారులు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఇన్‌ఛార్జి తహశీల్దారు బాష, ఎంపీడీఓ ప్రసాదరావు, ఎంపీపీ సంజీవరెడ్డి, వైఎస్ ఎంపీపీ గోపాల్, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ బాబునాయక్, డాక్టర్లు, సంబంధించిన శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు

**మాచర్ల, అక్టోబరు 17 ప్రభాతవార్త:** పట్టణంలోని మున్సిపల్ కార్యాలయంలో వాల్మీకి జయంతి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్



ఛైర్మన్ పోలూరి నరసింహారావు మాట్లాడుతూ రాముడి చరిత్రను రామాయణంగా అక్షరీకరించిన ఘనుడు వాల్మీకి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనవెంట మున్సిపల్ కమిషనర్ డి.వేణుబాబు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# తహశీల్దార్‌గా ఎండి జియావుల్ హక్

**పొన్నూరు, అక్టోబరు 17,ప్రభాతవార్త:** పొన్నూరు మండల తహశీల్దార్‌గా ఎండి జియావుల్ హక్ గురువారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. ఇటీవల జరిగిన సాధారణ బదిలీలలో భాగంగా పల్నాడు జిల్లా మాచర్ల తహశీల్దార్‌గా పనిచేస్తూ ఇక్కడి వచ్చారు. ఈయన సాధారణ ఎన్నికల సందర్భంగా ప్రకాశం జిల్లా



పొదిలి తహశీల్దార్‌గా పనిచేశారు. అనంతరం మాచర్లకు వచ్చారు. గతంలో ఈయన క్రోసూరు తహశీల్దార్‌గా విధులు నిర్వహించారు. ఈ సందర్భంగా జియావుల్ హక్ మాట్లాడుతూ వివిధ సమస్యలపై కార్యాలయానికి వచ్చేవారి సమస్యలు తెలుసుకొని సత్వరమే పరిష్కరించేవిధంగా కృషి చేస్తానన్నారు. మండలంపై పూర్తిగా అవగాహన పెంచుకొని భూ సమస్యలు, తదితర సమస్యలను పరిష్కరిస్తానన్నారు. ప్రజలు, రైతులు సహకరించాలని కోరారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన జియావుల్ హక్‌ను కార్యాలయ సూపరింటెండెంట్ కుంచకర రాజా రమేష్ మోహన్, మండల తహశీల్దార్ అడపాల సత్యనారాయణ, మండల రెవన్యూ ఇన్‌స్పెక్టర్ మొగసాటి శ్రీనివాస్, మండల సహాయ గణాంకాధికారి నల్లాని ప్రసాద్, వీఆర్వోలు, కార్యాలయ సిబ్బంది అభినందించారు.

# వర్షపు నీరు నిల్వలేకుండా చూసుకోవాలి

## -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, అక్టోబరు 17,ప్రభాతవార్త:** వర్షపునీరు నిల్వలేకుండా చూసుకోవాలని, తద్వారా వ్యాధుల బారి నుంచి తప్పించుకోవచ్చని



మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు సూచించారు. గురువారం ఆయన పట్టణంలోని పలు వార్డుల్లోనూ, నిడుబ్రోలు టిడ్కో గృహాల సముదాయాన్ని సందర్శించి ప్రజలతో మాట్లాడారు. ఇటీవల కురిసిన వర్షాలకు వర్షపునీరు కుంతల్లో నిలిచి ఉంటుందని, ఇంటి పరిసరాలలో నీరు నిల్వలేకుండా చూసుకోవాలన్నారు. నీరు నిల్వ ఉన్నట్లయితే దోమలు వృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. రోడ్లవెంట, మురుగు కుంతల్లో నీరు నిల్వ ఉన్నట్లయితే వాటిని బయటకు పంపే విధంగా పారిశుధ్య కార్మికులు ప్రయత్నం చేయాలన్నారు. అవసరమైన చోట సున్నం, బ్లీచింగ్ పిచికారి చేయాలని సూచించారు. ప్రస్తుతం వర్షాలు కురుస్తున్నందున ప్రజలు కాచి చల్లార్చిన నీటిని తాగాలని కోరారు. కమిషనర్ వెంట మునిసిపల్ సిబ్బంది ఉన్నారు.

# రాష్ట్రస్థాయి పోటీలకు బాలికల ఎంపిక

**సత్తెనపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** మహాత్మా జ్యోతిరావుపూలే ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాల బాలికలు క్రీడల్లో మంచి ప్రతిభ చూపారు. రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థినులు ఎంపికయ్యారు. అండర్-14 విభాగంలో కె.గీతిక, పి.గాయత్రి ఎంపికైన వారిలో ఉన్నారు. అండర్-17 విభాగంలో ఎన్.నాగలక్ష్మి, కె.ప్రశాంతి ఎంపిక య్యారు. సీనియర్ విభాగంలో ఎం.అమూల్య, ఎ.మానస, ఎస్.సునీత ఎంపికైన వారిలోఉన్నారు. ఎంపికైన విద్యార్థులు ఈ నెల 22,23 తేదీలలో శ్రీకాకుళంలో జరిగే రాష్ట్రస్థాయి



పోటీలలో పాల్గొంటారని హెచ్‌ఎం మునిరత్నం, ఉపాధ్యాయులు రాజారెడ్డి, పీడి కె.ఎస్.నాగ శశికళ లు తెలియజేశారు.

# ఏపి పురోహిత బ్రాహ్మణ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కౌసిక ప్రసాద్

**అమరావతి, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** ఏపి పురోహిత బ్రాహ్మణ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా కౌసిక ప్రసాద్ ఎంపికయ్యారు. అమరావతి పట్టణ వాస్తవ్యులు ప్రసాద్‌కు ఈ సందర్భంగా బిజెపి జిల్లా కార్యదర్శి కోలా వెంకటేశ్వరరావు శుభాకాంక్షలు తెలియజేశారు. హిందూ ధర్మాన్ని నిలబెడుతూ హిందూజాతిని సన్మార్గంలో నడిపించే బాధ్యత పురోహితులపై ఉంటుందన్నారు. రాష్ట్ర ఉపాధ్యక్షునిగా ఎంపికైన ప్రసాద్‌కు అమరావతి గ్రామానికి చెందిన ప్రముఖులు శుభాకాంక్షలు తెలియజేశారు.



# నూతన వధూవరులకు శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే కన్నా

**సత్తెనపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** నూతన వధూవరులకు ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ గురువారం శుభాకాంక్షలు తెలియజేశారు. సత్తెనపల్లి రూరల్ మండలంలోని భీమవరం గ్రామంలో తోరాటి వారి సత్యనారాయణ స్వామి వ్రతానికి ఆయన హాజరయ్యారు. నూతన వధూవరులు ప్రసన్న - వైష్ణవి దుర్గాలను ఈ



సందర్భంగా కన్నా ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ వెంట పార్టీ రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, మండల, పట్టణ నాయకులు ఉన్నారు.

# వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శనీయం : పల్నాడు జిల్లా కలెక్టర్ పి.అరుణ్‌బాబు

**నరసరావుపేట, అక్టోబరు 17 ప్రభాతవార్త :** రామాయణాన్ని అద్భుతంగా లోకానికి పరిచయం చేసిన వాల్మీకి మహర్షి జీవితం ఆదర్శ నీయమని, వారి అడుగుజాడల్లో ప్రతి ఒక్కరు నడవాలని జిల్లా కలెక్టర్ పి అరుణ్‌బాబు అన్నారు. గురువారం కలెక్టరేట్‌లోని హాల్లో జరిగిన కార్యక్రమంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి తెలిపారు. ప్రతి ఏడాది వాల్మీకి జయంతి ఉత్సవాలను రాష్ట్ర పండుగగా జరుపుకుంటామన్నారు. రామాయణ రచన ద్వారా సీతారాముల సద్గుణాలను , వారి ఆదర్శవంతమైన జీవితాలను వారు సమాజానికి అందించారని తెలిపారు. కుటుంబ విలువల నుండి ప్రజలకు అందించే మంచి పాలనా సూత్రాల వరకు ఎన్నో జీవన సూత్రలను మనకు అందించిన మహర్షికి అందరం రుణపడి ఉన్నామన్నారు. వారు 24వేల శ్లోకాలతో, ఏడు కాండములతో మానవళికి అద్భుతమైన రామాయణం కావ్యాన్ని అందించారన్నారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారని వాల్మీకి జీవితం చరిత్ర తెలుపుతుందన్నారు. ప్రతి ఒక్కరూ సమాజంలో ముఖ్యంగా యువత ఆదర్శంగా తీసుకుని స్ఫూర్తిగా తీసుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం కుల సంఘాల నాయకులు నుండి వినతి పత్రాలు స్వీకరించి వారి సమస్యలను పరిశీలించి చర్యలు తీసుకొంటామని ఈ సందర్భంగా కలెక్టర్ పి అరుణ్‌బాబు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో డిఆర్ఓ వినాయకం, వాల్మీకి సంఘం నాయకులు, విద్యార్ధిని విద్యార్థులు పాల్గొన్నారు.



# రొంపిచర్ల మండలంలో పల్లె పండుగ

**నరసరావుపేట, అక్టోబరు 17 ప్రభాతవార్త :** రొంపిచర్ల మండలంలో శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవిందబాబు ఆధ్వర్యంలో గురువారం పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించారు. మండలంలోని మాచవరం, కొత్తపల్లి, కర్లకుంట తదితర గ్రామాల్లో ఎమ్మెల్యే విస్తృతంగా పర్యటించారు.



ఆయా గ్రామాల్లోని పలు అభివృద్ది కార్యక్రమాలకు వారు శ్రీకారం చుట్టారు. గ్రామాలలో ఏర్పాటు చేసిన సభలలోఎమ్మెల్యే డా.అరవిందబాబు మాట్లాడారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, డిప్యూటీ సియం పవన్ కళ్యాణ్ పిలుపు మేరకునిర్వహిస్తున్న పల్లె పండుగ కార్యక్రమంతో గ్రామాలలో నిజమైన పండుగ వాతవారణం వచ్చిందన్నారు. గ్రామాలలో ఉన్న వారికి అవసరమైన సీసీ రోడ్లు, డ్రైన్లు, త్రాగునీరు వంటి మౌళిక సదుపాయాలకు పెద్ద పీఠ ఈ కార్యక్రమం వేస్తుందన్నారు. గ్రామ ప్రజల తీర్మానంమేరకు అభివృద్ధి పనులకు నిధుల కేటాయింపు జరుగుతుందన్నారు. సియం చంద్రబాబు నాయకత్వంలోని ప్రభుత్వం పల్లెల అభివృద్ధికి, పల్లె ప్రజల సంక్షేమానికి కట్టుబడి ఉంటుందని ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవిందబాబు అన్నారు. తొలుత ఆయా గ్రామాలలోఎమ్మెల్యే డా. చదలవాడకు గ్రామ నాయకులు, పార్టీ కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట కూటమి నాయకులు రంగిశెట్టి రామకృష్ణ, పులుకూరి జగ్గయ్య, మొండితోక రామారావు, శాఖమూరి రామూర్తి తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రతా పై జిల్లా ఎస్పీ సమీక్ష,క్షేత్రస్థాయి పరిశీలన

**నరసరావుపేట, అక్టోబరు 17 ప్రభాతవార్త :** రోడ్డు భద్రతాపై గురువారం జిల్లా ఎస్పి కె శ్రీనివాసరావు అధికారులతో సమీక్ష నిర్వహించారు. డిఎస్‌పి కె నాగేశ్వరరావు, ఇతర పోలీస్ అధికారులతో కలిసి క్షేత్ర స్థాయిలో పరిశీలన చేసారు. జిల్లా కేంద్రంగా ఉన్న పట్టణంశివారులోని ఎస్ఆర్ కెటి గేటు నుండి చిలకలూరిపేట హైవే వరకు ప్రమాద స్దలాలను గుర్తించి ఎస్పి సూచనలు చేసారు. వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలు



పాటించకపోవటం వలన ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నట్లు తెలిపారు. అదే విధంగా చిలకలూరిపేట నియోజకవర్గంలో పర్యటించి చెక్ పోస్టు, ఆర్టీసీ బస్టాండ్, అడ్డరోడ్డు, కొండ్రుపాడు, ఎన్ఆర్‌టి సెంటర్‌లలో హెచ్చరిక బోర్డులుఏర్పాటు చేయాలని ఆదేశాలు ఇచ్చారు. మైనర్లు వాహనాలపై తిరిగిన, యువత రాత్రి సమయాల్లో ద్విచక్రవాహనాలపై తిరిగిన చర్యలుతీసుకొంటామని ఎస్పి కె శ్రీనివాసరావు హెచ్చరించారు. సిఐలు బి సురేష్‌బాబు, పి రమేష్‌బాబు, బి సుబ్బనాయుడు, ఎస్ఐ అనిల్‌కు మార్‌లు కార్యక్రమంలో ఉన్నారు.

**ఎస్పీ కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి :** పల్నాడు జిల్లా ఎస్పీ కార్యాలయంలో గురువారం రామాయణాన్ని రచించన వాల్మీకి మహర్షి జయంతిని ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్ర పటానికి ఎస్పీ కె శ్రీనివాసరావు పూలమాలలు వేసినివాళి తెలిపారు. వారు కార్యక్రమంలో మాట్లాడుతూ కుటుంబ, మాన వతా విలువలు ప్రతిబింబించే రామాయణాన్ని రచించి వాల్మీకి యుగాలు గడిచిన చిరంజీవిగా ఉన్నారన్నారు. పవిత్రమైన ఆలోచనలను కలిగి ఉండి సన్మార్గంలో నడవడమే ప్రతి ఒక్కరు వాల్మీకి మహర్షికి ఇచ్చే నిజమైన నివాళి అని ఎస్పీ కె శ్రీనివాసరావు తెలిపారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ జెవి సంతోష్, ఆర్ఐ కృష్ణ తదితర అధికారులు పాల్గొన్నారు.

# యువతకు ఉపాధి కల్పన లక్ష్యంతో సిఎం చంద్రబాబు ప్రభుత్వం : కొమ్మాలపాటి

**నరసరావుపేట, అక్టోబరు 17 ప్రభాతవార్త :** రాష్ట్రంలోని యువతకు ఉపాధి కల్పన లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ప్రభుత్వం ముందుకు వెళ్తుందని పల్నాడు జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ అన్నారు. గురువారం స్దానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడారు. ఆర్ధికంగా పూర్తిగా ఇబ్బందుల్లో ఉన్న రాష్ట్రాన్ని ఏ విధంగా అభివృద్ధి వైపు తీసుకుని వెళ్లాలి అనే దానిపై పూర్తి స్దాయిలో కృషి జరుగుతుందన్నారు. మరో వైపు రాష్ట్రంలో పెట్టుబడులు సాధించి పరిశ్రమలు స్దాపించి యువతకు ఉద్యోగాలు కల్పించాలని సిఎం చంద్రబాబు చర్యలు తీసుకుంటున్నారని పేర్కొన్నారు. గత వైకాపా ప్రభుత్వం రాష్ట్రాన్ని 30ఏళ్ల వెనక్కి తీసుకు పోయిందని విమర్శించారు. వైకాపా ప్రభుత్వం రంగులకు రూ.3వేల కోట్లు, సరిహద్దు రాళ్ళకు రూ.7వందల కోట్లు దుబారా చేసిందనిప్రజల ధనం ఇష్టనుసారం దోపిడీ చేసారని తెలిపారు. చరిత్రలో ఏనాడు చూడని విధంగా నాలుగున్నర వేల కోట్లతో 30వేల అభివృద్ధిపనులు పల్లె పండుగ ద్వారా జరుగుతున్నట్లు తెలిపారు. సూపర్‌సిక్స్ హామీలలో ఒకటైన మూడు గ్యాస్ సిలిండర్లు దీపావళి కానుకగారానున్నాయని జిల్లా పార్టీ అధ్యక్షులు కొమ్మాలపాటి శ్రీధర్ తెలిపారు.



# బీరవల్లిపాయ గ్రామంలో పల్లె పండుగ

**రాజుపాలెం, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** పల్లె పండుగ కార్యక్రమాన్ని గురువారం ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ ఆదేశాల మేరకు బీరవల్లిపాయ గ్రామంలో నిర్వహించారు. ఎంపిడిఓ సత్యనారాయణ, ఈవోపి ఆర్‌డి పగడాల ముక్కంటి,



టిడిపి మండల అధ్యక్షులు పల్లపాటి పెద్దిరాజు, మాజీ అధ్యక్షులు అంచుల నరసింహారావు, సర్పంచ్ పసుపులేటి వెంకటస్వామి, పి.వెంకటేశ్వర్లు, పి.శ్రీనివాసరావు, పి.నాగేశ్వరరావు, తెలుగుదేశం, జనసేన నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. సి.సి.రోడ్డు శంఖుస్థాపన, మినీ గోకులం శంఖుస్థాపనలను నిర్వహించారు.

# ఫైబర్ వర్కర్ మృతి

**కారంపూడి, అక్టోబరు 17 ప్రభాతవార్త:** మండలంలోని సిటికేబుల్ వర్కర్ మృతి చెందిన సంఘటన గురువారం జరిగింది. భట్టువారిపల్లె గ్రామంలో కేబుల్ సమస్య ఉండటంతో దాచేపల్లి గ్రామానికి చెందిన జాలె శివనాగేశ్వరరావు (43) గ్రామానికి చెందిన జింకల రవిశంకరత్ కలిసి మరమ్మతుల కోసం విద్యుత్తు స్తంభానికి నిచ్చెనతో ఎక్కారు. కరెంట్ షాక్ తగిలి శివనాగేశ్వరరావు మృతి చెందాడు. దీంతో విద్యుత్తు సిబ్బంది, కేబుల్ వర్కరున్ల సంఘటనా స్థలానికి చేరుకున్నారు. శివనాగేశ్వరరావు తండ్రి సాంబశివరావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వాసు తెలిపారు.



# కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి

**అమృతలూరు, అక్టోబర్ 17, ప్రభాతవార్త:** గత వైసిపి ప్రభుత్వం రోడ్లు వేయకుండా ప్రజలను ఇబ్బందులకు గురిచేసిందని మాజీ మంత్రి, వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనందబాబు విమర్శించారు. మండలంలోని కూచిపూడి గ్రామంలో గురువారం "పల్లె పండుగ-పంచయాతీ వారోత్సవాలు" కార్యక్రమాని నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే ఆనందబాబు పాల్గొన్నారు. సిఎం




నారా చంద్రబాబు నాయుడు నేతృత్వంలో ఏర్పాడిన కూటమి ప్రభుత్వం పల్లె పండుగ-పంచాయతీ వారోత్సవాలు సందర్భంగా కూచిపూడి గ్రామ పంచాయతీకి రూ.30లక్షల నిధులు మంజూరు చేయగా సిసి రోడ్ల నిర్మాణ పనులకు ఎమ్మెల్యే ఆనందబాబు భూమి పూజ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ కొండమూది శ్యామల, ఎంపిడిఓ బి.మారుతీ శేషమాంబ, డిఎల్‌పిఓ, ఇఓపిఆర్‌డి జి.నరసింహారావు, నోడల్ అధికారి, ఎంఇఓ2 కె.రమేష్‌బాబు, పంచాయతీ కార్యదర్శి తిరుమలరావు, వివిధ శాఖల అధికారులు, కూటమి నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# నేడు వీరలక్ష్మీపురంలో రీసర్వే గ్రామసభ

**కారంపూడి, అక్టోబరు 17 ప్రభాతవార్త:** మండలంలోని రెవెన్యూ గ్రామం వీరలక్ష్మీపురంలో రీసర్వే గ్రామసభ జరుగుతుందని తహశీల్దారు ప్రసాద్, మండల సర్వేయరు సులోమాన్‌ఖాన్ గురువారం తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు గ్రామసభ నిర్వహించనున్నట్లు తెలిపారు. గతంలోనే అర్హత పత్రాలు అందించామని సమస్యలు ఉంటే రైతులు గ్రామసభ దృష్టికి తీసుకువస్తే పరిష్కరించి వారికి కావలసిన పత్రాలు అందించామన్నారు. సమస్యలు ఉంటే రైతులు గ్రామసభ దృష్టికి తీసుకువస్తే పర్కిరించి వారికి కావలసిన పత్రాలు అందిస్తామని సర్వేయరు సులోమాన్‌ఖాన్ తెలిపారు.

# ఘనంగా వాల్మీకి జయంతి

**కారంపూడి, అక్టోబరు 17 ప్రభాతవార్త:** రామాయణం రచించి తెలుగు ప్రజల హృదయాలకు అంకితమైన మహోన్నతుడు వీల్మీకి జయంతిని పురస్కరించుకొని స్థానిక తహశీల్దారు కార్యాలయంలో సిబ్బంది గురువారంర ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి తహశీల్దారు ప్రసాద్ సిబ్బందితో కలిసి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బోయ కుటుంబంలో పుట్టి, దైవభక్తి ఎక్కువగా ఉండటంతో



రాముడి చరిత్రను ప్రజలకు తెలియజేయాలనే ఉద్దేశంతో రామాయణాన్ని రచించాడని అన్నారు. ఈకార్యక్రమంలో ఆర్ఐ శ్రీనివాసరావు, మండల సర్వేయరు సులోమాన్‌ఖాన్, వీఆర్వోలు పసుపులేటి సైదులు, కోటేశ్వరరావు, బండ్ల రామారావు, పలిశెట్టి వెంకటేశ్వర్లు, శ్రీనునాయక్, దాసు పాల్గొన్నారు.

# విజ్ఞాన్స్ వర్సిటీ వీసీ వ్యక్తిగత కార్యదర్శికి పీహెచ్‌డీ

**పొన్నూరు, అక్టోబరు 17,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీ



వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పి.నాగభూషణ్‌కు వ్యక్తిగత కార్యదర్శిగా సేవలందిస్తున్న సీహెచ్ వెంకటశివ వర్మకు గుంటూరు పరిధిలోని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ హ్యూమన్ రిసోర్స్ మేనేజ్‌మెంట్ విభాగంలో పీహెచ్‌డీ పట్టా అందించిందని విజ్ఞాన్స్ యూనివర్సిటీ వైస్ చాన్స్‌లర్ నాగభూషణ్ గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఎంప్లాయీ రెటెన్షన్ స్ట్రాటజీస్ ఇన్ బిజినెస్ ప్రాసెస్ అవుట్‌స్టాండింగ్ సెక్టార్ విత్ స్పెషల్ రిఫెరెన్స్ టు సెలక్ట్ కాల్ సెంటర్స్ ఎట్ హైదరాబాద్-యాన్ ఎంపిరికల్ స్టడీ అనే అంశంపై ఆయన పరిశోధన చేశారని తెలిపారు. ఈయనకు ఆచార్య నాగార్జున యూనివర్సిటీ కామర్స్ అండ్ మేనేజ్‌మెంట్ స్టడీస్ విభాగంలోని మానవ వనరుల విభాగాధిపతి ప్రొఫెసర్ నాగరాజు బట్టు గైడ్‌గా వ్యవహరించారని చెప్పారు. పిహెచ్‌డీ పట్టా పొందిన సీహెచ్ వెంకటశివవర్మను విజ్ఞాన్స్ వీసి నాగభూషణ్, తదితరులు అభినందించారు.

# ఆధార్ సేవలు సద్వినియోగం చేసుకోండి

## -మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు

**పొన్నూరు, అక్టోబరు 17,ప్రభాతవార్త:** ఆధార్‌కార్డుల్లో సవరణలు, తప్పులు సరిచేసుకొనేందుకు ఈ నెల 22వ తేదీ నుంచి 25వ తేదీ వరకు ఆధార్ క్యాంపులు నిర్వహిస్తున్నట్లు మునిసిపల్ కమిషనర్ ముప్పాళ్ళ రమేష్‌బాబు తెలిపారు. స్థానిక కార్యాలయంలో గురువారం అందుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. 22వ తేదీన సాంబశివనగర్ కాలనీ-1వ సచివాలయం, ఇందిరా కాలనీ, నాగుల్ చెరువు సచివాలయంలలోనూ, 23వ తేదీ ఎస్సీ కాలనీ, ఎస్సీ, ఎస్టీ కానీ-01,జయభారత్‌రెడ్డి కాలనీలోనూ, 24వ తేదీన సాంబశివనగర్(17),ఉర్దూస్కూల్, గాంధీ పార్కు, డిఆర్కే కాలనీలోనూ, 25వ తేదీ జెండాచెట్టు సచివాలయం,ఎస్సీ కాలనీ-2, క్యాబిన్‌పేట సచివాలయాల్లో ఆధార్ సేవలు అందుబాటు ఉంటాయన్నారు. నిర్ణీత రోజులలో ఉదయం 10గంటల నుంచి సాయంత్రం 5గంటల వరకు ఈ సేవలను అర్హులందరూ సద్వినియోగం చేసుకోవాలని కమిషనర్ కోరారు.



# మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కన్నా నాగరాజు

**సత్తెనపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** గుంటూరు మాజీ మేయర్ కన్నా నాగరాజు గురువారం మండలంలోని కంకణాలపల్లి గ్రామంలో పర్యటించారు. గ్రామానికి చెందిన దనపాల్ కమలం చనిపోయిన సమాచారాన్ని తెలుసుకొని వారి కుటుంబాన్ని ఆయన పరామర్శించారు. కమలం



మృతదేహానికి పూలమాలలు వేసి నివాళి తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు వెంట గ్రామ పెద్దలు, పార్టీ నాయకులు ఉన్నారు.

# సరస్వతీ శిశుమందిరంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు

**అమరావతి, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** సరస్వతీ శిశుమందిరంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను గురువారం నిర్వహించారు. భారతీయ చరిత్రలో విశిష్టత కలిగిన రామాయణ కావ్యాన్ని మహర్షి వాల్మీకి అందించారని వక్తలు తెలిపారు. హనుమాన్ ఛాలీసా వంటి రచనలు, రామాయణ కావ్యంలోని విశేష శ్లోకాలను విద్యార్థులను పఠించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోలా వెంకటేశ్వరరావు, పాఠశాల



సభ్యులు పులిపాటి పవన్‌కుమార్, శనగవరపు రామ్మోహన్‌శర్మ, కౌసిక ప్రసాద్, వారణాసి వెంకటేశ్వరశర్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

MN 8 PAGE-GNT :MN 8 PAGE-GNT 01/01/01 10:10 AM Page 1



## మండలంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే అరవింద్‌బాబు శంఖుస్థాపన

**నకరికల్లు, అక్టోబరు 17 ప్రభాతవార్త :** మండలంలో అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ



అరవింద్‌బాబు గురువారం శ్రీకారం చుట్టారు. మండల పరిధిలోని చింతలపాలెం, గోనెపూడి, గురవాయపాలెం, చిన్నతురకపాలెం గ్రామాలలో అధికారులతో కలిసి ఆయన పర్యటించారు. ఆయా గ్రామాలలో సి.సి.రోడ్లకు, డ్రైన్లకు శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా గ్రామస్తులను అడిగి అవసరమైన సదుపాయాలు, మౌలిక వసతుల గురించి ఆరా తీశారు. పల్లెల్లో అభివృద్ధి పండుగను ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు నాయకత్వంలోని ప్రభుత్వం అందిస్తుందన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల మేరకు రోడ్లు, డ్రైన్లు, త్రాగునీటికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు తెలియజేశారు.

## ఘనంగా వాల్మీకి జయంతి

**సత్తెనపల్లి, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** వాల్మీకి జయంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ గురువారం పాల్గొన్నారు. మహర్షి వాల్మీకి విగ్రహానికి పూలమాలలు వేశారు. కృషి ఉంటే మనుషులు ఋషులు అవుతారని వాల్మీకి నిరూపించారన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రతి ఒక్కరూ ఆచరించాలన్నారు. రామాయణ మహాకావ్యంలో కుటుంబ విలువలు ఎన్నో ఉన్నాయన్నారు. సమాజంలో అన్నివర్గాలు క్షేమంగా ఉండేందుకు వాల్మీకి రచించిన రామాయణం వంటి గ్రంథాలు దోహదపడ తాయని ఎమ్మెల్యే కన్నా లక్ష్మీనారాయణ



ప్రభుత్వం అధికారికంగా వాల్మీకి జయంతి వేడుకలను నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు. అటువంటి వారి ఆదర్శ జీవితాన్ని అన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాలలో ఉన్న పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిసిలకు రక్షణ చట్టం ఆయుధం లాంటిది : మద్దిరాల గంగాధర్



**అమరావతి, అక్టోబర్ 17 ప్రభాతవార్త :** బిసిలకు రక్షణ చట్టం ఆయుధం లాంటిదని టిడిపి బిసి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మద్దిరాల గంగాధర్ అన్నారు. గురువారం ఆయన మాట్లాడుతూ గత వైకాపా పాలనలో బిసిలపై దాడులు, దౌర్జన్యాలు జరిగాయన్నారు. బిసిలను అణచివేయడమే లక్ష్యంగా గత ప్రభుత్వం వ్యవహరించిందన్నారు. బిసి సామాజిక వర్గాలకు సమాజంలో గౌరవాన్ని అందించడమే లక్ష్యంగా బిసి రక్షణ చట్టం రూపొందిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఎన్నికలకు ముందు మంత్రి నారా లోకేష్ ఇచ్చిన హామీ మేరకు స్వర్ణకారుల సంక్షేమానికి ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆదరణ వంటి పథకాల అమలుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని నాయకులు మద్దిరాల గంగాధర్ తెలియజేశారు.

## 100 కోట్ల టర్నోవర్ దాటిన యూనియన్ బ్యాంక్

**వత్సవాయి అక్టోబరు 17 ప్రభాతవార్త:** వత్సవాయి గ్రామంలో ఉన్న యూనియన్ బ్యాంక్ సేవలను



ఖాతాదారులు విరివిగా వినియోగించుకోవాలని ఈ బ్యాంకు టర్నోవర్ అనతి కాలంలోనే 100 కోట్లు దాటినట్లు బ్యాంకు మేనేజర్ నాగుల్ మీరా తెలిపారు. బ్యాంకు ఖాతాదారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దశాబ్ద కాలం క్రితం ఏర్పాటు చేసిన ఈ బ్యాంకు ఖాతాదారుల ప్రోత్సాహం వల్ల 100 కోట్ల వ్యాపారం దాటినట్లు తెలిపారు. బ్యాంకు ఖాతాదారులు తప్పనిసరిగా మినిమం బాలన్స్ ను చేస్తే ఖాతాదారులకు ఇన్సూరెన్స్ సౌకర్యం సమకూర్తోందన్నారు. బ్యాంకు పరిధిలో మండుబకాయిలు తగ్గిస్తే చార్జీలు తగ్గుతాయన్నారు. ప్రభుత్వ పథకాలకు వివిధ సబ్సిడీలు ఉన్నాయని సంబంధిత వారు వినియోగించుకోవాలని అని కోరారు. ఈ సమావేశంలో బ్యాంకు ఆఫీసర్ హరీష్, క్యాషియర్ మనీషా, ఆనంద్, శుభం, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## అందరి సమన్వయతో దసరా ఉత్సవాలను ఘనంగా జరుపుకున్నాం: ఈవో

నందిగామ అక్టోబరు 17 ప్రభాతవార్త: నందిగామ మండల పరిధిలోని అంబారుపేట గ్రామంలో



వేంచేసి ఉన్న శ్రీ సత్యమ్మ అమ్మవారి ఆలయంలో దసరా ఉత్సవ కమిటీ సభ్యులను గురువారం ఘనంగా సత్కరించారు. అమ్మవారి ఆలయంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సహాయ సహకారాలు అందించి ఉత్సవాలతో భాగస్వాములైన దసరా ఉత్సవ కమిటీ సభ్యులను ఆలయ పురోహితులను ఆలయ ఈవో ఢిల్లీ మరి గోపినాథ్ బాబు శాలువాలతో సత్కరించి వారికి అభినందనలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రొఫెసర్ సాయిబాబా ధైర్యసాహసాలు చిరస్థాయిగా నిలుస్తాయి

**గుంటూరు కల్చరల్,అక్టోబర్ 17,ప్రభాతవార్త :** అణగారిన వర్గాలపై జరిగే అన్యాయాలకు వ్యతిరేకంగా జీవితాంతం పోరాడిన ప్రొఫెసర సాయిబాబా తనస్వేచ్ఛకు,ఆరోగ్యానికి ముప్పువాటిల్లినా,పోరాహకు 2లను కాపాడే క్రమంలో సవాళ్ళు ఎదురైనా ధైర్యంగా ఎదుర్కొన్నారని అవగాహన సంస్థ సభ్యులు నివాళులర్పించారు.అవగాహన సంస్థ కార్యాలయంలో ఢిల్లీ విశ్వవిద్యాలయం మాజీ ప్రొఫెసర్ సాయిబాబాకు నివాళులర్పిస్తూ ప్రత్యేక కార్యక్రమం జరిగింది.కార్యక్రమం సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి మాట్లాడుతూ సాయిబాబా భౌతకంగా మనమధ్య లేకపోయినా ఆయన పోరాట స్పూర్తి ఆదర్శప్రాయంగా ఉంటుందన్నారు.సీనియర్ ఇంజనీర్ ఎన్.సదాశివమ్ మాట్లాడుతూ నడవలేని స్థితిలో చక్రాల కుర్చికే పరిమితమైన సాయిబాబా టెర్రరిస్టు నెపంతో దీర్ఘకాలం ఉపా చట్టం కింద చేయని నేరానికి జైలో మగ్గి పోయారన్నారు.తొలుత సాయిబాబా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.కార్యక్రమంలో సంస్థ సీనియర్‌సభ్యులు సుబ్బారెడ్డి,సింగరయ్య,వెంకటరత్నం,భావన్నారాయణ తదితరులు సాయాబాబాకు ఘన నివాళులర్పించి,మౌనం పాటించారు.

## ఏయంజి వ్యవస్థాపకులు డాక్టర్ ఎస్ జాన్‌డేవిడ్ సేవలు ఆదర్శనీయం : ఏయంజి డైరక్టర్ డాక్టర్ ఎకె మహంతి

**చిలకలూరిపేట,అక్టోబర్17,ప్రభాతవార్త:** కులాలకు, మతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు నిర్వహించిన ఏయంజి వ్యవస్థాపకులు డాక్టర్ జాన్‌డేవిడ్ ఆదర్శనీయుడని ఏయంజి సంస్థ డైరక్టర్ డాక్టర్ అరుణ్‌కుమార్ కె మహంతి, ఫార్‌కార్నర్స్ అధినేత డాక్టర్ జెస్సీయస్ బర్నబాస్‌లు అన్నారు. పట్టణంలోని డాక్టర్ జాన్‌డేవిడ్ విగ్రహానికి ఆయన జయంతి సందర్భంగా ఏయంజి, ఫార్‌కార్నర్స్, వేదా సంస్థల ప్రతినిధులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అదేవిధంగా ఆయా సంస్థలకు చెందిన ఉద్యోగులు, విద్యార్థులు గురువారం ఉదయం ఆయన సమాది వద్ద ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. గుండయ్య తోటలోని నిరీక్షణ ప్రార్ధనా మందిరం, ఏయంజి ప్రాంగ ణాలలో సభలు నిర్వహిం చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద వర్గాలకు చెందిన పిల్లలు ఉన్నతస్థాయికి ఎదగాలన్న లక్ష్యంతో విద్యాసంస్థలను డాక్టర్ జాన్‌డేవిడ్ స్థాపించి



వేలాదిమందికి ఉచిత విద్యను అందించారన్నారు. చిలకలూరిపేట పట్టణ వాసుల దాహార్తిని తీర్చేందుకు భూరి విరాళాన్ని అందించిన మహోన్నత వ్యక్తి డాక్టర్ జాన్‌డేవిడ్ అని కొనియాడారు. కుష్టు, క్షయ తదితర వ్యాధిగ్రస్తుల అభ్యున్నతికి ఆయన చేసిన కృషి మరువలేనిదని అన్నారు. ఈ కార్యక్రమంలో కుటుంబసభ్యులు, బోర్డు సభ్యులు డాక్టర్ జాన్ సులక్షణ్,సాంబయ్య, మోజెస్, పీటర్, ప్రసన్న, సత్యంబాబు తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

**కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో :** ఏయంజి వ్యవస్థాపకులు డాక్టర్ జాన్‌డేవిడ్ జనదేవుడని నియోజకవర్గ కాంగ్రెస్‌పార్టీ ఇన్‌చార్జి యం రాధాకృష్ణ అన్నారు. గురువారం డాక్టర్ జాన్‌డేవిడ్ 94వ జయంతి సందర్భంగా పట్టణంలోని రిజిష్టార్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఆయన విగ్రహానికి యం రాధాకృష్ణ,పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.నియోజకవర్గ మాజీ శాసనసభ్యుడు సోమేపల్లి సాంబయ్యతో కలసి రాష్ట్ర ప్రభుత్వాన్ని ఒప్పించి జర్మనీ దేశస్థులైన డైక్‌మెన్ ద్వారా కోట్లాది రూపాయిలు ప్రజా విరాళం చెల్లించి ప్రజల దాహార్తిని తీర్చిన అపర భగీరధుడు డాక్టర్ జాన్‌డేవిడ్ గారని రాధాకృష్ణ కొనియాడారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు షేక్ నసిరుద్దిన్, కె కోటేశ్వరరావు, వి సుబ్బారావు, కె స్వప్నకుమార్, షేక్ బాషా, యం వెంకటరత్నం, డి శ్యాంబాబు, విశ్వేశ్వరరావు, శ్రీనివాసరావు, పి రాజు, జి శ్రీనివాసరావు, డి శ్రీరామ్మూర్తి, ఎన్ భరత్‌కుమార్, షేక్ ప్రకృద్దిన్, ఇంటూరి భవాని వెంకటేష్, కె రాజా, ఎస్ అంతర్వేది, షేక్ సుభాని తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెలోకి వెళ్తాం

### -ఎన్టీఆర్ వైద్యసేవల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సాయిబాబా రాజు

**నకరికల్లు, అక్టోబరు 17 ప్రభాతవార్త :** సమస్యలు పరిష్కరించకుంటే సమ్మెలోకి వెళ్తామని ఎన్టీఆర్ వైద్యసేవల ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు సాయిబాబా రాజు అన్నారు. గురువారం ఆరోగ్యశ్రీ సిఈఓకు ఈ మేరకు వారు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సాయిబాబా మాట్లాడుతూ సమస్యలను పరిష్కరించకుంటే ఈ నెల 29 నుండి సమ్మెలోకి వెళ్తామన్నారు. ప్రభుత్వాలు మారుతున్నా ఆరోగ్యశ్రీ సిబ్బంది జీవితాల్లో మార్పు రావడం లేదన్నారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులు, ప్రజా ప్రతినిధులు చుట్టూ తిరిగినా ఫలితం లేకుండా పోతుందన్నారు. తమ 17 సంవత్సరాల సర్వీసును పరిగణలోకి తీసుకొని సమాన పనికి సమాన వేతనం కల్పించాలన్నారు. చనిపోయినవారికి రూ.15 లక్షలు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలన్నారు. పదవీవిరమణ పొందిన వారికి రూ.10 లక్షలు గ్రాడ్యుటి ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు.

## ఏడాది కాలం కమిషన్ బిల్లును ఇప్పించాలి : బాధితుడు వీర నారాయణ

**నరసరావుపేట టౌన్, అక్టోబరు 17 ప్రభాతవార్త :** గత ఏడాది కాలంగా ఎన్ఎస్‌పికాలనీ ఫ్రాంచైజ్ ఔట్‌లెట్‌కు సంబంధించి రావాల్సిన కమిషన్ బిల్లులను ఇప్పించాలని బాధితుడు కాకునూరి వీర నారాయణ కోరారు. ఈ మేరకు గురువారం సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ నరసరావుపేట వారికి వినతిపత్రాన్ని అందజేశారు. తాను ఎన్ఎస్‌పి కాలనీ నందు గత ఎనిమిది సంవత్సరాలుగా ఫ్రాంచైజ్ ఔట్‌లెట్‌ను నిబంధనల మేరకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అయితే ఇందుకు సంబంధించి పోస్టల్ కార్యాలయం నుండి కమిషన్ బిల్లులను సూపరింటెండెంట్ కార్యాలయంలోని ఉద్యోగులు ఎన్.సునీత, శైలజా, పోస్ట్ మాస్టర్ ఎం.శ్రీనివాసరావు లు వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. కమిషన్‌లో కట్ చేసిన టిడిఎస్ బిల్లు మొత్తం రూ.20,814లు ఇవ్వలేదన్నారు. రోజువారీ పోస్టల్ కవర్స్‌ను ఇష్టమొచ్చినప్పుడు అప్రోల్ చేసి డిస్‌ప్యాచ్ చేస్తున్నారని తెలిపారు. ఉద్దేశపూర్వకంగా మానసిక వేధింపులకు గురి చేస్తూ, అమర్యాదగా మాట్లాడుతున్న ఉద్యోగులపై తగు చర్యలు తీసుకోవాలని బాధితుడు కాకునూరి వీర నారాయణ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్ట్ వారికి ఫిర్యాదు చేశారు.

## శాఖా గ్రంథాలయంలో వాల్మీకి జయంతి

**నరసరావుపేట టౌన్, అక్టోబరు 17 ప్రభాతవార్త :** పట్టణంలోని పల్నాడురోడ్డులో ఉన్న శాఖా గ్రంథాలయంలో ఆదికవి వాల్మీకి మహాఋషి జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రంథాలయ అధికారిణి యడ్లపాటి రాధ కార్యక్రమానికి అధ్యక్షత వహించారు. శ్రీనాథ సాహితీ పరిషత్ కార్యదర్శి స్వర్ణ చిన్నరామిరెడ్డి, రెడ్‌క్రాస్ సొసైటీ ప్రతినిధి బత్తుల మురళీ కార్యక్రమంలో పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రపంచంలో మొదటి చరిత్రకారుడు వాల్మీకి అని అన్నారు. రాముని వంటి ఆదర్శ పురుషుని జీవితాన్ని రామాయణంగా మలచి సమాజానికి అందించారన్నారు. వాల్మీకి చరిత్రను ప్రతి ఒక్కరూ తెలుసుకోవాలన్నారు. కుటుంబ సంబంధాలు, మానవ సంబంధాలు ఎంత పవిత్రంగా ఉంటాయో రామాయణం తెలియజేస్తుందని తెలిపారు.

## ముగిసిన చదరంగం పోటీలు

గుంటూరు స్పోర్ట్స్,అక్టోబర్ 17,ప్రభాతవార్త : లీలావతి మెమోరియల్ ఆంధ్రప్రదేశ్ స్టేట్ అండర్ 15 బాలబాలికల చదరంగం పోటీలు ముగిశాయి.విజేతలకు బహుమతి ప్రధానోత్సవ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ చెస్ అసోసియేషన్ చైర్మన్ కెవివి శర్మ,స్టేట్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఫణికుమారి,స్టేట్ జాయింట్ సెక్రటరీ రాజీవ్,స్కూల్ ప్రిన్సిపాల్ సుధీర్ పాల్గొన్నారు.

**-విజేతల వివరాలు :** బాలుర విభాగం : ఎస్‌వైఎస్ గంగాధర్ కాకినాడ, కె.భువన్ ఎన్టీఆర్ జిల్లా ,ఎమ్‌వి రుత్విక్ విశాఖ, కె.సీతాసాగర్ తూర్పు గోదావరి, బాలికల విభాగం : వి.త్రిపురాంభిక తిరుపతి, ఎన్ఎస్ఎస్ దివ్య గుంటూరు, జి.హిమ తేజస్వనీ నెల్లూరు,ఎన్.రుషిత ఎన్టీఆర్ జిల్లా ...వీరందరూ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికయ్యారు.

## గ్రామాల రూపురేఖలు మార్చేలా కూటమి ప్రభుత్వం పనిచేస్తుంది: ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య

**వత్సవాయి అక్టోబరు 17 ప్రభాతవార్త:** 35 లక్షల రూపాయలతో సీసీ రోడ్లు పనులకు



భూమి పూజ ను ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఈరోజు వత్సవాయి మండలం మంగొల్లు గ్రామంలో పల్లెపండుగ వారోత్సవాలలోస్థానిక నేతలు మరియు అధికారులతో కలిసి శాసనసభ్యులు శ్రీరాం తాతయ్య పాల్గొని కొబ్బరికాయ కొట్టి భూమి పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూ పల్లెలకు పూర్వ వైభవం తెచ్చేందుకు పల్లె పండుగ పేరుతో కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని అన్నారు. గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనతో పాటు రైతులకు ఉపయోగపడేలా అభివృద్ధి పనుల్ని చేపట్టనున్నట్టు వివరించారు.గత ఐదేళ్లల్లో గ్రామాల అభివృద్ధికి వైసీపీ ప్రభుత్వం ఒక్కరూపాయి కూడా ఖర్చు పెట్టలేదన్నారు. గత ప్రభుత్వం సంక్షేమం పేరుతో అభివృద్ధిని విస్మరించిందనీ, కానీ కూటమి ప్రభుత్వం సంక్షేమం అభివృద్ధిని రెండు కళ్ళుగా భావించి పనిచేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వత్సవాయి మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు. గ్రామ నాయకులు మరియు అధికారులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## చిరస్మరణీయులు వాల్మీకి మహర్షి : ఎమ్మెల్యే ప్రత్తిపాటి

**చిలకలూరిపేట, అక్టోబర్17,ప్రభాతవార్త:** మానవ చరిత్ర ఉన్నంతకాలం మరచిపోలేని నిత్యస్మరణీయులు వాల్మీకి మహర్షి అని మాజీమంత్రి, స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. గురువారం పట్టణంలోని నియోజకవర్గ టిడిపి కార్యాలయంలో వాల్మీకి మహర్షి జయంతి వేడుకలను నిర్వహించారు. వాల్మీకి మహర్షి చిత్రపటానికి ప్రత్తిపాటి, పార్టీ నాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రత్తిపాటి మాట్లాడుతూ శ్రీమత్‌వాల్మీకి రామాయణ మహా కావ్యరూపంలో ఇంటింటా ఆయనను స్మరించుకుంటూనే ఉంటారని ప్రత్తిపాటి అన్నారు. వాల్మీకి మహర్షి జీవితం అందరికి ఆదర్శనీయం,



స్ఫూర్తిదాయకమని ప్రత్తిపాటి పేర్కొన్నారు. మనం ఎక్కడ పుట్టాము, ఎలా పెరిగాము అన్నదానికంటే, ఎలా ఉండాలని, ఎలా జీవితాన్ని సాగించాలని అనుకుంటామో, అది సాధిస్తే ఎలా చిరస్థాయిగా నిలిచిపోతామో వాల్మీకి జీవితం ద్వారా తెలుసుకోవచ్చునని అన్నారు. ఆయన స్ఫూర్తితో ప్రతి ఒక్కరూ జీవితలక్ష్యాలు ఉన్నతంగా తీర్చి దిద్దుకోవాలని సూచించారు. భావితరాలకు తెలియచేసే ఉద్ధేశంతో వాల్మీకి జయంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా జరుపుతుందని ప్రత్తిపాటి వివరించారు.

**మున్సిపల్ కార్యాలయంలో :** మున్సిపల్ కార్యాలయంలో వాల్మీకి జయంతి కార్యక్రమాన్ని గురువారం నిర్వహించారు. ఈ సందర్భంగా వాల్మీకి చిత్రపటానికి మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని, కమీషనర్ పతి శ్రీహరిబాబు, మున్సిపల్ డిఈ అబ్దుల్ రహీం పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ మహర్షి వాల్మీకి రామాయణాన్ని రచించి, ఆదికవిగా పేరు ప్రఖ్యాతులు గావించారని, వాల్మీకి మహర్షి జయంతిని పౌర్ణమినాడు జరుపుకుంటున్నామని తెలిపారు. గిరిజన సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో వాల్మీకి చిత్రపటానికి గిరిజన సంఘాల రాష్ట్ర నాయకులు బి శ్రీనునాయక్, వివిధ సంఘాల నాయకులు కె నాగేశ్వరరావు, బి వెంకట్, ఎస్ నాగరాజు, బి చిననాయక్, పి శ్రీనివాసరావు, బి రాంబాబు నాయక్, యం సాంబయ్య, వెంకటేష్ నాయక్, వెంకటబుల్లోడు, శ్రావణ్‌నాయక్, శ్రీనివాసరావు,రాజేంద్రవర్మ తదితరులు పాల్గొని నివాళులు అర్పించారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రత్తిపాటి

**నాదెండ్ల, అక్టోబర్17, ప్రభాతవార్త:** పల్లెపండుగ కార్యక్రమంలో బాగంగా మండలంలోని ఎండుగుంపాలెం గ్రామంలో రహదారులు, మురుగుకాలువల నిర్మాణ పనులకు భూమి పూజ చేసి శిలాఫలకాలను స్థానిక శాసన సభ్యుడు ప్రత్తిపాటి పుల్లారావు గురువారం ఆవిష్కరించారు. రూ 55లక్షల వ్యయంతో ఎండుగుంపాలెం నుంచి అప్పాపురం గ్రామం వరకు డొంక రోడ్డు పునరుద్దరణ పనులను ప్రత్తిపాటి



ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాలలో మౌళిక సదుపాలయ కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందన్నార. రహదారుల నిర్మాణాలకు నిధులు విడుదల చేసిందన్నారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా పనులన్నీ సత్వరమే పూర్తిచేస్తామని ప్రత్తిపాటి తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గట్టినేని నాగేశ్వరరావు, శివశక్తి ఫౌండేషన్ చైర్మన్ నందిగం శ్రీనివాసరావు, నాదెండ్ల యంపిపి తలతోటి రాణి, టిడిపి నాయకులు గోరంట్ల కోటేశ్వరరావు, గట్టినేని రమేష్‌బాబు, గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## రహదారులపై ప్రమాదాలు జరిగే ప్రాంతాలను పరిశీలించిన ఎస్పీ కె శ్రీనివాసరావు

**చిలకలూరిపేట,అక్టోబర్17,ప్రభాతవార్త:** ప్రజలు మండలంలోని కావూరు, లింగంగుంట్ల, బొప్పూడి రోడ్డు ప్రమాదాల బారిన పడకుండా ఉండేందుకు గ్రామాల సమీపంలో రహదారులపై తరచు జరిగే



ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్‌పి మాట్లాడుతూ ఈ ప్రాంతాలలో హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేస్తున్నామన్నారు. వాహనదారులు, డ్రైవర్లు జాగ్రత్తగా వాహనాలు నడపాలని, వారితో సమావేశం ఏర్పాటు చేసి పలు సూచనలు చేయవలసినదిగా సిఐలను ఆదేశించారు. మద్యం తాగి నిర్లక్ష్యంగా వాహనాలు నడిపే జిల్లా వ్యాప్తంగా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని జిల్లా ఎస్‌పి కంచి శ్రీనివాసరావు అన్నారు. గురువారం చిలకలూరిపేట పట్టణం, మండల రహదారులపై ప్రమాదాలు జరిగే ప్రాంతాలను నరసరావుపేట డిఎస్‌పి కె నాగేశ్వరరావు, పట్టణ, రూరల్ సిఐలు రమేష్ బాబు, సుబ్బనాయుడులతో కలసి పరిశీలించారు. పట్టణంలోని ఏయంజి వద్దనున్న చెక్‌పోస్టు, ఆర్‌టిసి బస్టాండ్ సెంటర్, అడ్డరోడ్ సెంటర్, కొండ్రుపాడు సెంటర్, నరసరావుపేట సెంటర్, పసుమర్రు సెంటర్, వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అదేవిధంగా పట్టణ శివారు పరిధిలో అతివేగంగా వాహనాలు నడపకుండా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్‌పి వెల్లడించారు. మైనర్ బాలబాలికలు వాహనాలు నడిపితే కుటుంబ సభ్యుల సమక్షంలో కౌన్సిలింగ్ నిర్వహించాలని అధికారులకు సూచనలు చేశారు. మైనర్‌బాలలు, విద్యార్థులు రాత్రి సమయాలలో అనవసరంగా బైక్‌ల మీద తిరగకుండా పటిష్ట చర్యలు తీసుకోవాలని పట్టణ, రూరల్ సిఐలను ఆదేశించారు. ఎస్‌పితో పాటు ఎస్‌బి సిఐ బండారు సురేష్‌బాబు పాల్గొన్నారు.

## మ్యాక్సివిజన్ రామలింగారెడ్డి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం

**నరసరావుపేట, అక్టోబరు 17 ప్రభాతవార్త :** కే-రిడ్జ్ పాఠశాలలో గురువారం మ్యాక్సివిజన్ రామలింగారెడ్డి కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో విద్యార్థులకు కంటి పరీక్షలను నిర్వహించారు. ఉచిత వైద్య శిబిరంలో పాఠశాల ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు, డైరెక్టర్లు కె.నాసరయ్య, స్కూల్ ఇన్‌చార్జి బాపూజీ, అకడమిక్ కోఆర్డినేటర్ హేమంత్ పర్యవేక్షించారు. డాక్టర్ చెంచిరెడ్డి, వారి వైద్య బృందం విద్యార్థులకు కంటి పరీక్షలను నిర్వహించారు. కంటి వ్యాధులు రాకుండా ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలో తెలియజేశారు.



దృష్టి లోపాలను అధిగమించే సూచనలు డాక్టర్ చెంచిరెడ్డి చేశారు. సెల్‌ఫోన్, టీవీ వంటి వాటికి దూరంగా ఉండాలని, కంటి ఆరోగ్యాన్ని కాపాడే పండ్లు, ఆకుకూరలు ఎక్కువగా తీసుకోవాలని చిన్నారులకు తెలియజేశారు. ఛైర్మన్ నాతాని వెంకటేశ్వర్లు మాట్లాడుతూ కంటి పరీక్షలు నిర్వహించిన మ్యాక్సివిజన్ డాక్టర్ రామలింగారెడ్డి వైద్యులకు, వారి సిబ్బందికి కృతజ్ఞతలను తెలియజేశారు.

## పురుగుమందు తాగి వ్యక్తి మృతి

**నరసరావుపేట క్రైం, అక్టోబరు 17 ప్రభాతవార్త :** పురుగుమందు తాగి వ్యక్తి మృతిచెందిన సంఘటన రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గురువారం చోటు చేసుకుంది. గ్రామీణ ఎస్.ఐ. చల్లా కిషోర్ తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. పెదరెడ్డిపాలెం గ్రామానికి చెందిన ఎం.లక్ష్మయ్య (29) మద్యానికి బానిసైనట్లు తెలిపారు. పరుగుల మందుని మద్యం అనుకొని సేవించాడని ఆయనను చికిత్స నిమిత్తం ప్రైవేట్ వైద్యశాలకు తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందినట్లు ఎస్.ఐ.కిషోర్ తెలిపారు. మృతుని భార్య వజ్రా రాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారన్నారు. కాగా లక్ష్మయ్య కూలీ పని చేస్తూ జీవనం సాగిస్తుంటాడని తెలియజేశారు.

## దేవాలయానికి బోరింగ్, మోటార్ సమర్పణ

**రొంపిచర్ల, అక్టోబరు 17 ప్రభాతవార్త :** పట్టణంలోని కోటబజార్‌లో ఉన్న పులుపులవారివీధిలోని దేవాలయానికి దాతలు అభివృద్ధి పనులకు సహకరించారు. పులుపులవారి వీధిలోని వీరాంజనేయ సహిత యోగానంద లక్ష్మి నృశింహస్వామి దేవాలయం నూతన నిర్మాణం జరుగుతుందని దాతలు కొత్త వెంకటేశ్వర్లు తెలిపారు. ఆలయానికి అవసరమైన బోరింగ్‌తో పాటు మోటార్‌ను సమకూర్చినట్లు తెలిపారు. దేవాలయ నిర్మాణ కమిటీ ఈ సందర్భంగా కొత్త వెంకటేశ్వర్లు, వారి మిత్రులకు ధన్యవాదాలు తెలియజేసింది.

## ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో క్యాంపస్ డ్రైవ్


**రొంపిచర్ల, అక్టోబరు 17 ప్రభాతవార్త :** కేసానుపల్లిలోని ఎంఏఎం ఫార్మసీ కళాశాలలో గురువారం దివీస్ ల్యాబోరేటరీస్ లిమిటెడ్ ఆధ్వర్యంలో క్యాంపస్ డ్రైవ్ జరిగింది. వివరాలను కళాశాల చైర్మన్ ఎం.ఆర్.శేషగిరిరావు తెలియజేశారు. ప్రాంగణ ఎంపికలలో తమ కళాశాల విద్యార్థులు ట్రైనీ సూపర్‌వైజర్, గ్రాడ్యుయేట్ అప్రంటీస్‌గా అర్హత పొందారన్నారు. ప్రాంగణ ఎంపికలకు 50 మంది విద్యార్థులు హాజరు కావడం జరిగిందన్నారు. ఉద్యోగాలకు ఎంపికైనవారికి వార్షిక వేతనం రూ.3 లక్షలు అందించడం జరుగుతుందన్నారు. ఉచిత వసతి, ఉచిత యూనిఫాం, అర్హులైన వారికి పిఎఫ్, ఇఎస్ఐ, భోజన ఖర్చులో రాయితీని సంస్థ అందిస్తుందన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.ప్రసాదరావు, ప్లేస్‌మెంట్ అధికారి రవితేజ, అధ్యాపకులు పాల్గొన్నారు.

18-10Pg5.qxd:18-10Pg5.qxd 01/01/01 8:40 AM Page 1



# పాక్‌నుంచి ఆయుధాలు, 25 లక్షల క్యాష్‌డీల్

## బాలీవుడ్ నటుడు సల్మాన్‌ను హత్యచేసేందుకు లారెన్స్ బిష్ణోయ్ పథకం



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** బాలివుడ్ నటుడు సల్మాన్ ఖాన్‌ను హత్యచేసేందుకు 25 లక్షలు సుపారీ కాంట్రాక్టు తీసుకున్నారని నవీముంబయి పోలీసులు తమ ఛార్జిషీట్‌లో చెప్పారు. మహారాష్ట్రలోని పన్వేల్‌లో ఉన్న ఫామ్ హౌస్‌లోనే సల్మాన్‌ను కాల్చిచంపాలని దుండగులు రెక్కీ కూడా నిర్వహించినట్లు ఛార్జిషీటులో వివరించారు. ఇందులో ఐదుగురి పేర్లు ఉన్నాయి. 25 లక్షల క్యాష్‌తోపాటు పాక్‌నుంచి రప్పించిన ఎకె 47, ఎకె 92, ఎం16 రైఫిళ్ల కూడా సమకూర్చుకున్నట్లు వివరించారు. టర్కిష్ తయారీ జిగానా ఆయుధం కూడా వీరికి ఇచ్చినట్లు తెలుస్తోంది. పంజాబి గాయకుడు సిద్దూ మూసేవాలాను చంపినట్లే ఫామ్‌హౌస్‌లో సల్మాన్‌ను కూడా హత్య చేయాలని నిర్ణయించినట్లు పోలీసులు తమ ఛార్జిషీటులో వివరించారు. 18 ఏళ్లలోపు వారినే లారెన్స్ బిష్ణోయ్‌గ్యాంగ్ ఇందుకోసం నియమించిందని వీరంతాకూడా పూణె, రాయ్‌గఢ్, నవీముంబయి, థాణె, గుజరాత్ ప్రాంతాల్లో నక్కి ఉన్నట్లు పోలీసులు వివరించారు. సల్మాన్‌ఖాన్ కదలికలు మొత్తం 60 నుంచి 70 మంది నిఘాలో ఉంచారని, ప్రత్యేకించి బాంద్రా ఇల్లు, పన్వేల్ ఫామ్ హౌస్, గోరేగాంవ్ ఫిలిమ్ సిటీ ఈ మూడుచోట్ల ఎక్కువ నిఘా పెట్టారన్నారు. 2023 ఆగస్టు, 2024 ఏప్రిల్ మధ్య కాలంలోనే ఈకుట్రకు పథకరచన జరిగిందని ఛార్జిషీటులో వివరించారు.

హర్యానాలోని పానిపట్‌నుంచి అరెస్టుచేసిన సుక్కా అనే నిందితుడు మొత్తం కుట్రవివరాలు వెల్లడించారు. అజయ్ కశ్యప్ అలియాస్ ఎకె మరో నలుగురు ఈ కుట్రలో భాగం అయ్యారని, ఇందుకు సంబంధించి కశ్యప్ టీమ్ రెక్కీ కూడా చేసిందని తేలింది. అయితే సల్మాన్‌కు ఉన్న టైట్ సెక్యూరిటీ, ఆత్యాధునిక ఆయుధాలతో గార్డులు ఉండటంతో ఆతడిని అంతంచేయాలంటే అత్యాధునిక ఆయుధాలు అవసరం అవుతాయని అన్నారు. ఇందుకోసం సుక్కా పాకిస్తాన్ ఆయుధ వ్యాపారి డోగార్‌ను విడియోకాల్‌లో సంప్రదించి ఎకె 47 మరికొన్ని అత్యాధునిక ఆయుధాలు కావాలనికోరారు.

డీల్ కుదిరిందని, డోగార్ ఆయుధాలు సమకూర్చినట్లు వెల్లడించారు. 50శాతం అడ్వాన్సు చెల్లింపులు మిగిలిన మొత్తం ఆయుధాలు భారత్‌లో డెలివరీ అయిన తర్వాత ఇస్తామన్న ఒప్పందం కూడా చేసుకున్నారు. అయితే కెనడాలో ఉన్న గోల్డీబ్రార్‌నుంచి సంకేతాలకోసం ఎదురుచూస్తున్నారు. అలాగే లారెన్స్ బిష్ణోయ్ సోదరుడు అన్మోల్ బిష్ణోయ్ నుంచి కూడా ఆదేశాలు అందాల్సి ఉంది. కన్యాకుమారిలో ఈషూటర్లు సమావేశం అయి 48 ఏళ్ల నటుడిని చంపేందుకు నిర్ణయించారు. కన్యాకుమారినుంచి పడవలో శ్రీలంకకు వెళ్లి అక్కడినుంచి దర్యాప్తు అధికారులు రాలేని దేశానికి చేరుకోవాలని నిర్ణయించుకున్నారు.

బాంద్రాలో తన ఇంటిముందు కాల్పులుజరిగిన సంఘటనపై దర్యాప్తుచేస్తున్న పోలీసులకు పన్వేల్ ఫామ్ హౌస్ సంఘటన తెలిపింది. దీనితో సల్మాన్‌కు భారీ బందోబస్తు ఏర్పాటు చేసారు. ఇపుడు సల్మాన్ మిత్రుడు ఎన్సీపీ నేత బాబా సిద్ధిఖీహత్యతో సల్మాన్‌కు బందోబస్తును మరింత పటిష్టం చేసారు. సిద్దికీ ఎన్సీపి అజిత్‌పవార్ వర్గం నాయకుడు. బాంద్రాలోని నిర్మల్‌నగర్‌లోనే ఆయన్ను బిష్ణోయ్ అనుచరులు కాల్చి చంపిన సంగతితెలిసిందే. ఇపుడు ఆయన కుమారుడు కూడా తమకు టార్గెట్ అయినట్లు చెప్పారు.

# మలావితో దౌత్యబంధంలో మొదటి దేశం భారత్

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ము



**లిలాంగ్వే(మలావి), అక్టోబరు 17:** భారత్ మలావి రెండుదేశాలమధ్య ఎంతో స్నేహపూర్వక ద్వైపాక్షిక సంబంధాలు కొనసాగుతున్నాయని భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. మలావి రాజధాని లిలాంగ్వేలో మలావి బిజినెస్ మీట్‌లో ఆమె పాల్గొని ప్రసంగించారు. 1964లో మలావికి స్వాతంత్ర్యం వచ్చిన వెంటనే భారత్ మొట్టమొదటి దేశంగా మలావితో దౌత్యసంబంధాలు ఏర్పాటుచేసుకున్నదని అన్నారు. దౌత్య బంధంతో పాటు ఆర్థికబంధంకూడా రెండుదేశాల మధ్య పటిష్టంగాఉందన్నారు. మలావికి భారత్ నాలుగో అతిపెద్ద వాణిజ్యభాగస్వామి అని భారత్‌పరంగా మలావిలో అత్యధిక పెట్టుబడులు పెడుతున్న దేశం అని ద్రౌపది ముర్ము వెల్లడించారు. విభిన్నరంగాల్లో రెండుదేశాలు పరస్పర సహకారంతో ముందుకు పోతున్నాయని అన్నారు. రెండుదేశాల్లోని వాణిజ్యసంస్థలు, అధిపతులు మంచి ఆర్థికసంబంధాలు కొనసాగే విధంగా రెండువైపులా కృషిచేయాలని కోరారు. అంతకుముందు రాష్ట్రపతి తన వారం రోజుల విదేశీ పర్యటనలో చివరిదేశంగా పర్యటిస్తున్న మలావి ఎయిర్‌పోర్టుకు రాగానే ముర్ముకు సాదర స్వాగతం పలికింది. భారత రాష్ట్రపతి మొదటిసారిగా మలావి పర్యటన చేసినట్లు ఆదేశ ప్రభుత్వం ప్రకటించింది. దేశ అత్యున్నత నాయకత్వంతో ద్వైపాక్షిక భేటీ నిర్వహించిన రాష్ట్రపతి తదనంతరం భారతసంతతికి చెందిన వారిని కలుసుకుని వారితో ముచ్చటించారు. అనంతరం మలావి బిజినెస్‌మీట్‌లో పాల్గొని భారత్‌లో పెట్టుబడులకు ఉన్న అపార అవకాశాలను వారికి వివరించారు.

మలావి ఉపాధ్యక్షుడు మేఖేల్ ఊసి ఆమెకు సాదర స్వాగతం పలికారు. రహదారి పొడవునా చిన్నారులు మహిళలు ఆదేశ సాంప్రదాయ దుస్తుల్లో కనిపించి ప్రధాన ఆకర్షణగా నిలిచారు. ముర్ము గౌరవార్థం ఆదేశ సాంస్కృతిక ప్రదర్శనలు కూడా నిర్వహించారు. ఈనెల 19వ తేదీవరకూ రాష్ట్రపతి మలావిలోనే ఉంటారు. మలావి అధ్యక్షుడు డాక్టర్ లాజరస్ మెక్‌కార్తీ చక్వేరాతో ఆమె భేటీ అవుతారు. ఇప్పటికే అల్జీరియా, మారుటేనియాల్లో పర్యటించిన రాష్ట్రపతి ఆదేశ పాలకులతో జరిపిన చర్చలు సత్ఫలితాలిచ్చాయి, మారుటేనియాలో భారత సంతతినుద్దేశించి మాట్లాడుతూ 2047కల్లా భారత్ అభివృద్ధిచెందిన దేశంగా తీర్చిదిద్దేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఉద్బోధించారు.

# హర్యానా ఫలితాలు మహారాష్ట్రను ప్రభావితం చేయవు: శరద్ పవార్



**పుణే, అక్టోబరు 17:** హర్యానా ఎన్నికల ఫలితాలు మహారాష్ట్రలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలను ప్రభావితం చేయలేవని ఎన్‌సిపి (ఎస్‌పి) ఛీఫ్ శరద్ పవార్ ప్రకటించారు. ఇటీవల జరిగిన హర్యానా ఎన్నికలలో కాంగ్రెస్‌ను ఓడించి, బిజెపి తన అధికారాన్ని నిలబెట్టుకున్న సంగతి తెలిసిందే. సతారా జిల్లాలోని కరాడ్‌లో మీడియాతో మాట్లాడుతూ, "జమ్మూ కశ్మీర్‌లో ఎన్నికల ప్రాముఖ్యతను వివరిస్తూ, మహారాష్ట్ర ఎన్నికలపై హర్యానా ఎన్నికలు ఎటువంటి ప్రభావం చూపించవని భావిస్తున్నాను. జమ్మూ కశ్మీర్ పరిస్థితులు ఆందోళనకరంగా ఉన్నంత వరకు యావత్ ప్రపంచం దృష్టి దీని పైనే దృష్టి సారిస్తూ ఉంటుంది. జమ్మూ కశ్మీర్ ఎన్నికల ఫలితాలు మనదేశానికి చాలా ముఖ్యమైనవి" అని పేర్కొన్నారు. 288 సభ్యులు గల మహారాష్ట్ర అసెంబ్లీకి నవంబరు 20న ఎన్నికలు జరగనున్నాయి. నవంబరు 23న ఫలితాలు వెల్లడి కానున్నాయి. అక్టోబరు 5న జరిగిన హర్యానా ఎన్నికలలో, బిజెపి అనూహ్యంగా ముచ్చటగా మూడోసారి విజయ పరంపర కొనసాగించింది. నయాబ్ సింగ్ సైనీ నూతన ముఖ్య మంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.

# అధ్యక్షురాలిగా తొలి సంతకం వలస వ్యవస్థ సవరణ బిల్లుపైనే!

## యుఎస్ ఉపాధ్యక్షురాలు కమలాహారిస్



**వాషింగ్టన్, అక్టోబరు 17:** అమెరికాలో అధ్యక్ష ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారాలు చేస్తున్నారు. ఈ క్రమంలో అమెరికాలోని వలసల వ్యవస్థపై ఉపాధ్యక్షురాలు రిపబ్లికన్ అభ్యర్థి కమలా హారిస్ కీలక వ్యాఖ్యలు చేశారు. అధ్యక్షురాలిగా ఎన్నికైతే వలసల వ్యవస్థను సవరించే బిల్లుపై తొలి సంతకం చేస్తానని పేర్కొన్నారు. ఈ మేరకు ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో వ్యాఖ్యానించారు. 'అమెరికాలో వలసల సమస్య ప్రధానమైనది. ఈ సమస్య పరిష్కారంపై మేం దృష్టి సారించాం.

అధ్యక్షురాలిగా ప్రమాణస్వీకారం చేసిన తర్వాత ఈ వలసల వ్యవస్థను సరిచేసే బిల్లుపై సంతకం చేస్తాను. ఈ బిల్లులో వలసల సమస్య పరిష్కారానికి వనరులు పెంచడం, ఎక్కువమంది న్యాయమూర్తులను నియమించడం, జరిమానాలు కఠినతరం చేయడం వంటి అంశాలు ఉంటాయి. సరిహద్దులను బలోపేతం చేసేందుకు కాంగ్రెస్‌లోని సంప్రదాయ సభ్యులతో పాటు ద్వైపాక్షిక ప్రయత్నానికి మద్దతుగా 1,500 మంది సరిహద్దు ఏజెంట్లను నియమిస్తాం. ఇది అక్రమ వలసలను నియంత్రించడంతోపాటు, సరిహద్దుల వెంబడి దేశంలోకి వస్తున్న మాదకద్రవ్యాలను నిరోధించేందుకు ఉపయోగపడుతుంది. మరో 20 రోజుల్లో జరగనున్న ఎన్నికల్లో ఈ సమస్యను పరిష్కరించగలిగే అధ్యక్షుడు ఎవరనేది ప్రజలు నిర్ణయిస్తారు' అని హారిస్ పేర్కొన్నారు.

ఇటీవల కమలాహారిస్ యుఎస్-మెక్సికో సరిహద్దు ప్రాంతాన్ని సందర్శించారు. ఆ సమయంలో అక్రమ వలసలను నివారించేందుకు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేస్తానని ఆమె వ్యాఖ్యానించారు. అయితే హారిస్ వ్యాఖ్యలపై డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడ్డారు. నాలుగేళ్లుగా సరిహద్దు వద్దకు వెళ్లని హారిస్‌కు ఎన్నికల వేళ అక్రమ వలసల సమస్య గుర్తొచ్చిందా అని ఎద్దేవా చేశారు. హింసాత్మక మూకలు అమెరికాలో ప్రవేశించి ఇక్కడ హత్యలు, అత్యాచారాలు చేస్తున్నా పదవిలో ఉండి పట్టించుకోలేదని మండిపడ్డారు. చిన్న పట్టణాలను ఆమె శరణార్థి శిబిరాలుగా మార్చేశారంటూ ఆరోపించారు.

# మహారాష్ట్రలో భారీ స్కాం దర్యాప్తులో ఫోర్జరీ

## ఐపిఎస్ అధికారిణిపై సిబిఐ కేసు

**ముంబై, అక్టోబరు 17:** భారీ కుంభకోణం కేసు దర్యాప్తులో ఫోర్జరీ, నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు ఐపిఎస్ అధికారిణిపై ఆరోపణలు వచ్చాయి. సిఐడి దర్యాప్తులో ఇది వెలుగు చూసింది. ఈ నేపథ్యంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ (సిబిఐ) ఆమెపై కేసు నమోదు చేసింది. మహారాష్ట్రలోని జల్గావ్‌లో ఉన్న భైచంద్ హీరాచంద్ రైసోని క్రెడిట్ సొసైటీలో రూ. 1,200కోట్ల కుంభకోణంవెలుగు చూసింది. ఫిక్స్‌డ్ డిపాజిట్లపై అధికవడ్డీ పేరుతో వందలాది వ్యక్తులను ఆ సంస్థ మోసంచేసినట్లు ఆరోపణలు వచ్చాయి. కాగా, 2020 నుంచి 2022 వరకు ఆర్థిక నేరవిభాగం డిసిపిగా ఉన్న ఐపిఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్‌టేక్ ఈ స్కామ్‌పై ఏర్పాటైన ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్)కు నేతృత్వం వహించారు.

అయితే ఒకేరోజు ఒకే నేరంకింద మూడు కేసులు నమోదు చేయడం, ఫిర్యాదు దారులు హాజరుకాకుండానే వారి సంతకాలను ఫోర్జరీ చేయడం, తప్పుడు పత్రాలు సృష్టించడంలో ఆమె ప్రమేయంఉన్నట్లు సిఐడి విచారణలో వెల్లడైంది. దీంతో సిఐడి నివేదిక ఆధారంగా ఈ వ్యవహారంపై కేసు నమోదుచేయాలని పుణె



పోలీసులను మహారాష్ట్ర హోంశాఖ ఆదేశించింది. మరోవైపు 2020లో ఈ కుంభకోణం కేసును సిబిఐకి బదలీ చేశారు.

దీంతో 12 బ్యాంకులను మోసం చేసినందుకు ఢిల్లీకి చెందిన కంపెనీ డైరెక్టర్లపై అవినీతి, మోసం కేసు నమోదైంది. అలాగే ఈ స్కామ్‌పై దర్యాప్తులో ఫోర్జరీ, తప్పుడు పత్రాలు సృష్టించడం వంటి నేరపూరిత కుట్రకు పాల్పడినట్లు ఆరోపణలున్న ఐపిఎస్ అధికారిణి భాగ్యశ్రీ నవ్‌టేక్‌పై కేసు నమోదు చేసినట్లు సిబిఐ గురువారం ప్రకటించింది. భారత శిక్షాస్మృతిలోని 120-బి, 466, 474, 201 సెక్షన్లకు సంబంధించి ఆమెపై అభియోగాలు మోపినట్లు పేర్కొంది.

# పట్టాలు తప్పిన లోకమాన్యతిలక్ ఎక్స్‌ప్రెస్



**గువాహతి, అక్టోబరు 17:** త్రిపురలోని అగర్తలనుంచి ముంబయికి వెళుతున్న లోకమాన్య తిలక్ ఎక్స్‌ప్రెస్ అస్సాంలోని దిబోలాంగ్ స్టేషన్‌వద్ద పట్టాలు తప్పింది. ఇంజన్‌తోపాటు మరో ఏడు బోగీలు పట్టాలు తప్పాయి. ఇప్పటివరకూ ఎవ్వరికీ ప్రాణహాని లేదని, అలాగే తీవ్రస్థాయిలో గాయాలు కూడా కాలేదని రైల్వేశాఖ వెల్లడించింది. ఈరైలుకు ఉన్న పవర్‌కార్ కూడా పట్టాలు తప్పింది. 12520 నెంబరుతో వచ్చే అగర్తలా లోకమాన్య తిలక్ టెర్మినస్ ఎక్స్‌ప్రెస్ అగర్తలా నుంచి గురువారం ఉదయం బయలుదేరింది. అస్సాంలోని కొండ ప్రాంతం అయిన లందింగ్, బదార్‌పూర్ ప్రాంతంలో ఈప్రమాదం జరిగిందని రైల్వే అధికారులు ప్రకటించారు. యాక్సిడెంట్ రిలీఫ్ రైలును వెంటనే ఆప్రాంతానికి పంపించారు. ఈ రైలుతోపాటు మెడికల్ బోగీలు కూడా అక్కడకు చేరుకున్నట్లు రైల్వే అదికారులుత ఎలిపారు. లందింగ్ బదార్‌పూర్ సెక్షన్‌లో రైళ్ల రాకపోకలన్నింటినీ సస్పెండ్‌చేసినట్లు ఈశాన్య ప్రాంటియర్ రైల్వే ప్రకటించింది. ఈరూటు సింగల్‌లైన్ రూట్ కావడంతో ఇతరత్రా రాకపోకలన్నింటినీ బంద్ చేసి ప్రమాద బాధితులకోసం రైల్వే హెల్ప్‌లైన్లు కూడా ప్రారంభించినట్లుఈ శాన్యప్రాంటియర్ రైల్వే సిపిఆర్‌ఒ వెల్లడించారు.

# నేరస్తుల అప్పగింతపై కెనడా స్పందన నిల్

## భారత విదేశాంగ ప్రతినిధి ధ్వజం



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** వ్యవస్థీకృత నేరగాళ్లకు భారత్ ఆశ్రయం కల్పిస్తోందని భారత విదేశాంగ శాఖ ఆరోపించింది. రణధీర్‌జైస్వాల్‌మాట్లాడుతూ కెనడా ఇప్పటికీ తాము కోరిన వ్యక్తులను అప్పగించేందుకు ఎలాంటి స్పందన చూపించడం లేదని ఆరోపించారు. లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ ప్రముఖ మాఫియా డాన్ గ్యాంగ్ అని వారందరూ కెనడానుంచే నేరాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. ఇప్పటికే కెనడా ప్రభుత్వం వద్ద తాము పంపిన 26 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నాయని, పదేళ్లకుపైగా పెండింగ్‌లో ఉంచిందని ఆరోపించారు. ఇప్పటికే పలు పర్యాయాలు విజ్ఞప్తులుచేసినా కెనడా పెడచెవిన పెట్టిందన్నారు. 2023 సెప్టెంబరునుంచి కూడా భారత్ కెనడాలమధ్య దౌత్యబంధాలు బెడిసికొట్టాయి. ఖలిస్తానీ ఉగ్రవాద గ్రూప్ సభ్యుడు హర్‌దీప్ సింగ్ నిజ్జర్ కెనడాలోనే హత్యకు గురయినప్పటి నుంచి ఈ వివాదం మరింత ముదిరింది. ఇప్పటికీ కూడా కెనడా నిజ్జర్ హత్యలో భారత్ ఏజెన్సీల పాత్ర ఉందని వెల్లడించారు. అంతేకాకుండా దౌత్య అధికారుల ప్రమేయం కూడా లేకపోలేదని కెనడా దర్యాప్తుసంస్థలుతేల్చాయని కెనడా ప్రధాని జస్టిన్‌ట్రూడో వెల్లడించారు. ఇదిలా ఉండగా అమెరికా జస్టిస్ డిపార్టుమెంట్ (డిఒజె)' పరిశోధన విశ్లేషణ విభాగం (రా') మాజీ అధికారి సిసివన్ అని వెల్లడించడం పట్ల భారత్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేసింది. గురుపత్వంత్ సింగ్ ఫన్ను హత్యకు విఫల యత్నం చేసినట్లు తెలిపారు. అయితే భారత్ ఘాటుగా స్పందించింది.

ఆతడు ఎంతమాత్రం భారత ప్రభుత్వ ఉద్యోగి కానేకాదనివెల్లడించింది. అయితే ట్రూడో కూడా భారత్ ఏజెన్సీలపాత్రపై ఆధారాలు ఇప్పటికీ అన్వేషిస్తున్నట్లు తెలిపారు. జి20 సదస్సులోనే తాను ప్రధానితో తన వాదనలు వినిపించానన్నారు. భారత్‌కు సంక్లిష్టంగామారిన వ్యక్తులు కొందరు కెనడాలో తిష్టవేసారని, వారితీరు భారత్‌కు ఆందోళనగా ఉందని, వెంటనే వారిని అరెస్టుచేయాలని కూడా చెప్పారనిట్రూడో చెప్పారు.

# పౌరసత్వ చట్టం 1953 సెక్షన్ 6ఎ'ను సమర్థించిన రాజ్యాంగ ధర్మాసనం



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** పౌరసత్వ చట్టం 1955లోని సెక్షన్6ఎ రాజ్యాంగబద్ధతను సుప్రీం కోర్టు రాజ్యాంగ ధర్మాసనం నేడు సమర్థించింది. సిజెఐ డివై చంద్రచూడ్, జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ ఎంఎం సుందరేశ్, జస్టిస్ జెబి పార్థీవాలా, జస్టిస్ మనోజ్‌మిశ్రాలతో కూడిన ధర్మాసనం నేడు 4:1 మెజార్టితో తీర్పును వెలువరించింది. న్యాయమూర్తుల్లో జస్టిస్ పార్థీవాలా మాత్రమే ఇది రాజ్యాంగ విరుద్ధమంటూ భిన్నాభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా చంద్రచూడ్ మాట్లాడుతూ అక్రమ వలసలకు అస్సాం అకార్డ్ ఓ రాజకీయ పరిష్కారం. అదే సమయంలో సెక్షన్ 6ఎ అనేది చట్టబద్ధమైన మార్గం. ఈ నిబంధనలు రూపొందించడంతో పాటు స్థానికుల ప్రయోజనాలను కాపాడే సమతౌల్యత ఈ సెక్షన్‌కు ఉంది. ఇక దీనిలోని కటాఫ్ డేట్‌గా నిర్ణయించిన 1971 మార్చి 25 అనేది సరైనదే. ఎందుకంటే అప్పటికే బంగ్లాదేశ్ యుద్ధం ముగిసింది. బంగ్లాదేశ్ యుద్ధం నేపథ్యంలోనే ఈ సెక్షన్ తీసుకొచ్చిన విషయాన్ని ఇది చెబుతోంది. ఈ సెక్షన్లు అంత ఎక్కువగా జనాభాను కలుపుకోలేదు. మరీ తక్కువగాను విలీనం చేసుకోలేదు అని పేర్కొన్నారు. పౌరసత్వ చట్టం 1955 సెక్షన్ 6ఎ ప్రకారం 1966 జనవరినుంచి 1971 మార్చి 25లోపు అస్సాంకు వచ్చిన వలసదారులు పౌరసత్వం కోరవచ్చు. ఈ నిబంధనను 1985లో అస్సాం అకార్డ్ తర్వాత తీసుకొచ్చారు.

అస్సాంలోకి బంగ్లాదేశ్ వలసలపై ఉద్యమించిన వారితో కేంద్ర ప్రభుత్వం చేసుకొన్న ఒప్పందమే ఇది. దీనిచట్టబద్ధతపై అస్సాంలోని కొన్ని స్థానిక గ్రూపులు న్యాయస్థానంలో సవాలు చేశాయి. ఇది రాజ్యాంగ పీఠికకు విరుద్ధమని, పౌరహక్కుల ఉల్లంఘనగా పేర్కొంటూ రాజకీయ హక్కులను హరించడమేనని వాదించాయి.

# బంగ్లా మాజీ ప్రధాని షేక్ హసీనాపై అరెస్టు వారంట్

**ఢాకా, అక్టోబరు 17:** బంగ్లాదేశ్ మాజీ ప్రధాన మంత్రి షేక్ హసీనాపై అరెస్టు వారంట్ జారీ అయింది. బంగ్లాదేశ్‌కు చెందిన ఇంటర్నేషనల్ క్రైమ్స్ ట్రిబ్యునల్ (ఐసిటి) అరెస్టు వారంట్‌ను జారీ చేసింది. నవంబరు 18 లోపు షేక్ హసీనాను నిర్బంధించి, తమ ఎదుట హాజరుపరచమని ఐసిటి చీఫ్ ప్రాసిక్యూటర్ మహమ్మద్ తజుల్ ఇస్లాం ఆదేశించారు. రిజర్వేషన్ల గురించి విద్యార్థుల హింసాత్మక నిరసనలు వెల్లువెత్తటంతో షేక్ హసీనా ప్రధాని పదవి నుంచి వైదొలగటం విదితమే. ఆ తర్వాత హసీనా భారత్‌లో ఆశ్రయం పొందుతున్నారు. జులై 15 నుంచి ఆగస్టు 5 వరకు చెలరేగిన దారుణ మారణహోమంతో పాటు ఇతర ఆరోపణలు ఎదుర్కొన్న హసీనాపై 60 వ్యతిరేక ఫిర్యాదులు ఐసిటికి వచ్చాయి. ఇటీవల ట్రిబ్యునల్ దర్యాప్తు చేయటం ఆరంభించింది. భారత్‌లో తలదాచుకొన్న ఆమెను బంగ్లాదేశ్‌కు ఎలాగైనా తిరిగి రప్పిస్తామని ఐసిటి కొత్త ప్రాసిక్యూటర్ గతంలో పేర్కొన్నారు. బంగ్లాదేశ్‌కు హసీనాను రప్పించటానికి తగిన చర్యలు తీసుకున్నామని ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో తాజా పరిణామం చోటుచేసుకుంది. షేక్ హసీనా పాలనలో అసంతృప్తి చెందిన విద్యార్థి సంఘాలు తీవ్రంగా ఆందోళనలు జరిపి, ఆమె భారత్‌లో ఆశ్రయం పొందటాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తున్నారు. చట్టబద్ధంగా బంగ్లాదేశ్‌కు హసీనాను అప్పగించమంటూ బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ (బిఎన్‌పి) భారత ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావటం తెలిసిన విషయమే. ఈ క్రమంలోనే ఆమె దౌత్య పాస్‌పోర్టు రద్దయింది. ఆమె పాలనలో ఎంపీలకు జారీ చేసిన దౌత్య పాస్‌పోర్టులను రద్దు చేసినట్లు బంగ్లాదేశ్ హోంమంత్రిత్వశాఖ ప్రకటించింది. ఇటువంటి పాస్‌పోర్టు కలిగి ఉన్నవారు కొన్ని పరిమిత దేశాలు వీసా లేకుండానే ప్రయాణించటానికి అవకాశం ఉంటుంది. ప్రధాని



పదవినుండి వైదొలగి, భారత్‌లో ఆశ్రయం పొందుతున్న హసీనా ఎక్కడా బాహాటంగా కనిపించలేదు. కాగా, బంగ్లాదేశ్‌కు హసీనాను రప్పించేందుకు యూనస్ ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తుందని, హసీనాను అప్పగించటంపై నిర్ణయం తీసుకోవలసిన బాధ్యత భారత ప్రభుత్వం పైనే ఉందని బంగ్లాదేశ్ విదేశీ వ్యవహారాల శాఖ పేర్కొన్నది.

# సుప్రీంకోర్టులో న్యాయదేవత కొత్త విగ్రహం



**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** సుప్రీంకోర్టులో కొన్ని మార్పులతో కొత్త న్యాయదేవత (లేడీ ఆఫ్ జస్టిస్) విగ్రహం దర్శనమిచ్చింది. చట్టం గుడ్డిది కాదన్న సందేశాన్నిచ్చేలా న్యాయదేవత కళ్లకు కట్టి ఉండే నల్ల రిబ్బన్‌ను తొలగించడంతో పాటు అన్యాయాన్ని శిక్షించడంలో ప్రతీకగా నిలిచే చేతిలోని ఖడ్గం స్థానంలో రాజ్యాంగాన్ని కొత్త విగ్రహంలోచేర్చారు. న్యాయదేవత మరో చేతిలో కనిపించే త్రాసును అలాగే ఉంచారు. సుప్రీంకోర్టులోని న్యాయమూర్తుల గ్రంథాలయంలో ఈ కొత్త విగ్రహం కనిపించింది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ చంద్రచూడ్ ఆదేశాల మేరకు న్యాయదేవత విగ్రహంలో మార్పులు చేసినట్లు సమాచారం. బ్రిటిష్ వలసవాద చట్టాలకు స్వస్తి పలుకుతూ కొత్త చట్టాలను అమల్లోకి తెచ్చిన నేపథ్యంలో న్యాయదేవత విగ్రహంలోనూ మార్పులు చేయాలని గతంలోనే జస్టిస్ చంద్రచూడ్ సూచించారు. న్యాయదేవత కళ్లకు గంతలు అవసరం లేదు. చట్టం ఎప్పుడు గుడ్డిది కాదు. అది అందరినీ సమానంగా చూస్తుంది.

# ఎస్టీగురుకుల పాఠశాలలకు మహర్షి వాల్మీకి పేరు

## కర్ణాటకప్రభుత్వం కీలక నిర్ణయం

**బెంగళూరు, అక్టోబరు 17:** వాల్మీకి జయంతి సందర్భంగా కర్ణాటక ప్రభుత్వం కీలక నిర్ణయాన్ని ప్రకటించింది. రాష్ట్రంలోఉన్న ఎస్టీ గురుకుల పాఠశాలలన్నింటికీ కూడా మహర్షి వాల్మీకి గురుకుల విద్యాసంస్థలుగా పేరు మార్చినట్లు ఉత్తర్వులు జారీచేసింది. అదనంగా రాయ్‌చూర్ యూనివర్సిటీకికూడా మహర్షి వాల్మీకి విశ్వవిద్యాలయంగా పేరును మార్చినట్లు కర్ణాటకలోని సిద్ధరామయ్య ప్రభుత్వం ప్రకటించింది. విశిష్టకవి మహర్షి వాల్మీకి జయంతిని గురువారం పర్వదినంగా భావిస్తున్న సంగతి తెలిసిందే. కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కూడా తన సోషల్‌మీడియా ఖాతాలో ఇదేఅంశాన్ని ప్రకటించారు. దళిత జీనియస్, ఆదికవివాల్మీకి మహోన్నత రామాయణాన్ని రచించారని, జన్మతహా వచ్చిన అత్యంత విలువైన గుణంగా భావించామన్నారు. క్షేత్రస్థాయినుంచి అనేకమంది భావితరం ప్రతిభావంతులకు ఆయన స్ఫూర్తిదాయకంగా నిలిచారని, ఆయన జన్మదినం సందర్భంగా అందరికీ నాదబంధాస్ అని ప్రకటించారు. విధాన సౌధకు ఎదురుగా ఉన్న వాల్మీకి విగ్రహానికి ఆయన పూలమాలలు వేసి నివాళులర్పించారు. అలాగే ఉత్తరప్రదేశ్‌లోని స్కూళ్లు, కళాశాలలు కూడా వాల్మీకి జయంతి సందర్భంగా ప్రభుత్వ సెలవు ఇవ్వడంతో మూతపడ్డాయి.

18-10pg10.qxd:18-10pg10.qxd 01/01/01 8:45 AM Page 1



# ఆటల్లో బెస్ట్, ఛాన్స్‌లో వరస్ట్

## స్టార్ ప్లేయర్లకు బ్యాడ్ లక్

## ప్రపంచ కప్ ఆడేందుకు నో ఛాన్స్







**ఢిల్లీ:** ప్రతీ క్రికెటర్ తన దేశం తరపున ప్రపంచ కప్ ఆడాలని, ట్రోఫీ గెలుచుకోవడం ద్వారా ఎప్పటికీ గుర్తుండిపోవాలని కలలు కంటుంటారు. కానీ చాలా మంది క్రికెటర్లు బాగా ఆడి మంచి పేరు తెచ్చుకుని స్టార్ ప్లేయర్లుగా ఎదిగినా, వారు ప్రపంచ కప్‌లో ఆడని దురదృష్టవంతులూ ఉంటారు. అటువంటి వారిలో క్రికెట్ చరిత్రలో అత్యంత్య స్టైలిష్ బ్యాట్స్‌మెన్‌లలో ఒకడిగా పేరుగాంచిన భారత్ క్రికెట్ వీవీఎస్ లక్ష్మణ్ ఒకరు. లక్ష్మణ్ 16 సంవత్సరాల్లో భారత్ దేశం కోసం 134 టెస్టులు ఆడాడు. ఈ క్రమంలో ఎన్నో భారీ ఇన్నింగ్స్‌లూ ఆడాడు. లక్ష్మణ్ టెస్టుల్లో అద్భుతంగా పేరు గడించాడు. కానీ అతని వన్ డే ఇంటర్నేషనల్ కెరీర్ ఎప్పుడూ ముందుకు సాగ లేదు. లక్ష్మణ్ 2003 ప్రపంచ కప్‌లో భారత్ తరపున ఆడేందుకు మంచిఅవకాశం ఉంచి.కానీ ఈ హైదరాబాద్‌ని సెలక్టర్లు పట్టించుకోలేదు. అప్పటి భారత్ కెప్టెన్ సౌరభ్ గంగూలీ తదుపరి లక్ష్మణ్‌ను టీమిండియాలోకి చేర్చుకోవడాన్ని తప్పుగా అంగీకరించాడు. ఇక చాలా మంది అభిమానులు ఆస్ట్రేలియా ఆటగాడు జస్టిన్ లాంగర్‌ను టెస్టు క్రికెట్‌లో గొప్ప ఓపెనర్‌గా భావిస్తారు. జస్టిన్ లాంగర్, మాథ్యూ హెడెన్ అత్యంత ప్రమాదకరమైన ఓపెనింగ్ జోడీలలో ఒకడిగా పేరుగడించారు. కానీ వన్ డే ఇంటర్నేషనల్ మ్యాచ్‌లలో గిల్‌క్రిస్ట్, హేడెన్ ఇన్నింగ్స్‌లను ఓపెనింగ్ చేసేవారు. టెస్టుల్లో లాంగర్ గణాంకాలు బాగా ఆకట్టుకోగా, వన్డే ఫార్మాట్‌లో అతని రికార్డులు చాలా పేలవంగా ఉన్నాయి. లాంగర్ ఎనిమిది వన్డే మ్యాచ్‌లు మాత్రమే ఆడాల్సి వచ్చింది. అలాగే ఆస్ట్రేలియా తరపున ప్రపంచ కప్ ఆడే ఛాన్స్ అతనికి రాలేదు. ఇక ఇంగ్లండ్ బ్యాట్స్‌మెన్లలో అలిస్టర్ కుక్ ఒకడు. ఇంగ్లండ్ మాజీ కెప్టెన్ టెస్ట్ క్రికెట్‌లలో 12 వేల కంటే ఎక్కువ పరుగులు చేశాడు. ఒకానొక సమయంలో అతను సచిన్ టెండూల్కర్ అత్యధిక టెస్ట్ పరుగుల ప్రపంచ రికార్డును బద్దలు కొట్టే అవకాశం వచ్చినట్లు అనిపించింది. అయితే వన్డే మ్యాచ్‌ల్లో అలిస్టర్ కుక్ ప్రదర్శన ప్రత్యేకంగా ఏమీ లేదు. 2011 ప్రపంచ కప్ తర్వాత ఆండ్రూ స్ట్రాస్ రాజీనామా చేయడంతో అలిస్టర్ కుక్ వన్డే, టెస్ట్ కెప్టెన్సీని చేపట్టాడు అయితే 2015 ప్రపంచ కప్ ముందు, అతను ఇంగ్లాండ్ వన్డే జట్టు కెప్టెన్సీని వదులు కోవాల్సి వచ్చింది. అతను రంగలు జెర్సీ క్రికెట్‌కుదూరంగా ఉన్నాడు. అలిస్టర్‌కుక్‌కూడా ప్రపంచ కప్ ఆడలేకపోయాడు. మరో ఆస్ట్రేలియా ఆటగాడు స్టువర్ట్ మెక్‌గల్ తనను తాను చరిత్రలో దురదృష్టకర క్రికెటర్లలో ఒకరిగా పరిగణించవచ్చే. షేన్ వార్న్ హయంలో66 ఈ లెగ్ స్పిన్నర్ అదృష్టం వెలగ లేదు. ఆస్ట్రేలియా తరపున మెక్‌గిల్ 44 టెస్టులు, 3 వన్డేలుఆడాడు.. ఈ ఆటగాడికి కూడా ప్రపంచ కప్‌లో ఆడే అవకాశం రాలేదు. ఆస్ట్రేలియాలో ప్రమాదకరమైన ఫాస్ట్ బౌలర్లలో ఒకడిగా ఉన్న ఇతడిరి వలర్డ్ కప్‌లో ఆడే ఛాన్స్ రాలేదు. కాగా భారత్‌కు చెందిన ఎరపల్లి ప్రసన్న అన్ని కాలాలలోనూ అత్యుత్తమ ఆఫ్ స్పిన్నర్లలో ఒకడిగి పేరుగడించాడు కానీ అతనికి దేశం తరపున ప్రపంచ కప్ అవకాశం రాలేదు. భారత్ తరుఫున ప్రసన్న 49 టెస్టు మ్యాచ్‌ల్లో 189 వికెట్లు పడగొట్టాడు. అయితే భారత్ సెలక్టర్లు అతనిని వన్డే వరల్డ్ కప్‌లో ఇండియా తరపున ఆడే జట్టులో అతనికి అవకాశం ఇవ్వకుండా పక్కనపెట్టారు.

# తొలి టెస్టులో భారత్ చెత్త రికార్డు





## 46 పరుగులకే ఆలౌట్

## 134 పరుగుల తేడాతో న్యూజిలాండ్ ఆధిక్యం

**ఢిల్లీ:** బెంగుళూరు వేదికగా న్యూజిలాండ్‌తో జరుగుతున్న తొలి టెస్టుట టీమిండియా బ్యాటర్లు దారుణ ప్రదర్శన కనపరిచారు. తొలుత బ్యాటింగ్ ప్రారంభించిన భారత్ 31.2 ఓవర్లలో 46 పరుగులు చేసి ఆలౌట్ అయ్యారు. తదుపరి న్యూజిలాండ్ ఇన్నింగ్స్‌లో 50 పరుగులకు 3 వికెట్ల నష్టానికి 189 పరుగులు చేసి 134 పరుగుల తేడాతో భారీ స్కోరు నమోదు చేసింది. మొదటి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ బౌలర్ల జోరు ముందు భారత్ బ్యాటర్లు చేతులెత్తాశారు. బ్లాక్ క్యాప్స్ బౌలర్ల ధాటికి టీమిండియా తమ తొలి ఇన్నింగ్స్‌లో కేవలం 46 పరుగులకే ఆల్ ఔట్ అయింది. న్యూజిలాండ్ బౌలర్లలో మ్యాట్ హెన్రీ 5 వికెట్లు పడగొట్టగా, రౌర్కీ 4 వికెట్లు తన ఖాతాలో వేసుకున్నాడు. ఇక భారత్ బ్యాటర్లలో రిషబ్ పంత్ 20 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. భారత్ ఇన్నింగ్స్‌లో 5 గురు బ్యాటర్లు డకౌట్ అయ్యారు. యశ్వన జైస్వాల్ 63 బంతుల్లో 13 పరగులు చేయగా, కెప్టెన్ రోహిత్ శర్మ 16 బంతుల్లో కేవలం 2 పరుగులు, కులదీప్ యాదవ్ 17 బంతుల్లో 2 పరుగులు, మహ్మద్ సిరాజ్ 16 బంతుల్లో 4 పరుగులు చేశారు. రిషబ్ పంత్ 49 బంతుల్లో 20 పరుగులు చేసి అందరి కంటే అత్యధిక స్కోరు చేశారు. కోహ్లీ, సర్ఫరాజ్ ఖాన్, జడేజా, కేఎల్ రాహుల్, అశ్విన్ ఒక్క పరుగుతో కూడా ఖాతా తెరవకుండానే పెవిలియన్‌కు చేరాడు. కాగా న్యూజిలాండ్ ఇన్నింగ్‌లో దేవాన్ కాన్వే 105 బంతుల్లో 91 పరుగులు అత్యధిక స్కోరు చేయగా, టామ్ లాథమ్ 15 పరుగులు, విల్ యంగ్ 33 పరుగులు, రచిన్ రవీంద్ర 22 పరుగులు, మిచెల్ 14 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. దీంతో న్యూజిలాండ్ 3 వికెట్లు తేడాతో 180 పరుగులు చేసింది. ఇక ఈ మ్యాచ్‌లో కుప్పకూలినటీమిండియా పలు చెత్త రికార్డులను తమ పేరిట లిఖించుకుంది. 92 ఏళ్ల టెస్టు క్రికెట్ చరిత్రలో భారత్ జట్టుకు స్వదేశంలో ఇదే అత్యల్ప స్కోరు కావడం విశేషం. ఇందుకు ముందు 1987లో న్యూజిలాండ్‌పై భారత్ 62 పరుగులు చేసింది. అలాగే ఓవరాల్‌గా టెస్టుల్లో భారత్‌కు ఇది మూడో అత్యల్ప స్కోరు. గతంలో ఆస్ట్రేలియాపై టీమిండియా 36 పరుగులకే ఆలౌట్ కాగా, లార్డ్స్‌లో ఇంగ్లండ్‌పై 32 పరుగులకే కుప్పకూలింది. ఆ తర్వాత భారత్‌కు ఇదే లోయస్ట్ టోటల్‌గా రికార్డు క్రియేట్ చేసింది.

## డెన్మార్క్ ఓపెన్‌లో త్రిసా, గాయత్రి జోడీ ఓటమి



**ఢిల్లీ:** డెన్మార్క్ ఓపెన్ సూపర్-750 టోర్నమెం ట్‌లో భారత్‌కు రెండో రోజూ నిరాశాజనక ఫలితాలే వచ్చాయి. మహిళల డబుల్స్‌లో భారత్ క్రీడాకారులు త్రిసా జాలీ, గాయత్రీ గోపీచంద్ జోడీ 21-19, 17-21, 15-21తో మలేషయాకు చెందిన పీర్లీ టాన్, మురళీధరన్ తిన్నా చేతిలో పోరాడి ఓటమిపాలైంది. ఇక మిక్స్‌డ్ డబుల్స్‌లో భారత్ ద్వయం సుమిత్-సిక్కిరెడ్డి 22-20, 19-21, 22-24తో కెనాడాకు చెందిన కెవిన్ లీ-ఎలియాన ఝుంగ్ చేతిలో పరాజయం చెందింది.

## షూటింగ్‌లో అఖిల్‌కు కాంస్యం

**ఢిల్లీ:** ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్ ఫెడరేషన్ (ఐఎస్ఎస్ఎఫ్) వరల్డ్ కప్-2024 ఫైనల్‌లో భారత్‌కు కాంస్యం లభించింది. ఈ షూటింగ్ వరల్డ్ కప్ టోర్నీలో భారత్ షూటర్ అఖిల్ శ్యోరనాకు ఈ పతకం దక్కింది. ఢిల్లీలో జరుగుతున్న ఈ టోర్నీలో పురుషుల 50 మీటర్ల రైఫిల్ 3 పొజిషన్స్ ఈవెంట్‌లో 452.6 పాయింట్లు స్కోరు చేయడంతో అఖిల్ మూడవ స్థానానికి చేరుకుని కాంస్య సొంతం చేసుకున్నాడు. గత ఏడాది ఆసియా క్రీడల్లో స్వర్ణ పతకం గెలిసిన అతడు తాజాగా ఈ ఇంటర్నేషనల్ షూటింగ్ స్పోర్ట్స్ ఫెడరేషన్ వరల్డ్ కప్ టోర్నీలో కాంస్యంతో సరిపెట్టాడు.

## ఖోఖో ప్రపంచ కప్‌కు తొలి అడుగు

### మహారాష్ట్ర, రెస్టాఫ్ ఇండియా మధ్య జరిగిన మ్యాచ్

**ఢిల్లీ:** ప్రతిష్టాత్మక ఖో ఖో ప్రపంచ కప్ టోర్నీకి భారత్ ఆతిధ్యం ఇవ్వబోతోంది. భారత్ చరిత్రలో మొట్ట మొదటి సారిగా ఖో ఖకో వరల్డ్ కప్-2025ను నిర్వహించనుంది. వచ్చే ఏడాది జనవరి 13 నుండి 19 వరకూ ఢిల్లీలో ఖో ఖో ప్రపంచ కప్ జరుగుతుందని ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పేర్కొంది. ఈ సందర్భంగా మహారాష్ట, రెస్టాఫ్ ఇండియా జట్ల మధ్య ఎగ్జిబిషన్ మ్యాచ్‌ను నిర్వహించారు. ఇదే సమయంలో ప్రపంచ కప్ అధికారిక లోగో తో పాటు, ట్యాగ్ లైన్‌ను విడుదల చేశారు. ఈ మెగా టోర్నీలో మొత్తం పురుషుల, మహిళల జట్లు కలిపి 24 బరిలోకి దిగుతున్నాయి.



కాగా దీనికి సంబంధించి ఖో ఖో ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ప్రర్పాట్లు చేస్తోంది. 2032 ఒలింపిక్స్‌లో చోటు దక్కించుకోవడమే లక్ష్యంగా ఈ వరల్డ్ కప్ ఖో ఖో పోటీలను నిర్వహిస్తోంది. అయితే ప్రపంచ కప్‌కు ముందు ఈ ఆటను మరింత ఎక్కువ మందికి చేరేలా ఖో ఖో ఫెడరేషన్ ప్రణాళిక రచిస్తోంది. ఇందులో భాగంగా దాదాపు 10 నగరాల్లో 200 పాఠశాలల్లో ఖో ఖో గేమ్‌ను ప్రమోట్ చేయడానికి సన్నాహాలు చేస్తోంది. వరల్డ్ కప్ పోటీలకు ముందు ఒక ప్రత్యేకమైన డ్రైవ్‌తో దేశంలో కనీసం 50 లక్షల సభ్యత్వాలు నమోదు చేయాలని లక్ష్యానిన నిర్ధారించుకుంది.

# వాణిజ్యం

# లక్ష్య పవర్‌టెక్ ఐపిఒ భేష్..

**ముంబై, అక్టోబరు 17:** లక్ష్య పవర్‌టెక్ ఐపిఒ అక్టోబరు 16 నుంచి అక్టోబరు 18 వరకు అందు బాటులో ఉండనుంది. ఈ క్రమంలో మొదటి రోజు ఐపిఒ 61 సార్ల కంటే ఎక్కువ సబ్ స్క్రైబ్ చేయబడింది. ఐపిఒపై శుక్రవారం వరకు బెట్టింగ్ వేసేందుకు వెసులుబాటు ఉండడంతో, ఇన్వెస్టర్లు ఉత్సాహం చూపుతున్నారు. వాస్తవ షేర్ గరిష్ట ఇష్యూ ధర కంటే గ్రేమార్కెట్లో ప్రీమియం 95 శాతం కంటే ఎక్కువగా ఉండడం పెద్ద సమచలనంగా మారింది. ఈ గ్రేమార్కెట్ ప్రీమియం లిస్టింగ్ రోజు వరకు కొనసాగితే మొదటి రోజున స్టాక్ రూ.350 కంటే ఎక్కువ రేటుకు మార్కెట్లో జాబితా అవుతుంది. ఐపిఒ వివరాలను పరిశీలిస్తే తాజా ఆఫర్ ద్వారా కంపెనీ దేశీయస్టాక్ మార్కెట్ల నుంచి రూ.49.91 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. ఈ క్రమంలో కంపెనీ తన ఐపిఒ షేర్ ప్రైస్ బ్యాండ్ ధరను రూ.171-180గా నిర్ణయించింది. అలాగే లాట్ పరిమాణాన్ని 800 షేర్లుగా నిర్ణయించడంతో పెట్టుబడిదారులు కనీసం రూ.1.44 లక్షలు వెచ్చించాల్సి వచ్చింది. కంపెనీ షేర్లు ఎన్ఎస్ఇ ఎస్ఎంఇ కేటగిరీలో అక్టోబరు 23న అరంగేట్రం చేయనున్నాయని తెలుస్తోంది. ఇదే క్రమంలో కంపెనీ తన ఉద్యోగులకు ఐపిఒలో రిజర్వు చేసిన షేర్లను ఒక్కోటి రూ.15 డిస్కౌంట్ ధరకు అందించాలని నిర్ణయించింది. ఇప్పటి వరకు అందుబాటులో ఉన్న సమాచారం ప్రకారం లక్ష్య పవర్‌టెక్ ఐపిఒ మొదటి రోజు మొత్తం 61.71 సార్లు సబ్‌స్క్రిప్షన్ పొందింది. ఈ క్రమంలో రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 100.68 రెట్లు, నాన్-ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్స్ కేటగిరీ 64.61 రెట్లు, అర్హత కలిగిన సంస్థాగత కొనుగోలుదారుల విభాగంలో 1.37 రెట్లు సబ్‌స్క్రిప్షన్ అందుకుంది.




# నష్టాలను వీడని స్టాక్ సూచీలు

**ముంబై, అక్టోబరు 17:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు మరోసారి నష్టాల్లో ముగిసాయి. ఆసియా మార్కెట్ల నుంచి ప్రతికూల సంకేతాలు, విదేశీ ఇన్వెస్టర్ల నిధుల ఉపసంహరణ కొనసాగుతుండడం సెంటిమెంట్‌ను దెబ్బతీసింది. ఇప్పటికే వెలువడిన త్రైమాసిక ఫలితాలు కూడా మార్కెట్‌ను మెప్పించకపోవడం మరో కారణం. దీంతో సూచీలు రెండు నెలల కనిష్టానికి చేరాయి. బలహీన త్రైమాసిక ఫలితాల కారణంగా బజాజ్ ఆటో షేర్లు గురువారం 13శాతం మేర కుంగాయి. ఉదయం సెన్సెక్స్ 81,758.07 పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. కాసేపటికే నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడేలో 80,905.64 పాయింట్ల కనిష్టానికి చేరిన సూచి, చివరికి 494.75 పాయింట్ల నష్టంతో 81,006.61 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 221.45 పాయింట్ల నష్టంతో 24,749.85 పాయింట్ల వద్ద నిలిచింది. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.84.07గా ఉంది. నెస్లే ఇండియా, మహీంద్రా అండ్ మహీంద్రా, అల్ట్రాటెల్ సిమెంట్, బజాజ్ ఫిన్‌సర్వ్, టైటాన్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. ఇన్ఫోసిస్, టెక్ మహీంద్రా, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఎల్అండ్‌టి, స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా వంటి షేర్లు లాభాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడాయిల్ బ్యారెల్ దర 74.57 డాలర్ల వద్ద కొనసాగుతుండగా, బంగారం ఔన్సు 2696.70 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బజాజ్ ఆటో షేర్లు గురువారం భారీ నష్టాల్లో ముగిసాయి. ఎన్ఎస్ఇలో 13.11 శాతం క్షీణించి రూ.1523నష్టంతో రూ.10,093.50 వద్ద నిలిచింది. సెప్టెంబర్‌తో ముగిసిన త్రైమాసికంలో కంపెనీ రూ.1384 కోట్ల ఏకీకృత నికర లాభాన్ని నమోదు చేసింది. 2023-24 ఇదేకాల లాభం రూ.2020 కోట్లతో పోలిస్తే ఇది 31శాతం తక్కువ. దీంతో వివిధ బ్రోకరేజీ సంస్థలు బజాజ్ ఆటో షేరు టార్గెట్ విలువను తగ్గించడంతో షేర్లు భారీగా కుంగాయి.



# హ్యుండాయ్ ఐపిఒ సబ్‌స్క్రిప్షన్ పూర్తి..

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** హ్యుండాయ్ మోటార్ ఇండియా పబ్లిక్ ఇష్యూ ఎట్టకేలకు పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. సబ్‌స్క్రిప్షన్ గడువు చివరి రోజు పూర్తి సబ్‌స్క్రిప్షన్ అందుకోవడం విశేషం. రూ.27,870 కోట్ల ఐపిఒకు మధ్యాహ్నం నాటికి 1.41 రెట్లు బిడ్లు దాఖలైనట్లు ఎన్ఎస్ఇ డేటా ద్వారా తెలిసింది. ముఖ్యంగా క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్ల కోటా 3.88 రెట్లు ఓవర్ సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్ల కోటా 44శాతం సబ్‌స్క్రిప్షన్ అందుకోగా, నాన్ ఇన్‌స్టిట్యూషనల్ ఇన్వెస్టర్ల భాగం 39శాతం సబ్‌స్క్రిప్షన్ అందుకుంది. గురువారంతో బిడ్ల దాఖలుకు గడువు ముగియనుంది. సోమవారం యాంకర్ ఇన్వెస్టర్ల నుంచి కంపెనీ రూ.8,315 కోట్లు సమీకరించింది. ఎల్ఐసి కంటే అతిపెద్ద ఐపిఒగా నిలిచిన హ్యుండాయ్ మోటార్ పబ్లిక్ ఇష్యూలో భాగంగా ఒక్కో షేరు ధరల శ్రేణిని రూ.1865-1960గా నిర్ణయించింది. పూర్తి ఆఫర్ ఫర్ సేల్ రూపంలో షేర్లను విక్రయిస్తున్నారు. తాజా షేర్ల జారీ లేకపోవడం విశేషం.




# మెటాలో ఉద్యోగులకు లే ఆఫ్‌లు!

**వాషింగ్టన్, అక్టోబరు 17:** టెక్ కంపెనీల్లో ఉద్యోగాల కోత కొనసాగుతూనే ఉంది. ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ మాతృ సంస్థ మెటా మరింతమంది ఉద్యోగులను తొలగించేందుకు సిద్ధమైంది. దీర్ఘకాలిక వ్యూహాత్మక లక్ష్యాల్లో భాగంగా ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. లేఆఫ్‌ల విషయాన్ని కంపెనీ ధ్రువీకరించనప్పటికీ ఎంత సంఖ్యలో ఉద్యోగులను తొలగిస్తుందనే సమాచారాన్ని మాత్రం వెల్లడించలేదు. మెటా పరిధిలో ఉన్న వాట్సాప్, ఇన్‌స్టాగ్రామ్, వర్చువల్ రియాలిటీపై పనిచేస్తున్న రియాలిటీ ల్యాబ్, ఇలా అన్ని వ్యాపారాల్లో ఉద్యోగుల సంఖ్యను తగ్గించుకోనున్నట్లు తెలుస్తోంది. రిక్రూటింగ్, లీగల్ ఆపరేషన్, డిజైన్ వివిధ రంగాల్లో పనిచేస్తున్న ఉద్యోగులపై ఈ ప్రభావం పడనుంది. దీర్ఘకాలిక వ్యూహాత్మక లక్ష్యాలు, ప్రాంతీయ వ్యూహాల్లో మార్పులు చేస్తున్నామని మెటా అధికారిక ప్రతినిధి తెలిపారు. అందులో భాగంగానే ఈ తొలగింపులు చేపడుతున్నట్లు వెల్లడించారు. అయితే మెటా నుంచి ఉద్వాసన పలికిన ఉద్యోగులకు ప్రత్యామ్నాయ అవకాశాలు అందించేందుకు కంపెనీ ప్రయత్నం చేస్తున్నట్లు పేర్కొన్నారు. 2022లో మెటా ఏకంగా 11వేల మంది ఉద్యోగులకు ఉద్వాసన పలికింది. గతేడాదిలో మరో 10 వేలమందిని ఇంటికి పంపింది. తాజాగా మరో రౌండ్ లేఆఫ్‌లకు సిద్ధమైంది. అయితే ఈసారి తొలగింపులు తక్కువ సంఖ్యలోనే ఉన్నట్లు సమాచారం. ఇప్పటికే మెటా నుంచి లేఆఫ్‌కు గురైనట్లు కొందరు ఉద్యోగులు సామాజిక మాధ్యమాల వేదికగా పోస్టులు పెడుతున్నారు. ఇదిలా ఉండగా, టెక్ కంపెనీలు ఆర్థిక ఒత్తిళ్లు, సైబర్ సెక్యూరిటీపై పెట్టుబడులు, ఏఐ సాంకేతికతను అందిపుచ్చుకోవడం కోసం పెద్దఎత్తున పెట్టుబడులు పెడుతున్నారు. ఇక ఖర్చుల్ని తగ్గించుకొనే ప్రయత్నంలో భాగంగా ఉద్యోగులను తొలగిస్తున్నారు. ఇప్పటికే ఇంటెల్, సిస్కో, ఐబిఐ కంపెనీలు పెద్ద ఎత్తున ఉద్యోగులకు ఉద్వాసన పలికాయి. ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఇంటెల్ ఏకంగా 15 శాతం మంది ఉద్యోగులను తగ్గించుకుంది. ఇది ఈ యేడాది ఆగస్టు నాటికి 422 కంపెనీలు ఏకంగా 1,36,000 మందిని తొలగించాయి.




# అడ్వాన్స్ బుకింగ్ కుదింపు: ఐఆర్‌సిటిసి

**న్యూఢిల్లీ, అక్టోబరు 17:** టిక్కెట్ రిజర్వేషన్లకు సంబం ధించి భారతీయ రైల్వే కీలక నిర్ణయం తీసుకుంది. ప్రస్తు తం ప్రయాణానికి 120 రోజుల ముందుగానే బుకింగ్ చేసుకునే సదుపాయం ఉండగా, దానిని 60 రోజులకు కుదించింది. ఇందుకోసం ఐఆర్‌సిటిసి నిబంధనల్లో మార్పులు చేసింది. 2024 నవంబర్ 1 నుంచి కొత్త నిబంధన అమల్లోకి రానుంది. అయితే ఇప్పటికే బుకింగ్ చేసుకున్న వారికి మాత్రం ఎటువంటి ఇబ్బంది ఉండదని రైల్వే వర్గాలు పేర్కొన్నాయి. కొత్త నిబంధన నవంబర్ 1 నుంచి అమల్లోకి రానున్నప్పటికీ, అక్టోబర్ 31 వరకు బుకింగ్ చేసుకునే వారికి పాత నిబంధనవర్తిస్తుంది. తాజ్ ఎక్స్‌ప్రెస్, గోమతి ఎక్స్‌ప్రెస్ వంటి రైళ్ల బుకింగ్‌లో ఎటువంటి మార్పులేదు. ఇప్పటికే వాటిలో బుకింగ్ వ్యవధి తక్కువగా ఉంది. ఇక విదేశీ పర్యటకులు మాత్రం 365 రోజుల ముందుగానే టిక్కెట్‌బుకింగ్ చేసుకునే అవకాశం ఉండగా, ఇందులోనూ ఎలాంటి మార్పులేదు. ఇదిలాఉండగా, గతంలోనూ రైల్వేముందస్తు బుకింగ్ ప్రయాణానికి 60 రోజుల ముందే ఉండేది. దానిని 120 రోజులకు పెంచిన భారతీయ రైల్వే, తాజాగా మళ్లీ మునుపటి వ్యవధికే మార్పు చేస్తూ నిర్ణయం తీసుకుంది. తాజా నిర్ణయం నేపథ్యంలో ఐఆర్‌సిటిసి షేరు విలువ 2 శాతంమేర క్షీణించి రూ.873వద్ద ట్రేడవుతోంది. గడువుకుదింపు వల్ల ఆ మేర క్యాన్సిలేషన్లు తగ్గి ఐఆర్‌సిటిసికి ఆదాయం తగ్గే అవకాశం ఉండడమే దీనికి కారణమని అనలిస్టులు చెబుతున్నారు.




# టాటాకు షోకాజ్ నోటీసులు

**చెన్నై, అక్టోబరు 17:** ప్రభుత్వ ఆధ్వర్యంలోని డైరెక్టరేట్ ఆఫ్ ఇండస్ట్రియల్ హెల్త్ అండ్ సేఫ్టీ (డిఐఎస్‌హెచ్) టాటా ఎలక్ట్రానిక్స్‌కు షోకాజ్ నోటీసు అందచేసింది. గత నెల 28న తమిళనాడులోని టాటా యూనిట్‌లో సంభవించిన భారీ అగ్నిప్రమాదానికి సంబంధించి వివరణ ఇవ్వాలని డిఐఎస్‌హెచ్ నోటీసుల్లో పేర్కొంది. దీనిపై కంపెనీ ప్రతినిధులు వారంలోపు స్పందించాలని తెలిపింది. ఫ్యాక్టరీల చట్టం ప్రకారం ఫ్యాక్టరీ వ్యవహారాలపై అంతిమ అధికారం కలిగి ఉన్న వ్యక్తి కార్మికుల ఆరోగ్యం, భద్రత, సంక్షేమం కోసం బాధ్యత వహించాల్సి ఉంటుంది. చట్టప్రకారం ఆ వ్యక్తిని ఆక్యుపైయర్‌గా పరిగణిస్తారు. కంపెనీ డైరెక్టర్లు లేదా సంస్థ ప్రతిపాదించిన వ్యక్తి ఈ హోదాలో ఉండవచ్చు. కార్మికుల భద్రత కోసం ఎలాంటి చర్యలు తీసుకున్నారో ఆక్యుపైయర్ తెలియచేయాల్సి ఉంటుంది. ప్రమాదానికి గల కారణాలు చెప్పాలి. ఎక్కడ తప్పు జరిగిందో వివరించడానికి కంపెనీకి ఒక అవకాశం కల్పించడం కోసం ఇలా ఈ షోకాజ్ నోటీసు జారీచేసినట్లు తెలిసింది. ఇప్పటికే డిఐఎస్ఎహెచ్ ప్రమాదానికి గల కారణాలను అంచనా వేసిందని కంపెనీ ప్రతినిధులు పేర్కొన్నారు. తమిళనాడు హోసూర్‌లోని టాటా ఎలక్ట్రానిక్స్‌కు చెందిదన యానోడైజింగ్ ప్లాంట్‌లో థర్మోస్టాట్ నియంత్రణ వైఫల్యం కారణంగా మంటలు చెలరేగాయని కంపెనీ అధికారులు చెప్పారు. ఈ యూనిట్‌లో ఆపిల్ ఉత్పత్తును తయారు చేస్తున్నారు. ఈప్రమాదం కారణంగా ఉత్పత్తుల తయారీని తాత్కాలికంగా నిలిపేస్తున్నట్లు కంపెనీ ఇదివరకే ప్రకటించింది.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14